ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
20-10-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 260, పేజీలు : 10+4 వెల : 6.50

ఢిల్లీ నుంచి వచ్చిన కెసిఆర్
నెలాఖరులో మునుగోడు ప్రచారం 3లో

బాణాసంచాపై
ఢిల్లీలో నిషేధం 5లో

# ఫీజుల మోత

ఇంజనీరింగ్‌కు కనిష్ట ఫీజు
రూ.45,000.. గరిష్టంగా రూ.1.60 లక్షలు
టిఎఎఫ్‌ఆర్‌సి ప్రతిపాదనలను
ఖరారు చేసిన సర్కార్
ప్రభుత్వంపై ఫీజు రీయింబర్స్‌మెంట్
భారం రూ. 200 కోట్లు పైనే



**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఆ రాష్ట్రంలో ఇంజనీరింగ్ ఫీజులు భారీగా పెరిగాయి.మినిమమ్ ఫీజును కాస్త రూ.35,000 నుంచి రూ. 45, 000కు పెంచారు. మినిమమ్ ఫీజు పెరగడమే కాకుండా.. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు ఫీజులు పెరిగాయి. పెరిగిన ఫీజులతో రాష్ట్రంలో 40 కాలేజీల ఫీజులు లక్ష దాటింది. అత్యధిక ఫీజు రూ. 1.60 లక్షలుగా నిర్ణయించారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 2022-23 నుంచి 2024-25 బ్లాక్ పిరియడ్‌కు సంబంధించిన బీటెక్ ఫీజులను పెంచుతూ అందుకు సంబంధించిన ఫీజులను విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు ఇంజినీరింగ్ బీటెక్ కోర్సుకు సంబంధించిన ఫీజులను నిర్ణయించడం కోసం తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) కాలేజీలతో ముఖాముఖి చర్చలు జరిపి ఆయా కాలేజీలకు నిర్ణయించిన ఫీజుల నప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించింది. ప్రతిపాదనలను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 159 కాలేజీలకు ఫీజులను నిర్ణయిస్తూ ≫2

# 'గుర్తు'ల గందరగోళం

మునుగోడుపై నివేదిక కోరిన ఇసి
నేడు హైకోర్టుకు వెళ్లనున్న
ఇండిపెండెంట్ అభ్యర్థులు
బ్యాలట్ పేపర్‌లో రెండో స్థానంలో
టిఆర్ఎస్ అభ్యర్థి
అభ్యంతరం వ్యక్తం చేసిన
టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్19:** రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తున్న మునుగోడు ఉప ఎన్నికలో రోజుకో వివాదం రాజుకుంటోంది. తాజాగా ఎన్నికల గుర్తుల కేటాయింపుపై దుమారం రేగింది. తొలుత కేటాయించిన గుర్తులు మార్చారంటూ ఇద్దరు అభ్యర్థులు ఈసీకి ఫిర్యాదు చేశారు. డ్రాలో తమకు కేటాయించిన గుర్తులు మార్చారంటూ యుగతులసీ పార్టీ అభ్యర్థి శివకుమార్, తెలంగాణ సకల జనుల పార్టీ తరపున పోటీ చేస్తున్న జానయ్య డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితీశ్ వ్యాస్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా ఎన్నికల అధికారిని కేంద్ర ఎన్నికల సంఘం నివేదిక ≫7



# ఖర్గేకే కాంగ్రెస్ పగ్గాలు

24 యేళ్ల తర్వాత మళ్లీ
గాంధీయేతరునికి పార్టీ నాయకత్వం
అభినందించిన సోనియా,రాహుల్
ఖర్గేకు ఓట్లు 7897.. శశిథరూర్ 1072

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఊహించిందే జరిగింది. ఎఐసిసి ఎన్నికల్లో మల్లిఖార్జున ఖర్గే విజయం సాధించారు. నేడు కౌంటింగ్ అనంతరం వెలువడిన ఫలితాల్లో మల్లిఖార్జున ఖర్గేకు 7897 ఓట్లు రాగా శశిథరూర్‌కు 1072 ఓట్లు వచ్చాయి. దీంతో మల్లిఖార్జున ఖర్గే 6800 ఓట్ల మెజారిటీ సాధించారు. మొత్తం ఓట్లలో 415 చెల్లనివిగా అధికారులు గుర్తించారు. ఈ గెలుపుతో కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్లికార్జున ఖర్గే వ్యవహరించబోతున్నారు. 137 యేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి 24 యేళ్ల తరువాత గాంధీయేతర కుటుంబ వ్యక్తి ఎఐసిసి పీఠం అధిష్టించబోతున్నారు. అయితే మొదటి నుంచి మల్లిఖార్జున ఖర్గేనే గెలుస్తారని అంతా ఊహించారు. కానీ పోటీలో ఉన్న మల్లిఖార్జున ఖర్గే, శశిథరూర్‌కు ఎన్ని ఓట్లు వస్తాయి. ఎంత ≫2

వివేకా హత్యకేసు విచారణ
వేరే రాష్ట్రానికి బదలీ! 3లో



2లో

బుధవారం న్యూఢిల్లీలో నర్సయ్యగౌడ్‌కు పార్టీ కండువాకప్పి బిజెపిలోకి ఆహ్వానిస్తున్న తరుణ్‌చుగ్

# బిజెపిలోకి బూర

తరుణ్‌చుగ్, కిషన్‌రెడ్డి సమక్షంలో చేరిక

# ఎంబిఎస్ డైరెక్టర్ సుఖేష్ గుప్తా అరెస్టు

చంచల్‌గూడ జైలుకు తరలింపు
మనీలాండరింగ్ కేసు

**హైదరాబాద్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా పేరొందిన నగలు దుకాణాలు ఎంబిఎస్, ముసద్దీలాల్ జెమ్స్ అండ్ జ్యువెల్స్‌కు చెందిన డైరక్టర్ సుఖేష్ గుప్తాను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈడీ) అధికారులు మంగళవారం రాత్రి పొద్దుపోయిన తరువాత అరెస్టు చేశారు. రాత్రి సమయంలో ≫2

MARUTI SUZUKI ARENA

ఈ దీపావళి,
మీ జీవితాన్ని ప్రత్యేక తరహాలో ప్రకాశవంతం చేసుకోండి.
ఇంటికి తీసుకురండి మీకు నచ్చిన Maruti Suzuki Arena.

Happy Diwali




BIG SAVINGS S-PRESSO ₹69 000* WAGONR ₹70 100* ALTO K10 ₹54 100*

Scan to know more
SMART FINANCE
AN ONLINE END-TO-END CAR FINANCE SOLUTION
Pre-approved loans · Multiple financiers · Custom generated loans · Loan status tracking

S-PRESSO WAGONR ALTO K10

E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes consumer offer, retail support, exchange bonus, and corporate/ ISL offer (wherever applicable). Finance scheme details mentioned in the advertisement are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. *Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Black glass shade on the vehicle is due to lighting effect. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer valid till 31st October 2022.



బుధవారం మునుగోడులో గిరిజనులతో కలిసి అల్పాహారం సేవిస్తున్న మంత్రి హరీష్‌రావు

# తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన టిఆర్ఎస్

## మునుగోడులో ఆర్థిక మంత్రి హరీష్‌రావు

**మర్రిగూడ, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** గిరిజనుల అభివృద్ధి కోసం తండాలను ప్రత్యేక గ్రామపంచాయితీలుగా తీర్చిదిద్దినది రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా అభ్యర్థి గెలుపు కోసం బుధవారం మండలంలోని రాజపేట తండాలో గిరిజనులతో సమావేశమై మాట్లాడారు. నడమంత్రపు ఎన్నికలు రావడమనేది రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. ఎమ్మెల్యేగా ఉంటూ గత మూడున్నర సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలకు ఒక్కసారైనా అభివృది విషయంలో గ్రామాల్లో తిరిగిన దాఖలాలు లేవన్నారు. తన అవసరాల కోసం రూ. 18 వేల కోట్ల కాంట్రాక్టుల కోసం రాజీనామా చేసి బిజెపితో కలిశారన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం అల్పాహార విందులో గిరిజనులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం విలేకరులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుభీమా, 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్‌ను దృష్టిలో ఉంచుకుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామ సర్పంచ్ నూన్సావత్ సక్కుభాయి భిక్షునాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం ఆయా పార్టీల నుండి మర్రిగూడ, రాజాపేట తండాలో 200 మందికి పైగా పార్టీలో చేరారు.

# సుఖేష్ గుప్తా అరెస్టు

సిసిఎస్ పోలీసుల అదుపులో వుంచిన సుఖేష్ గుప్తాను బుధవారం ఉదయం 11 గంటల కింగ్ కోఠిలోని సర్కారు ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం నాంపల్లిలోని ఈడీ కోర్టులో హాజరుపరచగా ఈ కేసును విచారించిన న్యాయమూర్తి నిందితుడికి 14 రోజుల రిమాండు విధించారు. అనంతరం సుఖేష్ గుప్తాను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ప్రముఖ నగల దుకాణాలు ఎంబిఎస్, ముసద్దీలాల్ జెమ్స్ అండ్ జ్యువెల్స్‌లో అక్రమాలు జరిగాయని నిర్ధారణకు వచ్చిన ఈడీ అధికారులు సోమవారం నుంచి మంగళవారం రాత్రి బాగా పొద్దుపోయే వరకు దాడులు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా వంద కోట్ల రూపాయల విలువైన బంగారు, వజ్రాల నగలను ఈడీ జప్తు చేయడం విదితమే. దీంతో పాటు ఎంబిఎస్ ప్రమోటర్స్ సుఖేష్ గుప్తా, అనురాగ్ గుప్తాలకు చెందిన 50 కోట్ల రూపాయల విలువైన బినామీ ఆస్తులను కూడా జప్తు చేశారు. గడచిన రెండేళ్లుగా ఈ సంస్థలపై ఈడీ అనేకమార్లు దాడులు చేయడం, కేసులు నమోదు చేయడం సంచలనం రేపింది. తాజా దాడుల్లో ఈ సంస్థల్లో సాగుతున్న అనేక అక్రమాలను ఈడీ అధికారులు నిగ్గు తేల్చారు. ఎఇబిఎస్ గతంలో మినరల్స్ అండ్ మెటల్స్ ట్రేడింగ్ కార్పొరేషన్ (ఎంఎంటిసి) నుంచి 504 కోట్ల రూపాయల విలువైన బంగారాన్ని తీసుకుంది. ఈ బంగారానికి డబ్బులు చెల్లించక పోగా వీటిని అమ్మేసినట్లు ఎంఎంటిసి గుర్తించింది. దీంతో ఎంబిఎస్‌కు వన్‌టైన్ సెటిల్‌మెంట్ అవకాశం లభించగా దీనిని కూడా ఆ సంస్థ వినియోగించుకోలేదు. దీంతో ఎంఎంటిసి సంస్థ సిబిఐకి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు ఆధారంగా ఈడీ అధికారులు ఎంబిఎస్‌తో పాటు ముసద్దీలాల్ జెమ్స్ అం డ్ జ్యువెల్స్‌పై మనీ లాండరింగ్ చట్టం కింద కేసు లు నమోదు చేశారు. కాగా ఎంఎంటిఎస్ నుంచి తీసుకున్న బంగారాన్ని విక్రయించిన ఎంబిఎస్ దీనివల్ల వచ్చిన డబ్బులను ఇతర సంస్థల్లో పెట్టుబడులుగా పెట్టినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే ఈడీ అధికారులు దాడులు నిర్వహించి బంగారు, వజ్రాల నగలతో పాటు బినామీ ఆస్తులను జప్తు చేశారు. కాగా గత ఏడాది ఈ సంస్థలకు చెందిన 323 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ఈ సంస్థల్లో డైరక్టర్‌గా వున్న సుఖేష్ గుప్తాను ఇదే కేసులో మంగళవారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత ఈడీ అధికారులు అరెస్టు చేశారు. కాగా అరెస్టు తరువాత నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి.

# బిజెపిలోకి బూర

## తరుణ్‌చుగ్, కిషన్‌రెడ్డి సమక్షంలో చేరిక

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** భువనగిరి మాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్ భారతీయ జనతా పార్టీలో చేరారు. బుధవారం బిజెపి కేంద్ర కార్యాలయంలో కేంద్ర మంత్రుల సమక్షంలో బిజెపి కండువాను కప్పుకున్నారు. బిజెపి కేంద్ర కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రులు భూపేంద్రయాదవ్, కిషన్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్, ఎంపి లక్ష్మణ్‌ల సమక్షంలో బిజెపిలో చేరారు. వీరితో పాటు ఎమ్మెల్యే ఈటల రాజేందర్, జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ సైతం ఉన్నారు. కాగా బూర నర్సయ్యగౌడ్ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. బూర నర్సయ్యతో పాటు మరో 16 మంది నేతలకు బిజెపిలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ కొందరి కోసం తెలంగాణ కాదు, అందరి తెలంగాణ రావాలనేదే తన లక్ష్యమని తెలిపారు. నిష్పక్షపాతంగా ప్రజల నశ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేయడమే నా ప్రధాన కర్తవ్యం అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ప్రదాని మోడి నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి తెలంగాణాలో జరిగాయని, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గానికి కూడా నిధులు తీసుకుని వచ్చానన్నారు. సబ్‌కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లలనున్నట్లు తెలిపారు. తెలంగాణ, దేశ అభివృద్ధి కోసం నా జీవితాన్ని అంకితం చేస్తానన్నారు.

# రాష్ట్రంలో తాజా కేసులు 79

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్19:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 79 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,39,329పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 8508 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,78,35,463మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,34,668 మంది కోలుకోగా (99.44శాతం) బుధవారం 83 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 550కు చేరింది. బుధవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 46 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:19/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 427348
2nd Prize Rs.7000/- 74775
3rd Prize Rs.3500/-
03847 18472 19133 20650 34652
50886 56658 68042 70759 72659
4th Prize Rs.200/-
0174 0598 1207 4944 6269 6552 7856
7918 8639 8965
5th Prize Rs.100/-
0732 1712 2190 2476 2858 4276 5696
6103 8037 8666
6th Prize Rs.50/-
0007 1060 2949 4709 6763 7966 9399
0064 1090 3086 4737 6833 7978 9576
0329 1109 3113 4839 6861 8058 9605
0386 1165 3273 4973 7047 8395 9666
0548 1204 3294 5278 7049 8396 9717
0567 1216 3449 5307 7312 8424 9741
0604 1445 3458 5697 7432 8426 9751
0718 1808 3626 5719 7443 8467 9814
0764 1880 3713 5909 7444 8485 9885
0852 2238 3732 5999 7487 8619 9930
0861 2283 3860 6145 7516 8642
0909 2584 3861 6541 7636 8926
0930 2668 4321 6589 7710 8956
0952 2823 4335 6621 7764 8972
1024 2849 4433 6759 7889 9135

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 529952
2nd Prize Rs.7000/- 10675
3rd Prize Rs.3500/-
01513 11021 25723 35843 36676
48407 65475 84799 88256 89511
4th Prize Rs.200/-
1024 2201 3106 4623 6333 6630 6759
7941 8618 9151
5th Prize Rs.100/-
2986 3118 3444 3564 5441 5839 7200
7266 8692 8929
6th Prize Rs.50/-
0287 1396 2895 4507 5983 7604 9294
0438 1474 2910 4776 5991 7651 9343
0642 1545 2956 4918 6034 7713 9364
0736 1709 3117 5050 6080 7791 9482
0868 1926 3135 5122 6270 7847 9662
0889 1958 3199 5257 6534 7873 9703
0896 1965 3468 5378 6760 8136 9745
0955 2168 3528 5447 6763 8209 9810
1002 2424 3551 5449 6780 8356 9814
1059 2450 3725 5482 7132 8434 9874
1076 2716 3785 5577 7226 8470
1235 2771 3863 5781 7338 8628
1265 2781 4070 5867 7558 8703
1317 2827 4334 5881 7567 9073
1363 2877 4373 5958 7601 9278

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:19/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 631894
2nd Prize Rs.7000/- 23787
3rd Prize Rs.3500/-
05928 19422 19772 20232 21404
25042 32005 35347 52023 59640
4th Prize Rs.200/-
2693 4427 4538 4841 5083 5903 8412
8675 8789 8822
5th Prize Rs.100/-
1734 2058 4419 5103 7433 8367 8666
8773 9037 9921
6th Prize Rs.50/-
0098 1931 2679 4359 5650 7291 8911
0175 1937 2801 4483 5971 7469 8922
0450 1979 2826 4547 5989 7500 8983
0479 2051 2839 4577 6199 7519 9189
0608 2153 2944 4579 6375 7602 9262
0630 2201 2997 4596 6382 7672 9470
0833 2224 3032 4605 6437 7731 9854
0884 2310 3138 4833 6441 7745 9858
0973 2352 3210 4868 6479 7825 9937
0980 2375 3252 4873 6634 7864 9961
1315 2403 3259 4964 6865 8172
1371 2480 3392 4977 6879 8266
1461 2559 3865 5228 6941 8494
1545 2569 4007 5486 7023 8544
1918 2656 4112 5573 7086 8645

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 857273
2nd Prize Rs.7000/- 76476
3rd Prize Rs.3500/-
00571 02530 13677 32499 37997
62188 62362 77515 84216 84762
4th Prize Rs.200/-
1713 1722 1998 2103 2806 4408 6992
8614 9147 9972
5th Prize Rs.100/-
1242 1537 1840 2485 3921 5133 5932
8430 8640 9154
6th Prize Rs.50/-
0059 1353 3314 5088 6363 7654 9419
0178 1386 3413 5127 6455 7884 9460
0244 1691 3475 5238 6511 7979 9477
0365 1941 3552 5255 6525 8540 9493
0497 1959 3866 5274 6529 8602 9640
0514 2158 3951 5391 6619 8609 9641
0608 2394 3994 5459 6912 8660 9769
0674 2425 4002 5470 6922 8671 9861
0676 2484 4170 5592 7115 8857 9928
0715 2762 4220 5851 7167 8988 9974
0814 2872 4646 5905 7260 9080
0942 3005 4649 6018 7360 9088
1095 3068 4758 6070 7516 9285
1247 3136 4795 6089 7592 9386
1302 3224 4852 6103 7644 9414

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:19/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 483946
2nd Prize Rs.7000/- 51643
3rd Prize Rs.3500/-
02722 37272 38612 40023 45105
62221 67175 70225 73203 83893
4th Prize Rs.200/-
2277 2580 2776 5202 5408 5491 6331
6783 7516 7955
5th Prize Rs.100/-
1443 2509 4037 4325 5064 5784 7851
9078 9169 9317
6th Prize Rs.50/-
0049 1739 3790 4703 6829 8260 9475
0073 1949 3821 4755 6996 8331 9527
0271 2098 3905 4864 7002 8361 9539
0493 2294 3911 4911 7209 8388 9585
0579 2463 3931 5186 7245 8397 9611
0708 2595 3968 5201 7254 8478 9625
0952 2659 3975 5438 7374 8537 9630
0975 2834 4054 5687 7776 8638 9724
1030 2859 4118 5838 7829 8677 9899
1124 3047 4147 5858 7839 8723 9946
1156 3106 4152 5897 7875 8894
1313 3213 4238 6036 7930 8937
1451 3352 4442 6151 7975 9086
1470 3530 4451 6756 8144 9276
1694 3713 4525 6766 8203 9392

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 339825
2nd Prize Rs.7000/- 96300
3rd Prize Rs.3500/-
01392 28613 40110 43993 58446
58815 84331 85129 89526 93784
4th Prize Rs.200/-
0026 0679 2470 2575 2962 3808 6933
7882 8123 9907
5th Prize Rs.100/-
0206 0208 1178 1387 2818 5589 7293
7660 8575 9702
6th Prize Rs.50/-
0112 1795 2769 4367 5674 7161 8680
0295 1858 2783 4461 5711 7258 8874
0322 2119 2906 4487 5951 7277 9074
0610 2135 2996 4584 5976 7339 9147
0721 2170 3059 4718 6367 7446 9268
0839 2234 3095 4737 6368 7523 9579
0946 2320 3269 4822 6401 7534 9610
0947 2321 3537 4835 6629 7717 9632
1064 2326 3608 4963 6690 7916 9645
1205 2358 3618 5048 6786 8129 9890
1233 2390 3960 5100 6793 8391
1276 2680 4008 5207 6796 8521
1398 2721 4024 5239 6798 8583
1520 2734 4034 5291 6877 8618
1556 2748 4232 5664 7154 8622

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:19/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 129936
2nd Prize Rs.7000/- 55118
3rd Prize Rs.3500/-
37078 40592 58747 61561 64782
74396 76747 81672 84795 92044
4th Prize Rs.200/-
1905 2516 2700 3210 5126 6541 7706
8999 9574 9720
5th Prize Rs.100/-
0139 0393 1868 4529 4663 5447 5465
6261 9511 9902
6th Prize Rs.50/-
0128 1040 2226 4017 5788 7279 8915
0131 1105 2324 4134 6012 7383 8944
0164 1143 2364 4202 6202 7591 8949
0220 1345 2434 4385 6210 7678 8958
0282 1423 2633 4403 6317 7817 9117
0317 1541 2828 4427 6589 7876 9167
0373 1614 2899 4692 6720 7910 9535
0386 1741 2934 4750 6966 7922 9706
0518 1752 3048 5018 7064 7964 9785
0653 1962 3160 5359 7112 8060 9926
0739 2066 3238 5599 7127 8099
0748 2152 3373 5677 7128 8165
0833 2160 3538 5685 7133 8527
0865 2187 3914 5747 7226 8639
0970 2225 3967 5764 7257 8755

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 627736
2nd Prize Rs.7000/- 28208
3rd Prize Rs.3500/-
06465 09461 13880 36659 60014
60189 64139 68778 89547 89885
4th Prize Rs.200/-
0160 2820 3706 4179 5061 5492 8347
8421 8434 9615
5th Prize Rs.100/-
0181 0598 2315 2369 3507 3816 5104
7845 8689 9760
6th Prize Rs.50/-
0161 1551 2662 4615 6123 7471 9108
0162 1566 2686 4660 6151 7506 9474
0263 1700 2718 4919 6166 7605 9539
0341 1758 2803 5187 6619 7661 9564
0516 1839 3060 5205 6638 7724 9573
0532 1884 3453 5230 6681 7814 9593
0927 1968 3500 5298 6707 7912 9621
0939 1992 3568 5344 6749 8063 9661
0972 2219 3571 5457 6777 8194 9728
1065 2331 3713 5483 6892 8437 9795
1235 2440 3924 5498 6965 8504
1245 2452 4156 5596 7120 8505
1319 2498 4189 5657 7135 8517
1470 2594 4452 5937 7305 8534
1527 2625 4563 6006 7320 8749

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:19/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 845807
2nd Prize Rs.7000/- 35834
3rd Prize Rs.3500/-
02317 21483 43914 46182 55203
59004 59804 71570 73900 95564
4th Prize Rs.200/-
0775 1839 1867 4514 5787 6279 7545
7647 8638 8930
5th Prize Rs.100/-
1280 1552 2894 2914 4762 5389 5727
6147 6693 6871
6th Prize Rs.50/-
0138 1539 3495 4925 5823 7373 8712
0175 2238 3501 4974 6190 7420 8751
0211 2270 3540 5071 6227 7478 9119
0303 2346 3554 5133 6271 7494 9129
0304 2398 3584 5145 6300 7617 9297
0315 2554 3644 5158 6333 7718 9430
0324 2754 3758 5284 6357 8035 9505
0500 2994 3811 5287 6480 8040 9632
0563 3041 3830 5441 6531 8166 9679
0864 3116 3928 5452 6938 8501 9734
0936 3136 4240 5572 6984 8506
0959 3137 4324 5578 7005 8555
1441 3193 4551 5633 7042 8583
1475 3327 4642 5752 7153 8586
1506 3494 4886 5789 7318 8666

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 235623
2nd Prize Rs.7000/- 53514
3rd Prize Rs.3500/-
13360 18023 46818 49101 52548
60147 64086 81054 91072 95897
4th Prize Rs.200/-
1057 3264 4072 4291 8107 8371 8479
9222 9694 9741
5th Prize Rs.100/-
0244 0315 0522 1419 3368 3546 4936
5996 6629 8315
6th Prize Rs.50/-
0072 1449 2627 3919 5734 7492 8967
0101 1548 2733 4106 5739 7642 8976
0270 1567 2765 4139 6044 7726 8982
0515 1752 2875 4443 6114 7744 9065
0594 1793 3252 4505 6185 7902 9258
0770 1844 3271 4706 6233 8077 9300
0915 1949 3310 4727 6361 8291 9309
0935 2017 3313 4781 6387 8331 9354
0978 2050 3363 4941 6590 8379 9690
1121 2117 3649 5017 6896 8444 9747
1184 2208 3767 5112 7076 8460
1212 2287 3811 5203 7309 8461
1235 2368 3822 5288 7330 8629
1305 2428 3828 5574 7414 8734
1374 2625 3857 5615 7481 8931

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:19/10/22

SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 952604
2nd Prize Rs.7000/- 74743
3rd Prize Rs.3500/-
17687 28741 39804 41342 41740
52994 63518 74305 85416 96561
4th Prize Rs.200/-
0310 0844 2852 3408 4662 5293 7000
7639 7799 8908
5th Prize Rs.100/-
0718 1084 2718 2838 3256 3282 5640
6091 9398 9505
6th Prize Rs.50/-
0012 2239 3254 4872 6496 8404 9031
0195 2256 3466 5003 6618 8434 9083
0348 2280 3556 5436 6639 8446 9208
0506 2407 3638 5462 6808 8467 9221
0618 2445 3751 5532 6843 8491 9255
0671 2494 3813 5589 7091 8576 9344
0872 2596 3898 5714 7610 8621 9436
1130 2724 3988 5734 7686 8640 9441
1257 2750 4048 5811 7748 8733 9478
1299 2800 4205 5879 7812 8751 9905
1576 2893 4548 5888 7845 8758
1911 2951 4557 6023 8043 8812
1939 2989 4636 6302 8191 8948
1971 3000 4703 6323 8203 8983
2166 3016 4834 6422 8400 8990

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 527938
2nd Prize Rs.7000/- 51987
3rd Prize Rs.3500/-
16593 27262 38341 38836 49322
51329 62440 73570 84628 95325
4th Prize Rs.200/-
0568 0909 1944 2361 2749 3890 6506
8376 8584 9162
5th Prize Rs.100/-
0341 1671 1876 2644 3118 3876 4180
4564 5266 9514
6th Prize Rs.50/-
0077 2040 3316 4493 5779 7117 8696
0322 2070 3372 4576 5836 7127 8948
0326 2218 3441 4589 5852 7142 9069
0347 2278 3489 4761 5884 7158 9181
0407 2323 3664 4850 5917 7214 9221
0463 2374 3725 4866 6019 7471 9469
0557 2394 3763 4907 6239 7647 9531
0668 2466 3771 4917 6288 7708 9533
1270 2474 3902 5071 6443 7921 9678
1340 2677 3927 5079 6464 8123 9808
1536 2711 4036 5376 6535 8281
1655 2729 4098 5404 6538 8372
1788 2856 4160 5594 6637 8413
1966 3093 4181 5637 6759 8539
1983 3230 4406 5759 6820 8682

# ఫీజుల మోత

ఉత్తర్వులు జారీ చేసింది. టీఏఎఫ్ఆర్‌సీ 173 కాలేజీలకు ఫీజులను నిర్ణయించి ప్రభుత్వానికి సమర్పించగా.. వాటిలో 159 కాలేజీలకు మాత్రమే ప్రభుత్వం ఫీజులను నిర్ణయిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. మిగిలిన 14 కాలేజీలకు ఎందుకు ఫీజులను నిర్ణయించలేదనేది ప్రశ్నంగా మారింది. అయితే ఆయా 14 కాలేజీలకు గుర్తింపు లేదా? లేకపోతే తరువాత ఆయా కాలేజీలకు ఫీజులను నిర్ణయిస్తారా? అనేది స్పష్టత లేదు. ఈ బ్లాక్ పిరియడ్‌లో మినిమమ్ ఫీజు రూ. 10,000 పెంచారు. గత బ్లాక్ పిరియడ్‌లో రూ. 35,000గా ఉన్న మినిమమ్ ఫీజు కాస్త రూ. 45,000గా నిర్ణయించారు. ఒక కాలేజీకి అత్యధికంగా రూ. 1.60లక్షలుగా ఫీజును నిర్ణయించారు. ప్రభుత్వం జారీ చేసిన ఈ ఫీజులు 2022-23 నుంచి 2024-25 బ్లాక్ పిరియడ్‌కు కొనసాగనున్నాయి. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో 40 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు రూ. లక్షకుపైగా ఫీజు ఉంది. 9 కాలేజీలకు మినిమమ్ ఫీజు రూ. 45,000 ఉండగా.. ఒక కాలేజీకి రూ. 45,600.. మరొక కాలేజీకి రూ. 47000 ఫీజును నిర్ణయించారు. అయితే గత బ్లాక్ పిరియడ్ 2019-21 కంటే కొన్ని కాలేజీలకు ఫీజులు పెరగగా.. కొన్ని కాలేజీలకు ఫీజు తగ్గింది. గత బ్లాక్ పిరియడ్‌లో ఒక మహిళా ఇంజనీరింగ్ కాలేజీకి రూ. 1,22,000 ఫీజు ఉండగా.. ఈ బ్లాక్ పిరియడ్‌లో రూ. 1,00,000గా నిర్ణయించారు. ఈ కాలేజీకి రూ. 22,000 తగ్గింది. అత్యధికంగా ఫీజు రూ. 1.60 లక్షలు ఉన్న కాలేజీకి గత బ్లాక్ పిరియడ్ కంటే ఈ బ్లాక్ పిరియడ్‌లో ఏకంగా రూ. 52,000 పెంచారు. ఈ కాలేజీకి 48 శాతం మేరకు ఫీజును పెంచారు. గత బ్లాక్ పిరియడ్‌లో ఒక కాలేజీకి రూ. 90,000 ఫీజు ఉండగా.. ఇపుడు రూ. 1,20,000 పెంచారు. 2019 బ్లాక్ పిరియడ్‌లో ఒక కాలేజీ ఫీజు రూ. 1,15,000 ఉండగా.. ఈ బ్లాక్ పిరియడ్‌లో 1,50,000 చేశారు.

**పెరిగిన ఫీజులతో విద్యార్థులపై భారం..**

రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ బీటెక్ ఫీజులను పెంచడంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులపై భారం పడనుంది. సాధారణంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఇస్తున్నాయి. వారి మీద నేరుగా భారం పడదు. కానీ రాష్ట్రంలోని 10వేల లోపు ర్యాంకు వచ్చిన బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులపై భారం పడనుంది. అలాగే రిజర్వేషన్లు వర్తించని వారిపై ఈ భారం మరీ ఎక్కువగా పడనుంది. పెరిగిన ఇంజనీరింగ్ ఫీజులను తగ్గించాలని విద్యార్థి సంఘాలతోపాటు.. అధ్యాపక సంఘాలు కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

**ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో ప్రభుత్వంపై భారం సుమారు రూ. 200 కోట్లు..**

రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల ఫీజులను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నందున ప్రభుత్వంపై కూడా భారం పడనుంది. 2019-22 బ్లాక్ పిరియడ్‌లో మినిమమ్ ఫీజు రూ. 35,000గా ఉన్నది. అదికాస్త ఇప్పుడు రూ. 45,000లకు పెంచారు. దీంతో రిజర్వేషన్లు పొందుతున్న వారిలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సుమారు 12వేల మంది ఉంటారు. వారు కాకుండా బీసీ, డీబ్ల్యూఎస్, 10వేల ర్యాంక్‌లోపు ఉన్న వారికి కూడా ప్రభుత్వం పూర్తి రీయింబర్స్‌మెంట్ ఇస్తుంది. ఇటువంటి వారు సుమారు 6వేల మంది వరకు ఉంటారు. ఇలా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్న సుమారు 18వేల మంది విద్యార్థులకు ఇచ్చే రీయింబర్స్‌మెంట్ మూలంగా ప్రభుత్వంపై అదనంగా సుమారు రూ. 200 కోట్ల వరకు భారం పడనుంది.

**ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ ఫీజులు ఖరారు..**

ఎంటెక్ మినిమమ్ ఫీజు రూ. 57,000.. అత్యధికం రూ. 1.51 లక్షలు
ఎంబీఏ మినిమమ్ ఫీజు రూ. 27,000.. అత్యధికం రూ. 1.10 లక్షలు
ఎంసీఏ మినిమమ్ ఫీజు రూ. 27,000.. అత్యధికం రూ. 80,000

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం బీటెక్ కోర్సులతోపాటు ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల ఫీజులను కూడా ఖరారు చేసింది. ఎంటెక్ కోర్సుకు మినిమమ్ ఫీజును రూ. 57,000గా నిర్ణయించగా.. అత్యధికంగా రూ. 1,51,600 గా నిర్ణయించింది. మొత్తం 76 కాలేజీలకు ఫీజులను నిర్ణయించింది. ఇందుకుక సంబంధించిన జీవో ఎంఎస్ నంబర్ 38ని విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణు విడుదల చేశారు.

ఎంబీఏ కోర్సుకు మినిమమ్ ఫీజును రూ. 27,000గా నిర్ణయించగా.. అత్యధికంగా రూ. 1.10 లక్షలుగా నిర్ణయించారు. మొత్తం 238 కాలేజీలకు ఫీజులను ఖరారు చేశారు. మినిమమ్ ఫీజు రూ. 27,000 ఫీజు 10 కాలేజీలకు ఉండగా.. ఒక కాలేజీకి రూ. 27,500గా నిర్ణయించారు. ఇక ఎంసీఏ కోర్సుకు 26 కాలేజీలకు ఫీజులను నిర్ణయించారు. మినిమమ్ ఫీజు రూ. 27,000 కాగా.. అత్యధికంగా రూ. 80,000గా నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన జీవో ఎంఎస్ నంబర్ 39ని విద్యా శాఖ కార్యదర్శి వాకటి కరుణ బుధవారం విడుదల చేశారు.



బుధవారం న్యూఢిల్లీలో కుటుంబసభ్యులతో కలిసి సోనియాగాంధీని కలుసుకున్న మల్లికార్జున ఖర్గే. చిత్రంలో ప్రియాంకగాంధీ ఉన్నారు.

# ఖర్గేకే కాంగ్రెస్ పగ్గాలు

మెజారిటీ వస్తుంద నేది ఆసక్తికరంగా మారింది. తాజాగా వెలువడిన ఫలితాలలో మల్లిఖార్జున ఖర్గే 6,800వేల ఓట్ల మెజారిటీ సాధించారు. కాంగ్రెస్ అధ్యక్షునిగా గెలిచిన ఖర్గేకు శశిథరూర్ ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు చెప్పారు. ఇప్పుడు ఎన్నికల అవకతవకలపై చర్చ అనవసరం అని శశిథరూర్ అభిప్రాయపడ్డారు. మేమంతా కాంగ్రెస్ వాదులం అని థరూర్ చెప్పుకొచ్చారు. కాగా ఈ నెల 17న ఎఐసిసి అధ్యక్ష ఎన్నికకు పోలింగ్ జరగగా నేడు ఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయంలో కౌంటింగ్ చేశారు. దాదాపు 96 శాతం ఓటింగ్ జరగగా కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, సీనియర్ నేతలు సహా దాదాపు 9500 మంది ప్రతినిధులు పార్టీ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా ఇంతకుముందు 1939, 1959, 1977, 1997, 2000 సంవత్సరాల్లో కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో గాంధీయేతర కాంగ్రెస్ నేతలే పోటీపడ్డారు. అందువల్ల 24 యేళ్ల తర్వాత గాంధీ కుటుంబేతర నాయకుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పగ్గాలను చేపట్టబోతున్నారు. ఇంతకు ముందు సీతారాం కేసరి గాంధీయేతర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. ఇప్పుడు మళ్లీ మల్లిఖార్జుఖర్గే గాంధీయేతర కుటుంబం నుండి ఎఐసిసి పీఠం ఎక్కబోతున్నారు. కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ఆ పార్టీ సీనియర్ నేత మల్లిఖార్జున్ ఖర్గే జగ్జీవన్‌రాం తర్వాత కాంగ్రెస్ సారథి అయిన రెండో దళిత నేతగా నిలిచారు. కాంగ్రెస్‌తో 50 యేళ్లకు పైగా అనుబంధం ఉన్న ఆయన 1942 జులై 21న కర్ణాటక బీదర్‌లో జన్మించారు. కాంగ్రెస్ పట్ల ఆకర్షితులై 1969లోనే ఆ పార్టీలో చేరారు. గుల్బర్గాలోని సేఠ్ శంకర్‌లాల్ లహోతి కాలేజీలో లా చదివారు. జూనియర్ న్యాయవాదిగా ఉన్న సమయంలోనే కార్మిక సంఘాల కేసులను వాదించి గెలిచారు. 1969లోనే గుల్బర్గా సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడయ్యారు. 1972లో తొలిసారి కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. 1973లో ఒక్ట్రోయి అబాలిషన్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. కర్ణాటకలో మున్సిపాలిటీ, స్థానిక సంస్థలు ఆర్థికంగా బలపడటానికి ఈ కమిటీ ఇచ్చిన నివేదిక కీలకంగా వ్యవహరించింది. 1976లో ప్రాథమిక విద్యాశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 16,000కు పైగా ఎస్సీ, ఎస్టీ టీచర్ల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేశారు. దేవరాజ్ హయాంలో గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రిగా, పంచాయతీరాజ్ మంత్రిగా, గుండూరావు కేబినెట్లో రెవెన్యూశాఖ మంత్రిగా కూడా పనిచేశారు. ఎస్ఎంకృష్ణ హయాంలో హోంమంత్రిగా ఉన్నారు. ఖర్గేకు రాజకీయాల్లో విజయాలు అలవాటుగా మారాయి. 12 సార్లు అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన ఆయన 2019 మినహా ప్రతిసారి ఘన విజయం సాధించారు. 2004లో కర్ణాటక అసెంబ్లీకి వరుసగా 8 సార్లు ఎన్నికై చరిత్ర సృష్టించారు. ఆ తర్వాత మరోసారి గెలిచి ఛితపూర్ అసెంబ్లీ నుంచి వరుసగా 9 సార్లు పోటీ చేసి గెలిచిన నేతగా రికార్డు నెలకొల్పారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ హయాంలో కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రిగా పనిచేశారు ఖర్గే. 2014, 2019 వరకు లోక్‌సభ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. 2021 ఫిబ్రవరి 16న రాజ్యసభకు ఎన్నికయ్యారు ఖర్గే. అప్పటి నుంచి 2022 అక్టోబరు 1 వరకు రాజ్యసభ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేసిన కారణంగా ఆ పదవికి రాజీనామా చేశారు.

## వారం - వర్జ్యం

**20-10-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
దశమి మ.01-08; ఆశ్లేష ఉ.08-53
వర్జ్యం రా.09-56 ల 11-40
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని నిశ్చయించుకుంటారు. గృహ ప్రాప్తి.

**వృషభం:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. ధన యోగం.

**మిథునం:** వివాదాలు సమసిపోతాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి లాభం.

**కర్కాటకం:** వాక్చాతుర్యంతో పనులు పూర్తి. కళాకారులకు ప్రోత్సాహం.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. చిరు వ్యాపారులకు పోటీ పెరుగుతుంది.

**కన్య:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. తాహతుకు మించిన రుణాలు చేస్తారు.

**తుల:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుస్తుంది. సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు.

**ధనుస్సు:** అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి, సమన్వయంతో వ్యవహరించండి.

**మకరం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. మొండి బకాయిలు వసూలవుతాయి.

**కుంభం:** విదేశీ వస్తువుల మీద మక్కువ ఏర్పడుతుంది.గృహ రుణాలు మంజూరు.

**మీనం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదర్కొంటారు. ఉద్యోగులకు స్థాన చలనం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### చిన్నాపెద్దా తేడాలు లేవు..

# అందరూ సమానమే

## -మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఎన్నికల్లో గెలిచినంత మాత్రాన ఎవ్వరూ పెద్దవారైపోరని, ఓటమి చెందినంతమాత్రాన ఎవ్వరూ చిన్నవారు కాదని కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్‌నేత మల్లిఖార్జున్ ఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నతికి నిజమైన సైనికుడిగా పనిచేస్తానని, అన్ని వర్గాలను కలుపుకుని ముందుకుపోతానని ఆయన అన్నారు. ఈనెల26వ తేదీ ప్రస్తుత అధ్యక్షురాలు సోనియానుంచి ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. 2019 లోక్‌సభ ఎన్నికల అనంతరం పార్టీకి రాహుల్‌రాజీనామాచేసినప్పటినుంచి సోనియా అధ్యక్షురాలిగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఖర్గే మీడియాతోమాట్లాడుతూ తనవరకూ తనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కూడా తనకు సమానమేనని అందరూ కలిసి ఈ ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా పనిచేద్దామని, ప్రజాస్వామ్యాన్ని పరిహాసిస్తున్న ఈ వేర్పాటుశక్తులకు మతపరమైన శక్తులకు వ్యతిరేకంగా ఉమ్మడి కృషి చేయాలని అన్నారు.పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహించడంద్వారా పార్టీలోప్రజాస్వామ్యం ఏస్థాయిలో ఉందే ప్రపంచానికి చాటిచెప్పామని అదే కాంగ్రెస్ పార్టీ చరిత్ర అని పేర్కొన్నారు. ఎవ్వరూ చిన్నాపెద్ద తేడాలు లేవని, అందరూ కార్యకర్తలతో కలిసి పార్టీకోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. విచ్ఛిన్నకర శక్తులను పారద్రోలేందుకు మనమంతా కలిసి కట్టుగా పనిచేద్దామన్నారు.

# రేపు ఢిల్లీకి వైఎస్ షర్మిల

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఈనెల 21న మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందంటూ గత కొంత కాలంలో ఆరోపిస్తున్న సంగతి తెలిసింది. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టుపై షర్మిల సిబిఐకి ఫిర్యాదు చేశారు. మరోసారి ఢిల్లీకి వెళ్లి షర్మిల ఈడిని, జలశక్తిశాఖ అధికారులకు ఫిర్యాదు చేసే అవకాశం ఉంది.

# ఢిల్లీ నుంచి వచ్చిన కెసిఆర్ నెలాఖరులో మునుగోడులో ప్రచారం

## గొర్రెల పంపిణిపై ఇసి ఆంక్షలు సరికాదన్న సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్19:** ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అత్యవసరంగా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి అందుబాటులో ఉన్న మంత్రులతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, డిజిపి మహేందర్‌రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో పాటు హైదరాబాద్, సైబరాబాద్ సీపీ సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కెసిఆర్ చర్చిస్తున్నట్లు సమాచారం. బుధవారం మధ్యాహ్నం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబద్ చేరుకున్న సిఎం కెసిఆర్ నేరుగా అధికారులతో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, మునుగోడులో ఉప ఎన్నికల ప్రచారం, కేంద్ర ఎన్నికల కమిషన్ తీరు తదితర అంశాలపై చర్చలు జరిగినట్లు సమాచారం. అలాగే గొర్రెల పంపిణీకి కేంద్ర ఎన్నికల కమిషన్ అంక్షలు విధించిన అంశంపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. ములాయంసింగ్ యాదవ్ అంత్యక్రియలకు హాజరైన సిఎం కెసిఆర్, అక్కడున్నించి నేరుగా ఢిల్లీకి వెళ్లిన సంగతి తెలిసిందే. ఢిల్లీ పర్యటనలో భాగంగా కెసిఆర్ పలువురు రైతు సంఘాల నేతలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, పలువురు ఎంపీలతో చర్చలు జరిపారు. బిఆర్ఎస్, టిఆర్ఎస్ కార్యాలయాల పనులను కెసిఆర్ పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖతో కూడా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పరిపాలన, ప్రభుత్వ పథకాలప్రచారం, నిధుల సమీకరణకు సిఎస్ సోమేశ్ కుమార్‌తో హస్తినలోనే సిఎం సమీక్షించారు. కాగా, ఈ నెలాఖరులోగా మునుగోడులో ఎన్నికల ప్రచారానికి సిఎం వ్యూహం రూపొందించుకున్నట్లు సమాచారం. ఇదేసమయంలో రాష్ట్రానికి కేంద్రంచేస్తున్న అన్యాయాలపై తగుసమాచారంతో మునుగోడులోప్రచారంచేయాలనిమంత్రులకు సూచించినట్లు సమాచారం.

# నిరంకుశపాలన సాగిస్తున్న సిఎం కెసిఆర్

## మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య




**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ప్రజల ఓట్లు దండుకుని ప్రజల మీద పెత్తనం చెలాయిస్తూ నిరంకుశ పాలన చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రపంచంలో అత్యంత క్రూరత్వం ఉన్న రావణాసురుడికి చరిత్రంలో ఏం జరిగిందో అందరికి తెలుసు నన్నారు. రీ ఆర్గనైజేషన్ బిల్లులో ఉన్న అంశాలపై ముఖ్యమంత్రి కెసిఆర్ ఢిల్లీలో నోరు విప్పారా లేదు కదా అంటూ ప్రశ్నించారు. కెసిఆర్ ప్రత్యేక ఫ్లైట్ కొనుక్కుని మరలా అధికారులను మరొక ప్రత్యేక ఫ్లైట్‌లో అక్కడికి తీసుకుని వెళ్లారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పిందిచేయడు, చేసేది చెప్పడు అన్నారు. ఎందుకు పోయాడు చెప్పడు, అక్కడి పోయి రాష్ట్రానికి కావాల్సిన అంశాల గురించి మాట్లాడడు అన్నారు. ఏమైనా అంటే బిఆర్ఎస్ అంటూ కాలయాపన చేస్తాడన్నారు. ఇదే నా పరిపాలన అంటాడని అన్నారు. భారత దేశం అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశం అన్నారు. కాంగ్రెస్ పోరాటం వల్లే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ప్రజాస్వామ్య బద్దంగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్లిఖార్జున ఖర్గే ఘన విజయం సాధించా రన్నారు. ఏ పార్టీలో అయినా కాంగ్రెస్‌లో జరుగుతున్న విధంగా ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలు జరుగుతున్నాయా అంటూప్రశ్నించారు. జగ్జీవన్‌రాం నుంచి దళిత అధ్యక్షుడిగా ప్రారంభమైందన్నారు. రాహుల్‌గాంధీని ఎంత మంది అడిగిన ఈ సారి వేరే వాళ్ల అవకాశం తీసుకోవాలని సూచించారు. ఐదుదశాబ్దాలుగా సుదీర్ఘ అనుభవం వ్యక్తి ఖర్గే అన్నారు. మాజీ మంత్రి ఎంపి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సీల్డ్ కవర్‌లో అధ్యక్షుడిని ఎన్నుకునే పార్టీ బిజెపి అన్నారు. అంతర్గతంగా జరిగిన మా ఎన్నికలను చూసి బిజెపిబుద్ధి తెచ్చుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నారన్నారు. యూత్‌కు అవకాశం ఇవ్వాలి. మల్లిఖార్జున ఖర్గేతో పనిచేసేందుకు మేమంత సిద్దంగా ఉన్నామన్నారు.

# భారీగా పడిపోయిన పత్తి ధరలు

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** పత్తి ధరలు భారీగా పడిపోయాయి. రాష్ట్రంలో 15 రోజుల్లో భారీగా పత్తి ధరలు పతనం కావడం పట్ల రైతాంగం ఆందోళన చెందుతోంది. ఒక్క రోజు వ్యవధిలోనే క్వింటాలు పత్తి 12 వేల రూపాయలు పలికిన రేటు ఇప్పుడు నాలుగు వేల రూపాయలకు తగ్గిపోయింది. రాష్ట్రంలోని వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో క్వింటాలు 8,300 రూపాయలకు పడిపోవడం, అది కాస్తా బుధవారానికి మరో 500 రూపాయలు తగ్గి 7,800 రూపాయలకు చేరుకోవడంపట్ల పత్తి రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. ఆసియా ఖండంలోనే వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు పత్తి, మిర్చి కొనుగోళ్లకు పెట్టింది పేరు. ఈ ఏడాది నెల ముందే పత్తి సీజన్ ప్రారంభమైనప్పటికీ మంగళవారం ఒక్కరోజునే 15వేల బస్తాలు వచ్చాయి. మార్కెట్‌కు ఒక్కసారిగా పెద్ద ఎత్తున పత్తి రావడంతో ఒక్కసారిగా ధర పడిపోయిందని అంటున్నారు. దీనికి తగినట్లుగా పత్తిలో తేమ శాతం పెరగడంతో ఎగుమతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుతం గింజల రేటుతో పాటుగా, బేల రేట్లు కూడా తగ్గాయని అందుకే మార్కెట్‌లో పత్తిరేటు తగ్గిందని అంటున్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో 1.10 లక్షల రూపాయలు ఉండే పత్తి ధర 68 వేల రూపాయలకు తగ్గిందని, అలాగే పత్తి గింజల ధర కూడా 44 వేల రూపాయల నుండి 31 వేల రూపాయలకు కోతపడిందని వ్యాపారవర్గాలు వెల్లడించాయి.

# 22 నుండి ధాన్యం కొనుగోళ్లు

## విధివిధానాలు ఖరారు చేస్తూ ఉత్తర్వులు

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం మార్కెటింగ్ సీజనుకు సంబంధించి తెలంగాణలో ఈ నెల 22వ తేదీ నుండి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో మాదిరిగానే గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనుంది. ఈ వానాకాలం ధాన్యం కొనుగోలు నిమిత్తం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 7 వేల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. వరి చేలు కోతలను బట్టి అవసరమైన చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని బుధవారం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. 2022-23 వానాకాలం మార్కెటింగ్ సీజనులో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన విధివిధానాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సీజనులో తెలంగాణ వ్యాప్తంగా 1.51 కోట్ల మేర ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేసింది. ఇందులో సుమారు 1 కోటి టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తాయని అంచనా వేసింది. ప్రతీ కొనుగోలు కేంద్రంలోనూ అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్లు, తేమ లెక్కించే మిషన్లు తదితర వాటిని ఏర్పాటు చేయాలని సూచించింది. కొనుగోళ్లలో సమస్యలు ఏర్పడినట్లయితే 180042500333, 1967 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. మరోపక్క ఫోర్టిఫైడ్ రైస్‌కు అనుకూలమైన బ్లెండింగ్ మిషన్లు ఉన్న మిల్లులకు మాత్రమే ధాన్యం కేటాయించాలని నిర్ణయం తీసుకుంది. భారత ఆహార సంస్థకు ఫోర్టిఫైడ్ బాయిల్డ్ రైస్ లేదా రా రైస్ రూపంలో సీఎమ్మార్‌గా సరఫరా చేయాలని పేర్కొంది. భారత ఆహార సంస్థకు సరఫరా చేయడంలో సీఎమ్మార్ పట్ల ఆలస్యం చేసిన మిల్లర్లపై చర్యలు తీసుకుని ఆ ధాన్యాన్ని వేరే మిల్లులకు అప్పగించాలని కలెక్టర్లకు సూచించింది. దీంతో పాటుగా, రేషన్ బియ్యాన్ని సీఎమ్మార్ కింద అందించే మిల్లులను కూడా బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని స్పష్టం చేసింది. కాగా కేంద్రం ఇప్పటికే గ్రేడ్ 1 రకం ధాన్యానికి క్వింటాలకు మద్దతు ధరను 2,060 రూపాయలు, సాధారణ రకానికి 2,040 రూపాయలుగా నిర్ణయించినట్లు ప్రకటించింది.

# 21న కేంద్ర మంత్రి శ్రీకాళహస్తి రాక

**శ్రీకాళహస్తి,అక్టోబరు 19 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి అతిధుల తాకిడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో దేశ నలుమూలల నుంచి అతిధుల తాకిడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి గాంచిన పంచ భూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి శుక్రవారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సేవలో పాల్గొనున్నట్లు శ్రీకాళహస్తి తహశీల్దార్ జరీనా బేగం, ఆలయ ఎసి మల్లికార్జున్ ప్రసాద్ ధృవీకరించారు. రాహుకాల సమయంలో ఆమె స్వామి అమ్మవార్లను దర్శించుకోనుటకు సమాచారం వచ్చింది.

# ఉప ఎన్నికల్లో మీరిచ్చే తీర్పు కీలకం

## తెలంగాణను ముంచినోడికి, దోచుకున్నవాని పాలిట మరణ శాసనం

## ఒకడు పైసలు నమ్ముకున్నాడు..ఇంకొకడు సీసాలను నమ్ముకున్నాడు

## 12సార్లు జరిగిన ఎన్నికల్లో ఒక ఆడబిడ్డ కూడా గెలవలేదు: రేవంత్ రెడ్డి



బుధవారం ఉప ఎన్నికల ప్రచార దృశ్యం

**మునుగోడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల్లో మీరిచ్చే తీర్పు కీలకమని, తెలంగాణను ముంచినోని, దోచుకున్నోని పాలిట మరణ శాసనం అవుతుందని, ఒకడు పైసలు నమ్ము కున్నాడు... ఇంకొకడు సీసాలను నమ్ముకున్నాడని టిఆర్ఎస్, బిజెపి పార్టీలను పెట్టి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కిష్టాపురం, పలివెల, ఊకొండి, మునుగోడు, కొరటికల్ గ్రామాల్లో మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్రవంతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు చలమల కృష్ణారెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికలు మునుగోడు అభివృద్ధి కోసం, దళితులకు మూడెకరాల భూమి, ఇంటింటి ఉద్యోగం, లక్ష రూపాయల రైతు రుణమాఫీ కోసం రాలేదన్నారు. ఎక్కడైనా సరే స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే చనిపోతేనే ఉప ఎన్నికలు వచ్చాయన్నారు. ఎన్నికలు వచ్చాయంటే అక్కడున్న నాయకుడు మీ ఓట్లను తాకట్టు పెట్టి వేల కోట్లకు అమ్ముకున్నందుకే ఉప ఎన్నికలు వచ్చాయన్నారు. గ్రామాలకు నిధులు ఇస్తున్నామని వస్తున్నాడని, గ్రామాలు అభివృద్ధి అంటున్నాడన్నారు. కిష్టాపురం గ్రామానికి ఉప ఎన్నిక సందర్భంగా ఏమైనా నిధులు వచ్చాయా, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలు వచ్చాయా, దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు, రైతులకు రుణమాఫీ జరగలేదు కానీ చీకటి వస్తే సీసాలు వస్తూనే ఉంటాయన్నారు. 12-14 సంవత్సరాల పిల్లలు బడికి, కాలేజికి పోవాల్సిన యువకులు ఉదయం, సాయంత్రం మందు తాగి తల్లిదండ్రుల ముందు గోడలు పట్టుకుని నడుస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ఊర్లో ఉన్న యువకులను ఊరంతా తిప్పుతారు, మండలంలోని యువకులను కారు ఎక్కించి తిప్పుతారని, నవంబర్ మూడవ తారీఖు తరువాత ఎవరైనా ఉంటారా, తుఫాను వచ్చినా రారని, సముద్రం వచ్చి మీరు కొట్టుకుపోయినా మీ దిక్కు మళ్లీ చూడరన్నారు. 2014లో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించారని, 2018లో రాజగోపాల్‌రెడ్డిని గెలిపించారని, వీళ్లిద్దరు పాత వారేనని, సారా పాతదేనని, సీసా మాత్రమే కొత్త_దన్నారు. తెలంగాణలో నాలుగు ఉప ఎన్ని కలు వచ్చాయని హుజూర్‌నగర్, నాగార్జునసాగర్‌లో టిఆర్ఎస్‌ను, దుబ్బాక, హుజూరాబాద్‌లో బిజెపిని గెలిపించారని, మునుగోడులో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డిల పనితీరు, వారు చేపట్టిన అభివృద్ధి ఏమిటో నియోజకవర్గ ప్రజలకు అర్థమైనందున మునుగోడు ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిరెడ్డిని గెలిపించాలన్నారు. మునుగోడు గడ్డ మీద 12 సార్లు ఎన్నికలు జరిగాయని, 12 ఎన్నికల్లో ఏ ఒక్క ఆడబిడ్డ కూడా గెలవలేదని, ఈ ఒక్కసారి స్రవంతిరెడ్డికి అవకాశం ఇవ్వండన్నారు. ఈ ప్రాంతం ఒకప్పుడు కొండా లక్ష్మణ్ బాపూజి, ధర్మభిక్షం, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డిలు ప్రజల తరపున పోరాటాలు చేసిన కమ్యూనిస్టు సోదరులు ఆలోచన చేయాలన్నారు . మా బలం, శక్తి, సర్వస్వం మీరేనని, ఒకవేళ మీరే ఆశీర్వదించకపోతే ఈ సమాజంలో ఆడబిడ్డ బతికేది కష్టమవుతుందని, ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని, ఉప ఎన్నికల్లో మీరిచ్చే తీర్పు కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, టిపిసిసి అధికార ప్రతినిధి పున్నా కైలాష్‌నేత, ఎంపిటిసి భీమనపల్లి సైదులు, పోలగోని సత్యం, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సురిగి నరసింహ, విష్ణువర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం పూసుగుప్ప ప్రాంతంలో పర్యటిస్తున్న డీజీపీ మహేందర్‌రెడ్డి

# రాష్ట్రంలో తగ్గుముఖం పట్టిన మావోల కార్యకలాపాలు

## జిల్లా పోలీసుల పనితీరు భేష్

### పూసుగుప్ప బేస్‌క్యాంపును సందర్శించిన డిజిపి మహేందర్‌రెడ్డి

**చర్ల, ప్రభాతవార్త :** తెలంగాణ-ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు దండకారణ్యంలో మావోయిస్టుల కట్టడికి పోలీసులు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని తెలంగాణ ప్రాంతంలో మావోయిస్టులు ఉనికి చాలా వరకు తగ్గుముఖం పట్టిందని, ఛత్తీస్‌ఘడ్‌లో తలదాచుకుని మావోయిస్టులు అడపా దడపా తెలంగాణ ప్రాంతానికి వచ్చి తమ ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారని, మావోయిస్టుల చర్యలను తిప్పికొట్టడంలో జిల్లా పోలీసుల పనితీరు భేష్‌గా ఉందని డీజీపీ మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం చర్ల మండలంలోని మారుమూల పూసు గుప్ప గ్రామంలో నిర్మితమవుతున్న బేస్‌క్యాంపు నిర్మాణ పనులను ఆయన పరిశీ లించారు. ఉదయం 8గంటల ప్రాంతంలో ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా పూసు గుప్ప బేస్‌క్యాంపులో దిగిన ఆయనకు జిల్లా ఎస్పీ డా.వినీత్.జీ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

డీపీతో పాటు అడిషనల్ డీజీ గ్రేహౌండ్స్ కే.శ్రీనివాసరెడ్డి, నార్త్ జోన్ అడిషనల్ డీజీ వై.నాగిరెడ్డి, ఎస్ఐబీ ఛీఫ్ ప్రభాకర్‌రావులు ఉన్నారు. వీరు క్యాంపు నిర్మాణ పనులను, పోలీసు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. క్యాంపు పరిసరప్రాంతం మొత్తం కలియ తిరిగి భద్రతకు సంబంధించి పలు సూచనలు చేశారు. అనంతరం పూసుగుప్ప నుండి హెలికాప్టర్ ద్వారా ములుగు జిల్లా వెంకటాపురం చేరుకుని అక్కడ పోలీసు స్టేషన్‌లో భద్రాద్రికొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల ఎస్పీలతోపాటు ఇతరపోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ధాన్యం

## అధికోత్పత్తులతో వ్యవస్థ అతలాకుతలం

## ఎఫ్‌సిఐకి 1.36లక్షల బియ్యం బకాయిలు

## యూనిట్లలో గుట్టలుగా పేరుకున్న వడ్లబస్తాలు

## 3వేల రైస్ మిల్లులకు సిఎంఆర్ నిలిపివేత

**అశ్వారావుపేట-ప్రభాతవార్త:** తెలంగాణలో స్థానిక ధాన్యం ఉత్పత్తుల వ్యవహారం తీవ్ర సంక్షోభానికి దారితీ స్తున్నది. 2020-2021 నాటి సరుకే ఇంకా మిల్లింగ్‌కి నోచుకోకపోవడంతో తాజా పంటను తమిళనాడు, కర్నాటక తదితర ఇతర రాష్ట్రాలకు పంపి 'కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్)' పొందాలనే ఆలోచనతో మన సర్కార్ వేగంగా అడు గులు వేస్తుండటం, రాష్ట్రీయ రైస్ ఇండస్ట్రీ మనుగడే ప్రశ్నార్థకమైంది. తెలంగాణ మిల్లుల యజమానుల సంఘ అగ్ర నాయకులు ఇదే విషయాన్ని వాట్సాఫ్ ఆడి యోల ద్వారా ప్రభుత్వాన్ని సున్నితంగా హెచ్చరిస్తున్నారు. ఇప్పుడీ అంశం హాట్ హాట్‌గా మారింది. 1.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఈరోజున రాష్ట్రంలోని అనేక మిల్లు ప్రాంగణాల్లో వృధాగా పడి ఉండి ఆ సరుకు పాడైపోతున్నట్లు అధికారికంగానే వెల్లడవుతున్నది. వ్యాసం మొదట్లోనే చెప్పినట్లు ఇది 2020-2021 సంవత్సరపు "ఖరీఫ్" "రబి" ఉత్పత్తి. కనీస మద్దతు ధరని రైతుకి సమకూర్చేందుకు ప్రభుత్వం సేకరించిన ఈ మొత్తాన్ని ప్రాసెస్ చేసి, తద్వారా 1.36లక్షల బియ్యాన్ని ఎఫ్‌సిఐకి అందించాల్సి ఉంది. కానీ ఏడాది గడిచినా రాష్ట్రంలోని 3వేలకు పైగా మిల్లుల్లో 80 శాతం సిఎంఆర్ ముందుకు సాగలేదు. 31.08.2022 కల్లా ఈ సరుకుని సిద్ధం చేయాలి. కాగా ప్రభుత్వం ఈగడువుని మరో నెలరోజులు పొడిగించి, 30.09.2022 దాకా సమయం ఇచ్చింది. ఇందుకోసం కన్స్యూమర్ ఎఫైర్స్ అండ్ సివిల్ సప్లయిస్ శాఖ వారు జిఓఎంఎస్ నెంబర్: 18 తేది: 20.09.2022 ద్వారా వెసులుబాటు కల్పించినా ఒక్కడుగుకూడా పడలేదు. ఎక్కడి నిల్వలు అక్కడే గుట్టలు గుట్టలుగా పేరుకుని వర్షాలకు బస్తాల లోపలి నుంచి ఆవిర్లు వచ్చేస్తున్నాయని ఆందోళన పడుతున్నారు. ఈ పర్యవసానాలతో మళ్లీ 2021-2022 సంవత్సరపు ఉత్పత్తులు సంగతేంటనే ప్రశ్న తలెత్తింది. 65లక్షల ఎకరాల్లో పండిన తాజా ఉత్పత్తి గణాంకాలు చూస్తే గుండెపగులుతుంది. 1.30కోట్ల టన్నుల నిల్వలు పేరుకుపోయినట్లు ప్రభుత్వమే చెబుతున్నది. పాత సరుకుని ప్రాసెస్ చేసి సిఎంఆర్ బియ్యాన్ని ఇవ్వకుండా తాత్సారం చేసిన రైస్ మిల్లులకు, ఈ కొత్త సరుకుని కేటాయించడానికి ప్రభుత్వం నిరాకరిస్తున్నది. కొన్ని మిల్లుల వారు జాబ్‌వర్క్ మెటీరియల్‌ని తమ సొంత ప్రయోజనాల కోసం వాడేసుకున్నారనే అపప్రద కూడా లేకపోలేదు. ఈ పర్యవసానాలతో..., కొత్త నిల్వలను పొరుగురాష్ట్రాల మిల్లులకు పంపేందుకు అన్ని ఏర్పాట్లూ జరిగిపోతున్నాయి.

**గాడి తప్పిన వ్యవస్థ : కోటానుకోట్ల అవినీతి:** ఇలా మిల్లుల్లో పాత సరుకు పేరుకుపోవడానికి వ్యవస్థీకృత అవస్థలే కారణమని అనేకమంది మిల్లర్లు వాపోతున్నారు. ఏడాదికి రెండు పంటలుపండుతున్నాయి. అధునాత వరివంగడాలు, సాగు నీటి సమృద్ధి వంటి మౌలిక సదుపాయాలు దోహదపడి, అవసరాలకు మించి లక్షలాది టన్నుల ధాన్యం చేతికి అందుతున్నది. దీంతో పెద్దఎత్తున నిల్వలు పేరుకుపోతున్నాయి. సివిల్‌సప్లయిస్ గోదాములన్నీ నిండిపోయి, ఎఫ్‌సిఐ కూడా కలవరపడుతున్నది. పండే పంటకి తగినంతగా ప్రాసెస్ చేయడానికి మనవద్ద మిల్లుల సామర్థ్యం లేదు. దీంతో రైతు ఉత్పత్తులు ఏం చేసుకోవాలో, ఎక్కడ దాచుకోవాలో, ఎలా దాన్ని నిర్వాకం చేయాలో కూడా తెలియని దుస్థితిలో మన వ్యవస్థ తలకిందులవుతున్నది. పైగా ధాన్యం కొనేదేమో రాష్ట్ర ప్రభుత్వం, దాన్ని తీసుకుని తిరిగి పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్‌కి పంపేది కేంద్రం. గరిష్ఠంగా రైతునుంచి కొనే ధాన్యం కిలో రూ.10. తద్వారా వచ్చే బియ్యాన్ని కిలో రూపాయికి, లేదా ఉచితంగా కూడాఅందించేందుకు పథకాలు ఉండనే ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో రైస్‌మిల్లుల వారు నిర్ణీత గడువులోగా ప్రాసెస్ చేసేపరిస్థితి ఉండటంలేదని మిల్లర్ల సంఘాలు గోల పెడుతున్నాయి. పులిమీదపుట్ర మాదిరి తాజాఉత్పత్తులను మిల్లింగ్ కోసం ఇతర రాష్ట్రాలకు పంపితే..., స్థానిక ఇండస్ట్రీ మనుగడ ఏమిటని నిలదీస్తున్నారు. సివిల్‌సప్లయిస్ వారి నిబంధనల ప్రకారం 0నుంచి8, 8నుంచి40 కిలోమీటర్ల దూరం వరకూ మాత్రమే రవాణా చార్జీలను ప్రభుత్వం చెల్లిస్తుందని, అంతేకాకుండా సుదూర రవాణాలో ఇంకా మరెన్నో అవస్థలు పడాల్సి వస్తుందని, ఈ చర్యల వల్ల పౌరసరఫరా శాఖకు భారీ నష్టం తప్పదనే ఆందోళన నెలకొన్నది. మొత్తంమీద ధాన్యం సేకరణ, మిల్లింగ్, నిల్వలు, పౌరసరఫరా, ఈ వ్యవస్థ నిర్వీర్యమైపోతున్నదనే అంటున్నారు. మధ్యలో పిడిఎస్ బియ్యం అవినీతికి పరాకాష్టగాతయారయ్యాయి. అనేక మిల్లుల్లో వీటిని నూకలుగా ఆడేసి, ఇతర దేశాలకు కూడా రవాణా చేస్తుండటం వ్యవస్థ దిగజారుడుతనానికి నిలువెత్తు నిదర్శనం.

# తిరుపతిలో తమిళనాడు భక్తుడి హత్య

**తిరుమల, అక్టోబరు 19ప్రభాతవార్త ప్రతినిధి:** వెంకన్న దర్శనార్థం తిరుపతికి వచ్చిన ఇద్దరు భక్తుల మధ్య నెలకొన్న గొడవ ఓ భక్తుడి హత్యకు దారితీసింది. దూమపానం విషయంలో ఈ గొడవ ప్రాణాలు తీసింది. తమిళనాడు తంజావూరుకు చెందిన విఘ్నేశ్, మారయ్య తిరుపతికి చేరారు. తిరుపతి అలిపిరి పాత చెక్‌పోస్టు వద్ద మంగళవారం రాత్రి ఇద్దరూ బసచేశారు. అప్పటికే మద్యం మత్తులో మారయ్య బీడికోసం విఘ్నేశ్‌తో గొడవ పడ్డాడు. చిలికిచిలికి గాలివానలా ఇద్దరి మధ్య గొడవ పెరిగి బండరాయితోమారయ్య విఘ్నేశ్‌పై దాడి చేసి హతమార్చాడు. బుధవారం అలిపిరి పోలీసులు కేసు నమోదు చేశారు.

# భక్తులకు ఆహ్లాదకరంగా ఉద్యానవనాలు

## టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల, అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకు వచ్చే భక్తులకు మరింత ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుక ఉద్యాన వనాలను అభివృద్ధిచేసి పూర్వ వైభవం తీసుకు వస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలో పలు ప్రాంతాల్లో దాతల సహకారంతో జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద ఉన్న గీతోపదేశం పార్కు, జిఎన్‌సి నుంచి బస్టాండ్ వరకు రోడ్డుకు కుడివైపు గల పార్కు, శంఖుమిట్టవద్ద నామాలపార్కు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1 లోపల, పద్మావతి విశ్రాంతి గృహం వద్ద రంగురంగుల పుష్పాలు, పచ్చని మొక్కలతో చక్కగా పార్కులను అభివృద్ధి చేశామన్నారు. స్పెషల్‌టైప్, నారాయణగిరిలో రెండు నెలల్లో ఉద్యానవనాలను పూర్తిగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. తిరుమల అటవీప్రాంతంలో అకేషియా చెట్ల స్థానంలో సాంప్రదాయ మొక్కలు పెంచాలని, ఔటర్ రింగు రోడ్డులో మొక్కల పెంపకం చేపట్టాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా నోడల్ గోశాలలను అభివృద్ధి చేయాలని ఇఒ ధర్మారెడ్డి అధికారులను ఆదేశిం చారు. భక్తులకు మెరుగైన సేవలందించే దిశగా పనిచేయాలన్నారు.

# వివేకా హత్య కేసు విచారణ వేరే రాష్ట్రానికి బదలీ!

## సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తన తండ్రి హత్య కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలన్న వివేకానంద రెడ్డి కుమార్తె సునీతా రెడ్డి పిటిషన్‌ను విచారించిన సుప్రీం కోర్టు ఇందుకు ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను శుక్రవారం వెలువరిస్తామని సుప్రీం కోర్టు త్రిసభ్య ధర్మాసనం బుధవారం పేర్కొంది. కాగా వివేకానంద రెడ్డి హత్య కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేసేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని సిబిఐ వెల్లడించడం కోసమెరుపు. కాగా వివేకా హత్య కేసు విచారణ ఢిల్లీ లేదా కర్నాటకు బదిలీ అయ్యే అవకాశాలున్నాయి.

ఉమ్మడి ఎపి దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణ ఎపి నుంచి కాకుండా మరో రాష్ట్రానికి బదిలీ చేయా లన్న సునితా రెడ్డి డిమాండ్ ఎట్టకేలకు నెరవేరింది. తన తండ్రి హత్య కేసు విచారణ సిబిఐ నిర్వహిస్తున్నా ఎపిలో భిన్నమైన పరిస్థితులు వున్నాయని, సాక్షులను బె దిరిస్తున్నారని సునితా రెడ్డి వాదిస్తుండడం తెలిసిందే. ఈ కేసును విచారిస్తున్న ఎపి సిబిఐ అధికారులకు కూడా అక్కడ బెదిరింపులు వస్తుండడంతో పాటు మొదట ఈ కేసును విచారించిన ఎపి పోలీసులు నిందితులతో కుమ్మక్కయ్యారని ఆమె ఆరోపించడం విదితమే. ఏకంగా సిబిఐ అధికారులపైనే నిందితులు కేసులు బనాయించడం, ఈ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్న ఎపికి చెందిన ఓ అధికారికి పదోన్నతి లభించడంపైనా ఆమె అభ్యంతరం తెలిపింది. తన తండ్రి హత్య కేసు విచారణ మూడేళ్లుగా ఎలాంటి ముందడుగు వేయలేక పో యిందని ఆమె చెప్పారు. ఈ విషయాలను పొందుపరుస్తూ సునితా రెడ్డి కొన్ని రోజుల క్రితం సుప్రీం కోర్టులో పిటిషన్ దా ఖలు చేయగా దీనిని ధర్మాసనం మంగళవారం విచారించింది. ఇదే సమయంలో సునితారెడ్డి వాదనలను సిబిఐ సమర్థించడంతో పాటు వివేకా హత్య కేసు విచారణలో ఎపి పోలీసులు సహకరించడం లేదని చెప్పడం విశేషం. ఈ నేపథ్యంలోనే తన తండ్రి హత్య కేసు విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని సునితా రెడ్డి సుప్రీం కోర్టును కోరగా అందుకు ధర్మాసనం బుధవారం ఆమోదం తెలిపింది. వివేకా హత్య కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేసేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని సిబిఐ కూడా చెప్పడం గమనార్హం. అయితే తెలంగాణ రాష్ట్రానికి మాత్రం బదిలీ చేయవద్దని, కర్నాటకు బదిలీ చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని సిబిఐ పేర్కొంది. కా గా ఈ కేసులో సిబిఐ విచారణపైనా సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆరు నెలల్లో విచారణ పూర్తి చేస్తామని మొదట చెప్పగా ఇప్పుడు మూడేళ్లయినా ఎందుకు పూర్తి చేయలేదని పేర్కొంది. దీనికి సిబిఐ తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ తమకు ఎపి పోలీసులు సహకరించలేదని, అందుకే విచారణ ఆలస్యం అయ్యిం దని వారు తెలిపారు. కాగా ఇదేకేసులో నిందితులు శివశంకర్ రెడ్డి, ఉమా శంకర్ రెడ్డిల తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ సునితా రెడ్డి, సిబిఐ చెబు తున్నట్లు తాము సాక్షులనుబెదిరించడం లేదని తెలిపారు. ఈకేసు విచారణత్వరగా జరగాలనే తాము కోరుకున్నట్లు వారు వెల్లడించారు. ఈ కేసులో అందరి వాదనలు విన్నతరువాత వివేకా హత్య కేసును ఎపినుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేసేందుకు సుప్రీం కోర్టు త్రిసభ్య ధర్మాసనం అంగీకారం తెలిపింది.

# 'ఇంటర్ సిటీకి అదనపు స్లీపర్‌క్లాస్ బోగీలను ఏర్పాటు చేయాలి'

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 19 ప్రభాతవార్త:** .ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, దక్షిణ మధ్య రైల్వే తాజా పునరుద్దరించిన తిరుపతి- హుబ్లీ-తిరుపతి ఇంటర్ సిటీ పాసింజర్ రైళ్లకు అదనంగా మరో స్లీపర్‌క్లాస్ బోగీని ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# వెంకన్నకు విరాళాల వెల్లువ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల దేవుడు...వడ్డీకాసుల వెంకన్నకు దాతలు తమ ఇష్టానుసారంగా, ఆత్మసంతృప్తిగా విరాళాల రూపంలో ఇచ్చే కానుకలు వెల్లువెత్తుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న అనేక పథకాలు, ట్రస్ట్‌లకు దేశవిదేశాల్లోని భక్తులు ఏదో ఒకరూపంలో విరాళాలు అందజేస్తున్నారు. ఏటా కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరుని వార్షిక ఆదాయం 3వేలకోట్లరూపాయలు పైమాట గానే ఉంటుంది. ఇది స్వామివారి హుండీద్వారా 1300కోట్ల రూపాయలు, ప్రసాదాల విక్రయాల ద్వారా మరో వెయ్యికోట్ల రూపాయల వరకు ఉంటుంది. ఇవిగాక అదనంగా పలురకాల ట్రస్ట్‌లకు దాతలు విరాళాల రూపంలో ప్రత్యేకంగా అందిస్తు న్నారు. ఇలా గత సెప్టెంబర్‌నెలలో మాత్రమే దేవదేవుడు వెంకన్నకు వచ్చినవిరాళాలు రికార్డు స్థాయిలో వచ్చాయి. గతనెలలోనే విరాళాల వెల్లువ చేరడం విశేషం. సెప్టెంబర్‌నెలలో తమిళనాడు చెన్నైకు చెందిన సుబీనాబాను, అబ్దుల్‌ఘనీ దంపతులు 1.02కోట్ల రూపాయలు కానుకలు విరాళంగా అందించారు. విరాళాల చెక్కును దాతలు టిటిడి ఇ ఓ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. శ్రీవారికి టయోట రైడర్ హైబ్రీడ్ పెట్రోల్, బ్యాటరీతో నడిచే 19లక్షల విలువైన కారును నెల్లూరుజిల్లాకు చెందిన హర్షటయోటాసంస్థ ఎండి హర్షవర్ధన్ అందించారు. హైదరాబాద్‌కు చెందిన దాత వెల్లంకి రాజరాజేశ్వరి దేవి విద్యా దానం, అన్నప్రసాదం, గోసంరక్షణ ట్రస్టులకు 15,1,116లక్షల రూపాయలు విరాళ మిచ్చారు.

# పోలీస్ స్టేషన్లలో బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఉపయోగించండి

## హోమ్ మంత్రి మహమూద్ అలీ, డిజిపి మహేందర్‌రెడ్డిలకు మంత్రి కెటిఆర్ సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్19:** పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం బ్లాక్ చెయిన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సూచించారు. ఫిర్యాదుల స్వీకరణ కోసం బ్లాక్ చెయిన్ టెక్నాలజీని ఉపయోగించిన మొదటి పోలీస్ స్టేషన్‌గా ఫిరోజాబాద్ నిలిచిందన్న కథనం ఆధారంగా కెటిఆర్ ఈ సూచన చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఫిర్యాదుల స్వీకరణ కోసం ఈ విధానాన్ని అమలు చేయాలని హోమ్ మంత్రి మహమూద్ అలీ, డిజిపి మహేందర్‌రెడ్డిలకు ఆయన సూచించారు. జవాబుదారీతనం ఉండేందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ బాగా ఉపయోగపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడని సాంకేతికత ఏదైనా నిరుపయోగమని ముఖ్యమంత్రి కెసిఆర్ తరచూ చెప్తుంటారని కెటిఆర్ గుర్తు చేశారు.

# ఎపి ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు పిల్లల సంరక్షణ సెలవులను పొడిగించింది. ఇప్పటి వరకు 60 రోజులున్న ఈ సెలవులను 180 రోజులకు పెంచుతున్నట్లు ప్రకటించింది. అయితే ఈ సెలవులను వరుసగా కాకుండా పది విడతల్లో వినియోగించుకోవాలని స్పష్టం చేసింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఉద్యోగులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పిల్లల పెంపక సమయంలోను, వారికి ఆరోగ్య విషయంలో సమస్యలు ఎదురైన సమయాల్లోను ఈ సెలవులు ఉద్యోగులకు ఉపయోగపడతాయి.

వార్త

ఎంతగా ప్రచారం చేసినా
అధర్మం ధర్మం కాదు.
-మహాత్మాగాంధీ

# కాగితాల్లోనే నదుల అనుసంధానం!

సుదీర్ఘకాలంగా సమీక్షలు, సమావేశాలు, చర్చోపచర్చలకు పరిమితమైన నదుల అనుసంధానం వ్యవహారంలో కొంత కదలిక వచ్చినట్లు కన్పిస్తున్నది. గోదావరి, కావేరి నదుల అనుసంధానానికి సంబంధించి మంగళవారం నాడు ఉన్నతస్థాయి సమావేశం కర్ణాటక రాజధాని బెంగళూరు కేంద్రంగా నిర్వహించారు. పది రాష్ట్రాలకు చెందిన నీటి పారుదల శాఖ విభాగాలతో ఆన్‌లైన్‌లో ఈ సమావేశం ద్వారా చర్చలకు శ్రీకారం చుట్టారు. ఈ అనుసంధానానికి సంబంధిత రాష్ట్రాలు సహాయ సహకారాలు అందిస్తూ కలిసి రావాలని జాతీయ నీటి అభివృద్ధిసంస్థ డైరెక్టర్ జనరల్ భూపాల్‌సింగ్ అభ్యర్థించారు. మొదటిదశలో నదుల అనుసంధానంలో భాగంగా గోదావరి, కావేరి ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించినట్లు డిజి వెల్లడించారు. దీనిపై గతంలో వచ్చిన అభ్యంతరాలు అన్నీ పరిగణన లోకి తీసుకొని వాటిని అధిగమించే విధంగా గోదావరి నదిపై సమ్మక్క బ్యారేజీ నుంచి నాగార్జున సాగర్ సోమ శిల కావేరి పరివాహక ప్రాంతానికి గోదావరి నీటిని తరలించేందుకు నూతన ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆయన ఆ సమావేశంలో వెల్లడించారు. గతంలో గోదావరి నీటి లభ్యతను బట్టి రెండువందల టిఎంసిలు మళ్లించాలని ఆనాడు అనుకున్నా ప్రస్తుతం దానిని నూటనలభై ఒక్క టిఎంసిలు కుదించినట్లు ఆయన ఆ సమావేశంలో స్పష్టం చేశారు. ఈసమావేశంలో పాల్గొన్న అన్ని రాష్ట్రాలు అంగీకరిస్తే రాబోయే ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని కూడా స్పష్టంచేశారు. అయితే గోదావరిలో ప్రాజెక్టుల వారీగా ఎక్కడెక్కడ ఏ మేరకు నీటి లభ్యత ఉందనే విషయం స్పష్టంగా తెలిసిన తర్వాత మళ్లింపు ఆలోచన చేయాలని తెలంగాణ అధికారులు కోరారు. అన్నింటికంటే ముందు దిగువన ఉన్న సీతారాం ప్రాజెక్టు అవసరాలను దృష్టిలో ఉంచుకొని గోదావరి, కావేరి అనుసంధానం ప్రక్రియ సవివర అలైన్‌మెంట్ ప్రతిపాదనను అందచేయాలని కోరారు. గోదావరి నీటిని కృష్ణాబేసిన్‌లోని నాగార్జున సాగర్‌లోకి తరలించిన తర్వాత ఆ నది పరిధిలోఉన్న రాష్ట్ర అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలని తెలంగాణ అధికారులు వివరించారు. ప్రస్తుతం జాతీయ నీటి అభివృద్ధి సంస్థ రూపొందించిన ప్రతిపాదనలో సమగ్రమైన వివరాలు లేవని, గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌లోకి మళ్లిస్తున్నందున కర్ణాటకలోని బేడితి వరద అనుసంధానం వచ్చే పద్దెనిమిది టిఎంసిల తెలంగాణ వాటాను చేర్చాలని కూడా స్పష్టం చేశారు. ఇక నదీ జలాలపై తమకు ప్రత్యేక హక్కులు ఉంటాయని తాజా ప్రతిపాదనను రాష్ట్రానికి ఉన్న అపోహలు నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ కోరింది. సమ్మక్క బ్యారేజీ నుంచి మళ్లింపునకు సంబంధించిన ప్రతిపాదిత అజెండాలో తెలంగాణ హక్కుల గురించి ప్రస్తావించారే కానీ దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ అధికారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పోలవరం నుంచి నీటిని తీసుకుంటే సహకరిస్తామని వైకుంఠపురం బ్యారేజ్, నాగార్జున సాగర్, శ్రీశైలం, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా సోమశిల నుంచి కావేరి పరివాహక ప్రాంతానికి అనుసంధానం చేస్తే శాశ్వత కరవుపీడిత ప్రాంతమైన రాయలసీమకు కొంతవరకైనా న్యాయం జరుగుతుందని అభిప్రాయంవ్యక్తంచేశారు. గోదావరి జలాలున్న తమ వాటా నీటిని మళ్లించవద్దని చత్తీస్‌గఢ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇక రెండువందల ముప్పై టిఎంసిలు ఇస్తామని ప్రకటించి ఇప్పుడు తమ రాష్ట్రానికి ముప్పైఎనిమిది టిఎంసిలు కేటాయించడం పట్ల తమిళనాడు ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. అంతేకాదు శ్రీశైలం నుంచి చెన్నైకి తాగునీటి అవసరాలను తీర్చే పదిహేడు టిఎంసిలు ఈ వాటా కింద చేర్చవద్దని కోరారు. ఇక కర్ణాటక అధికారులు జోక్యం చేసుకుంటూ తమ రాష్ట్రానికి కేవలం 9.8 టిఎంసిలు కేటాయించడం సరికాదని ఈక్విటీ వాటాను కేటాయించాలని కోరారు. మొత్తంమీద సమావేశం అభ్యంతరాలు, సూచనలతో ముగిసింది. కేరళ, పుదుచ్చేరి, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాలు కేంద్ర ప్రతిపాదనలకు దాదాపు సానుకూలంగా స్పందించాయి. నదుల అనుసంధానం విషయంలో దశాబ్దాలుగా చర్చలే తప్ప అడుగు ముందుకుపడలేదని చెప్పొచ్చు. అయితే ప్రస్తుతం తీసుకువచ్చిన నూతన ప్రతిపాదనలపై భాగస్వామ్య రాష్ట్రాలను మెప్పించి, ఒప్పించేందుకు కేంద్రం కృషి చేయాల్సి ఉంది. గతంలో ఎన్నో ప్రతిపాదనలు వచ్చినా అవన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. ఒడిశాలోని మహానది నుంచి తమిళనాడులోని గుండార్ డ్యామ్ వరకు మొత్తం తొమ్మిది అనుసంధానాలను జాతీయ జలాభివృద్ధి సంస్థ ఏనాడో ప్రతిపాదించింది. మహానది, గోదావరి నుంచి నీటిని మళ్లిస్తేకానీ ఈ అనుసంధానాలు కార్యరూపం దాల్చే అవకాశాలు లేవు. మహానదిలో మిగులు జలాలు లేవని ఒడిశా ఆనాడే స్పష్టం చేసింది. మరొకపక్క గోదావరిలో మిగులు జలాలులేవని, మహానది నుంచి మళ్లిస్తే తమకేమీ అభ్యంతరం లేదని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర విభజన తర్వాత కూడా రెండు తెలుగు రాష్ట్రాలు అదే కోణంలో అడుగులు వేస్తున్నాయి. ఇలా ఎన్నో నదుల అనుసంధానం ప్రతిపాదనలు దశాబ్దాల తరబడి చర్చలు, సంప్రదింపులు, అధ్యయనాలే తప్ప కార్యరూపం దాల్చడం లేదు. ఈ అనుసంధానాల్లో అత్యంత చిన్నదైన కెన్-బెట్వా ప్రాజెక్టు ఎన్నోచర్చల అనంతరం 2009లో కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. కాగితాల మీదనే తప్ప ఇప్పటికీ పూర్తికాలేదని చెప్పొచ్చు. ఇప్పటికైనా రాష్ట్రాలు, అటు కేంద్రం సమన్వ యంతో వ్యవహరించి ఆయా రాష్ట్రాలకు నష్టం జరగ కుండా మెప్పించి, ఒప్పించగలిగితేనే ఈ అనుసంధానం కార్యక్రమం వాస్తవ రూపం దాలుస్తుంది.

మంచి దేశాన్ని నిర్మించాలంటే ముందుగా మనం మంచి పౌరుల్ని తయారు చేయాలి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

పొరపాట్లు జీవితంలో ఒక భాగమే. విద్య, వ్యాపారం, క్రీడలు దేంట్లోనైనా మనం నేర్చుకునేది మన పొరపాట్లనుండే.



బెత్‌డే

## ప్రజావాక్కు



### ఆహారపదార్థాల కల్తీ

తెలుగురాష్ట్రాల్లో ఆహార పదార్థాల కల్తీ విపరీతంగా పెరిగిపోతూ ఉన్నది. ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్లలో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తూ ఉన్నారు. ఆహార పదార్థాల్లో రుచికోసం రంగులుకలపడం, మసాలాలు అధికంగా వాడటం వల్ల అవి తిన్న వారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్ కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాత పడుతూ ఉన్నారు. సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడం వల్ల వారు ఇష్టానుసారం పదార్థాలు తయారుచేసి విక్రయిస్తూఉన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరిబారిన పడి అనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చుపెడుతూ ఉన్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు ఏకం కావాలి!

ప్రజా సమస్యలపై కలిసి పోరాటం చేయడానికి తెలుగుదేశం, జనసేన పార్టీలు ముందుకు రావడం శుభపరిణామం. రాష్ట్ర, కేంద్ర పాలకుల నిరంకుశఅప్రజాస్వామిక, ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేయడానికి లౌకిక, ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకం కావాలి. ఎంతో రాజకీయ అనుభవం, పరిణితి ఉన్న తెలుగుదేశం అధినేత ఇందుకు చొరవ చూపాలి. ఆయా పార్టీల శ్రేణులు రాష్ట్రంలో, దేశంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఒకబృహత్తర ఆశయంకోసం ఎటువంటి అరమరికలు లేకుండా కలిసి పనిచేయాలి. అలాగే నేతలు కూడా సమన్వయంతో ఎటువంటి విభేదాలు తలెత్తకుండా పరస్పర చర్చలతో ఐకమత్యాన్ని సాధించాలి. ఇది మరో స్వాతంత్ర్య పోరాటం. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. ప్రజాస్వామ్య పరిరక్షణే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### గుంతలను పూడ్చాలి

గ్రామాల్లో, పట్టణాల్లో ఎక్కడచూసినా రహదారులు గుంతలమయంగా ఉంటున్నాయి. గుంతలను పూడ్చేందుకు చాలా గ్రామాల్లో, పట్టణాల్లో తగిన చర్యలు తీసుకోవడం లేదు. గుంతల మయమైన రోడ్లపై వాహనాలను డ్రైవింగ్ చేయడం అనారోగ్య సమస్యలకుదారితీస్తుంది. వాహనాల విడిభాగాలు దెబ్బతింటున్నాయి. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా రహదారులపై గుంతలను పూడ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### రాయితీని పునరుద్ధరించాలి

జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులను ప్రోత్సహిస్తూ రైల్వేశాఖ ప్రయాణాలలో రాయితీని కల్పించేది. ఈ రాయితీ స్లీపర్ తరగతిలో 75 శాతం వరకు ఉండేది. కరోనా నేపథ్యంలో ఈ రాయితీని నిలిపివేశారు. అప్పట్లో క్రీడా పోటీలు జరగకపోవడంతో క్రీడాకారులు ఇబ్బందిపడలేదు. ఇప్పుడు అన్ని చోట్ల క్రీడాపోటీలు జరుగుతున్నా ప్రయాణంలో రాయితీ లేకపోవడంతో క్రీడాకారులకు ప్రయాణం భారంగా మారింది. గ్రామీణ, పేదవిద్యార్థులే క్రీడల్లో ఎక్కువగా రాణిస్తూ ఉంటారు. వీరికి క్రీడా సంఘాలు దాతల సహకారంతో క్రీడా దుస్తులు, ప్రయాణ, ఇతర ఖర్చులు ఏర్పాటు చేస్తుంటాయి. ఖర్చులు భరించలేక క్రీడాకారులు దూరప్రాంతాలలో జరిగే క్రీడాపోటీలలో పాల్గొనలేకపోతున్నారు. లాభాలబాటలో నడుస్తున్న రైల్వేశాఖ క్రీడాకారులకుఇచ్చే రాయితీనిపునరుద్ధరించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఫ్లెక్సీల నిషేధం తగదు

ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫ్లెక్సీలను నిషేధించడం తగదు. పర్యావరణం, పరిశుద్ధత పేరుతోఫ్లెక్సీల నిషేధంచేయడం హాస్యాస్పదంగా ఉంది. ప్లాస్టిక్ నిషేధం సరైనది కానీ ప్రజలు ప్రతిదినం ప్లాస్టిక్ వస్తువులను వినియోగించక తప్పదు. గృహోపకరణాలలో ప్లాస్టిక్ వినియోగం పెరగడం జరుగుతుంది. వాటన్నింటినీ నిషేధించాలని చూస్తే తగదు. వీలైతే ప్రభుత్వం ప్లాస్టిక్‌ను వేడి చేసి కరిగించి రీ స్లైకింగ్ చేస్తే బాగుంటుంది. తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ నిషేధం ఇప్పటికీ అమలులో ఉంది. కావున ఎందరికో ఉపాధి కల్పిస్తున్న ఫ్లెక్సీలను నిషేధం మానుకోవాలి.

-డి చాంద్‌బాషా, కర్నూలు

### మాట తప్పారు!

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆళ్లగడ్డ సభలో రైతులకు ఎంతో చేస్తున్నట్లు చెబుతున్నారు. ఎన్నికల వాగ్దాన పత్రంలో ప్రతి సంవత్సరం మే మాసంలో ప్రతిరైతుకు 12,500 సహాయం అందిస్తామనిచెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రూ.7,500 మాత్రమే ఇస్తున్నారు. అదీ మే మాసంలో కాకుండా రెండు దఫాలుగా ఇస్తున్నారు. ఈ అరకొర సహాయంతో రైతుకు పెద్దగా ప్రయోజనం లేదు. మరోవైపు డీజిల్, ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందుల ధరలు రెట్టింపు అయ్యాయి. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల విషయంలో మడమ తిప్పినట్లే!

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పేదల విద్యకు పెద్ద పీట!

**ఏదేశమైనా, ఏప్రాంతమైనా భవిష్యత్తులో అభివృద్ధి పథంలో నడవాలంటే విద్యావిధానంలో సమూలమైన మార్పులు అవసరం. ఈ మార్పుల ద్వారానే పేద విద్యార్థులకు విద్యద్వారా గొప్ప మార్గాలను ఏర్పాటుచేయడానికి జగన్ సర్కార్ ముందుకువెళుతుంది. ఇందులో భాగంగానే నాడు- నేడు, అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతిదీవెన, తరగతుల విలీనం, ఎస్ఇపి అమలు, ప్లస్‌టు తరగతులు అమలుపరచ డం, ఇంగ్లీష్ మీడియం అమలుపరచడం, బైజోస్ ఒప్పందాలు, టాబ్ పంపిణీలాంటి అనేక సంస్కరణలు చేయడంద్వారా ఎపిప్రభుత్వం పేదవిద్యార్థుల విద్యకు పెద్దపీట వేసినట్లు భావించాలి.**

వివి రమణ

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునేందుకు విద్యార్థులు చాలా ఆసక్తి కనబరిచే రోజులు వచ్చాయి. మధ్యతరగతి కంటే పైన ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ పిల్లలకు ప్రభుత్వ విద్యాలయాలలో చదివించేందుకు తపన పడుతున్నారు. అందుకే కొన్ని చోట్ల పాఠశాలల్లో హౌస్‌ఫుల్ బోర్డులు కూడా అడ్మిషన్స్ సమయాలలో చూశాం. వీటికి కారణం ఏపి ప్రభుత్వం చేస్తున్న విద్యాశాఖలో సమూలమైన మార్పులే. ప్రాథమిక స్థాయి నుండి కాలేజీ స్థాయి వరకు ప్రభుత్వ సంస్థలలో చదివేందుకు ప్రభుత్వం ఎన్నోరకాల మార్గాలను కల్పిస్తుంది. పేదరికంతో ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరంగా ఉండే పరిస్థితి లేకుండా ఉండటానికి ఎపి ప్రభుత్వం కృషి చేస్తున్నది. నిజం చెప్పాలంటే విద్యార్థులకు చదువుకోవాలనే తపన ఉండాలే కానీ వారి చదువుకు ఎటువంటి సమస్య కూడా లేకుండా సాఫీగా సాగిపోవుటకు మంచి అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని నిక్కచ్చిగా చెప్పవచ్చు. మొదటగా మనం గమనించినట్లయితే ఆంధ్రప్రదేశ్‌లో జగన్ సర్కార్ ఏర్పడిన వెంటనే పేదల విద్య అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే నాడు-నేడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బడులలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను కల్పించాలని పూనుకున్నారు. ఇందులో నీటిసదుపాయాలతో కూడిన మరుగుదొడ్లు, ఫ్యాన్లు, డ్యూయల్ డస్కులు, బెంచీలు, కుర్చీలు, బీరువాలు, టేబుళ్లు, గ్రీన్‌చాక్ బోర్డులు, టీవీలు అందమైన పెయింటింగ్, ఇంగ్లీష్ ల్యాబ్, డిజిటల్ తరగతులు, అన్నిరకాల సుదపాయాలతో కార్పొరేట్ హంగులతో ప్రభుత్వ పాఠశాలలలో ఇంత సదుపాయాలు కల్పించడం అనేది పేద విద్యార్థులకు పెద్దపీట వేసినట్లే కదా. నాడు, నేడు తొలిదశ కింద 15,715స్కూళ్లలో సదుపాయాలను కల్పించగా గతేడాది ఆగస్టు16న సిఎం వీటిని జాతికి అంకితం చేశారు. ప్రస్తుతం రెండో విడత నాడు, నేడు పనులు జరుగుతున్నాయి. రెండవ భాగంలో స్కూళ్లతోపాటుగా కాలేజీలు, హాస్టళ్లు, భవిత కేంద్రాలు, డైట్‌తోపాటు శాటిలైట్ ఫౌండేషన్ స్కూళ్లు కూడా అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాయి. ఇవి తొలివిడతతో కలుపుకొని 61,661 విద్యాసంస్థలు అభివృద్ధివైపు పయనిస్తుంది. మరో విషయాన్ని గమనించినట్లయితే ప్రాథమిక తరగతి నుండి ఇంటర్ వరకు అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థులను పాఠశాలకు రప్పించి వారికి మంచి క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది. ఈ సందర్భంలో విద్యార్థుల తల్లి దండ్రులు ఎక్కడా కూడా పేదరికంలో బాధపడి తమ పిల్లలను చదువుకు దూరం చేయడానికి వీలులేకుండా ప్రభుత్వం అమ్మఒడి పథకం తీసుకొచ్చింది. దీంతో ప్రతివిద్యార్థి తల్లికి 15వేల రూపా



యలను తమ ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. అంతేకాకుండా పాఠశాల ప్రారంభంలోనే జగనన్న విద్యాకానుక రూపంలో విద్యార్థులకు క్వాలిటీ బుక్స్, బ్యాగ్, మూడుజతల యూనిఫామ్‌లు, బూట్లు, టై, బెల్టులు, డిక్షనరీలు ప్రతివిద్యార్థికి ప్రభుత్వం అందిస్తుంది. మరిలాంటి గొప్పకార్యక్రమాలు చేస్తుంటే విద్యార్థులకు విద్య కోసం ప్రభుత్వం పెద్దపీట వేసినట్లే కదా. మరో విషయాన్ని గమనించినట్లయితే ఉన్నతవిద్య చదవాలన్న ఆసక్తికలిగిన విద్యార్థులకు ప్రభుత్వం చేయూతనిస్తుంది. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ద్వారా ఆర్థికంగా వెనుకబడినవర్గాలకు ప్రభుత్వం సహాయం అందిస్తుంది. ఈ పథకాలు పొందేందుకు అర్హత ఉన్న విద్యార్థులు అన్ని కోర్సులకు చెల్లించేఫీజును తిరిగివిద్యార్థులకే చెల్లించాలన్న లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ సంవత్సర కాలంలోజగనన్న విద్యాదీవెన ద్వారా 24.74 లక్షల మంది విద్యార్థులకు 8,365 కోట్ల రూపాయలు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లింపులు జరిగాయి. జగన్న వసతి దీవెన కింద 18.77 లక్షల మందికి 3349.57 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అమ్మఒడి పథకం ద్వారా ఈ మూడేళ్లలో 44.5 లక్షల మందికి వారి ఖాతాలో 19,617.60 కోట్ల రూపాయలు జమ చేశారు. ఈ పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో 98శాతం మందికి విద్య అందుబాటులోకి వచ్చిందని నీతి ఆయోగ్ తన నివేదికలో పేర్కొంది. కేవలం రెండు శాతం కంటే తక్కువమంది మాత్రమే ప్రాథమికవిద్యకు దూరంగా ఉన్నారని తేల్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదల విద్యకు పెద్ద పీట వేసినందు వల్లే కదా రాష్ట్రంలో మారుమూల ప్రాంతంలో ఉన్న విద్యార్థులు కూడా విద్యకు దగ్గరయ్యారు. విచిత్రం ఏమిటంటే ఇక్కడ క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడానికి తరగతులు విలీనం చేస్తుంటే దీన్ని కొంతమంది అడ్డుపడుతున్నారు. తరగతుల విలీనం వలన కలిగే ప్రయోజనాల విలువతెలియక కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు అడ్డుకోవడం చూస్తే వారిపిల్లల భవిష్యత్తుకు వారే అడ్డుతగులుతున్నారనిపించే పరిస్థితి కనబడుతుంది. ఒక మంచి పని వంద మంచి పనులు చేయిస్తుందనేది సత్యం. ఎపి ప్రభుత్వం పేద విద్యార్థులకోసం విద్యలో పెద్దపీట వేసిన క్రమంలో తాజాగా కేంద్రప్రభుత్వం కూడా విద్యావిధానంలో కొంతవసతులు చేకూర్చబోతుంది. కేంద్రప్రభుత్వం ఐదేళ్ల కాల పరిమితిలో 14,500 పిఎంశ్రీ స్కూళ్లను దేశవ్యాప్తంగా ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. ఇది కూడా శుభప్రదమే కదా. ఏదేశమైనా, ఏ ప్రాంతమైనా భవిష్యత్తులో అభివృద్ధి పథంలో నడవా లంటే విద్యావిధానంలో సమూలమైన మార్పులు అవసరం. ఈ మార్పుల ద్వారానే పేద విద్యార్థులకు విద్యద్వారా గొప్ప మార్గాలను ఏర్పాటుచేయడానికి జగన్ సర్కార్ ముందుకువెళుతుంది. ఇందులో భాగంగానే నాడు-నేడు, అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన, తరగతుల విలీనం, ఎస్ఇపి అమలు, ప్లస్‌టు తరగతులు అమలుపరచడం, ఇంగ్లీష్ మీడియం అమలుపరచడం, బైజోస్ ఒప్పందాలు, టాబ్ పంపిణీలాంటి అనేక సంస్కరణలు చేయడంద్వారా ఎపిప్రభుత్వం పేదవిద్యార్థుల విద్యకు పెద్దపీట వేసినట్లు భావించాలి. ●

# శబ్దకాలుష్య నివారణకు చర్యలేవి!



పూసాల సత్యనారాయణ

విలాసాలతో మనిషి తన మెడకుతానే ఉచ్చు బిగించుకొంటున్నాడు. పెరుగుతున్న నాగరికతకు విరుగుతున్న ఆరోగ్యాలు తోడైనాయి. మనిషికో కారుంటే రోడ్లపై తిరుగేదెట్లా? చివరికి మిగిలేది మనిషి ప్రాణాలు కాదు కదా! వాహనాలు మాత్రమే. అది ప్రభుత్వాలు గమనించాలి. మనిషిలో మార్పురావాలి అప్పుడే మనిషి బతికి బట్టకట్టవచ్చు. శబ్దకాలుష్యంతో బిపి పెరగడం, వినికిడిలోపం మానసిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించిన సంబంధిత అధికారులు చర్యలు చేపట్టకుండా ఉండడం వారి నిర్లక్ష్యానికి నిలువుటద్దం. సరుకులను మోసుకొని వచ్చే భారీ వాహనాలను ట్రావెల్స్‌బస్‌ల రాకపోకలను రాత్రిపూట అనుమతించకుండా ఉంటే హారన్‌లు మ్రోగేనా! శబ్దం45 డిసిబుల్స్ ఉండాల్సింది 68 శాతం మించి ఉండడం అత్యంత ప్రమాదకరం కాదా! రవాణా వాహనాలు పరిశ్రమలు నిర్మాణరంగ కార్యక్రమాలు, లౌడ్‌స్పీకర్లు, డిజేహోర్లు, మొదలైన వాటిని నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది కాక మరెవ్వరిది? ఇంట గెలిచి రచ్చ గెలుపు అప్పుడే బంగారు తెలంగాణ అవుతుంది. మనిషి ఉంటేగా ప్రభుత్వం సంక్షేమ పథకాలతో లబ్ధి పొందేది! గ్రేటర్ నిర్మాణ రంగంశరవేగంగా విస్తరిస్తుండడంతో బోరుబావుల తవ్వకం లోడర్‌లో డంపర్లు లాంటి కాంక్రీట్ మిక్సింగ్ యంత్రాల వినియోగం పెరిగింది. వీటినుండి అధిక శబ్దాలు కాలుష్యాన్ని సృష్టిస్తున్నాయి. ట్రాఫిక్ జంక్షన్‌లలో వాహనాలు ఆగినప్పుడు హారన్ల మోతలు పెరుగుతున్నాయి. ఉద్యోగులు రోడ్ల మీదనే ఎక్కువ సమయం గడపడం ద్వారా శబ్దకాలుష్యంతో ముప్పు పొంచి ఉందని పర్యావరణవేత్తలు వైద్యులు చెబుతున్నా అన్ని నివాస ప్రాంతాలలో శబ్దకాలుష్య నియంత్రణ అమలులో ఉన్నా దానిని పాటించకపోవడం వలన అనారోగ్యానికి గురికాకుండా తప్పడం లేదు. అవినీతి అధికారులపై ఉక్కుపాదం మోపాలి. సమూలంగా మార్పు రావాలి. హైదరాబాద్‌కు వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డ్ రావడం తెలంగాణకు గర్వకారణం. పచ్చదనం ఔటర్ రింగ్‌రోడ్ చుట్టూ పెంచి పోషించి శభాష్ అనిపించుకున్న ప్రభుత్వానికి శబ్దకాలుష్యం కూకటివేళ్లతో పీకేయడం ఒక లెక్కలోకి రాదు. ఇది గమనించదగిన విషయం. ఇంతవరకు రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏమి చేస్తున్నట్లు? తెలంగాణ



రాష్ట్రరాజధాని రోడ్లపై నిత్యం50లక్షల నుంచి 60లక్షల వాహనాలు తిరుగుతున్నాయని పోలీసులు చెబుతున్నారు. రవాణా శాఖ నిబంధనల ప్రకారం 15ఏళ్లు దాటిన రవాణా వాహనాలను అధికారులు నియంత్రించాల్సి ఉంది. కాలం తీరిన వాహనాలను నియంత్రించడంలో అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. దీనికంతటికి అవినీతి అధికారుల నిర్వాకం కారణం అని చెప్పవచ్చు. వాహన కొనుగోలు నిషేధం చేసి నెలకొక్కసారి లాక్‌డౌన్ విధించితే కాలుష్యం పోయి వాతావరణం కడిగిన ఆణిముత్యం కాదా! ఉరుకుల పరుగుల జీవితం చిన్నది మరింత చిన్నది చేసుకోవడం స్వయం కృతాపరాధం కాక మరేమిటి? దగ్గరి ప్రయాణాలలో సైకిల్ ఉపయోగించితే ఇంధనం వ్యయం తగ్గించి కాలుష్యం కాకుండా చేయవచ్చుకదా!చెప్పేవారే కానీ అమలుకు నోచుకోవడం లేదు. కాలం చెల్లిన ఆర్టీసీ డొక్కు బస్‌లు వేలాది పాత రవాణా వాహనాలు రోడ్లపై తిరుగుతుంటే రవాణా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎందుకు ఉన్నారు. అవినీతి అధికారులు పరోక్షంగా శబ్దకాలుష్యం పెంచిప్రజలకు అనారోగ్యానికి పరోక్షంగా కారణంఅవుతున్నారు అని ఘంటాపథంగాచెప్పవచ్చు. మరో విధంగా చెప్పాలంటే వారునేరస్తులుగా కూడా పరిగణించవచ్చు. అధికంగా నమోదవుతున్న శబ్దకాలుష్యం వలన కంటికి కనిపించని బ్యాక్టీరియా నేరుగా ఊపిరితిత్తుల్లోకి పోయి అక్కడే స్థిరపడి అనారోగ్య సమస్యలు కారణమవుతున్నాయి. దుమ్ము, ధూళి నగరాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మాస్క్‌లు ధరించడంబొత్తిగా మానేశారు. అయినప్పటికీకూడా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. రోడ్లపై చెత్తనునిర్మాణ పనులు తదితర కార్యకలాపాల వల్ల గాలిలోకి నిత్యం హైడ్రోజన్ ఆక్సైడ్లు కార్బన్ మోనాక్సైడ్ తదితర 45రకాల కాలుష్య ఉద్గారాలు విడుదల అవుతున్నట్లు తెలుస్తుంది. కేంద్రకాలుష్య నియంత్రణ మండలినిర్దేశిత పరిమితుల ప్రకారం ఘనపుమీటర్ గాలిలో దీనితీవ్రత 40 మైక్రోగ్రాములు మించరాదు. నగరంలో ప్రాంతాల్లో పిసిబి కాలుష్య నమోదు కేంద్రంలో ఈఏడాదిలో ఇప్పటి వరకు సిఎం 2.5 తీవ్రత ఎలా ఉందంటూ లెక్కతీయగా చాలా చోట్ల నిర్దేశిత మార్క్‌కంటే అధికంగా నమోదైనట్లు గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. దీనికి నివారణ చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది. ఆస్పత్రులు పాఠశాలల గోడలను అధిక శబ్దాలను నిరోధించే జిప్సం బోర్డులు ఫైబర్ గ్లాస్ ఇన్సులేషన్లతో తప్పు చేస్తే దాని లోపలికి చేరకుండా ఉంటుంది. ఖచ్చితంగా ఏర్పాటు చేయాలి. గ్రీన్ బెల్ట్‌ను అధికంగా ఏర్పాటు చేయాలి. అధిక శబ్దాలను గ్రహించేందుకు హరిత వాతావరణం తోడ్పడుతుంది. నిర్మాణాలను కట్టడి చేయాలి. ఏవ్యక్తి అయినా 8గంటల పాటు 85 డేస్ మించిన శబ్దం వినకుండా జాగ్రత్తలు పాటించవలసిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవాలి. ●

# షర్మిల పార్టీ తెలంగాణలో హిట్టవుతుందా?



రమాప్రసాద్ ఆదిభట్ల

దివంగత వైఎస్సార్ తనయ షర్మిల తెలంగాణ రాష్ట్రంలో వైఎస్సార్ తెలంగాణ (వైఎస్సార్ టీపీ) పార్టీని స్థాపించేరు. వైఎస్సార్ ఆశయాలను తెలంగాణలో బతికించడమే తన పార్టీ అజెండా అని చెబుతున్నారు. తెలంగాణలో రాజన్న రాజ్యం మళ్లీ తీసుకురావడమే తన లక్ష్యమని నొక్కి వక్కాణిస్తున్నారు. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచే, ప్రస్తుత తెరాసా ప్రభుత్వాన్ని తూర్పారపడుతున్నారు. పేరుపెట్టి ఘాటుగా ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఎండగడుతున్నారు. కెసిఆర్‌ది కుటుంబ పాలనంటూ బాణాలు సంధిస్తున్నారు. నిరుద్యోగులకు సంఘీభావంగా, ప్రతి మంగళవారం షర్మిల దీక్షలు చేస్తున్నారు. పాదయాత్ర చేస్తున్నారు. నిజానికి ఓ కొత్త రాజకీయ పార్టీ విజయవంతం కావాలంటే, అక్కడ రాజకీయ శూన్యత ఉండాలి. మరో పార్టీ అవశ్యకతకు దోహదం చేసే సహజసిద్ధ రాజకీయ స్పేస్ ఉండాలి. ఆ శూన్యతను లేక స్పేస్‌ని భర్తీ చేయగలదనే నమ్మకాన్ని కొత్తగా వచ్చిన పార్టీ కలిగించగలగాలి. అందుకు తగ్గట్టు ఆ పార్టీ విధి విధానాలు ఉండాలి. పార్టీ నిర్మాణం జరగాలి. ముఖ్యంగా సదరు కొత్త పార్టీ వచ్చిన టైమ్ (సమయం), టైమింగ్ ( సందర్భం) పార్టీ విజయానికి సహాయకారి అయ్యేలా అనుకూలంగా ఉండాలి. అన్ని అనుకూలతలు చూసుకునే షర్మిల పార్టీపెట్టేరా? కొత్త పార్టీ ఆవిర్భావానికి అవసరమైన రాజకీయ శూన్యత తెలంగాణలో ఉందా? పార్టీకి అవసరమైన సరకూ సరంజామా అంతా ఏర్పాటు చేసుకునే బరిలో షర్మిల పార్టీ పెట్టేరా? ఇత్యాది అంశాలు పరిశీలిద్దాం. ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలోని తెరాసా తెలంగాణలో చాలా బలంగా ఉంది. కెసిఆర్ నాయకత్వ పటిమతో తనదైన ముద్రతో పాలన కొనసాగిస్తున్నారు. లోపాలు ఏవైనా ఉంటే ఏదోరకంగా ప్రజల హృదయాలను గెలుచుకునే రాజకీయనైపుణ్యం, చతురత కెసిఆర్‌కు ఉంది. ఏ మాత్రం అవకాశం దొరికినా, చొచ్చుకుపోడానికి, కాంగ్రెస్ బిజెపి నేనంటే నేనని పరుగులు పెడుతున్నాయి. ప్రణాళికలు రచించుకుంటున్నాయి. పోటీపడుతున్నాయి. పైగా కాంగ్రెస్ బిజెపిలు రెండూ జాతీయ పార్టీలు. పైగా బిజెపి కేంద్రంలో అధికారంలో కూడాఉంది. ఎంఐఎం తమ ఇలాఖాలోఎప్పుడూ పూర్తిపట్టు ప్రదర్శిస్తోంది. దానికితోడు తెరాసా, ఎంఐఎంల మధ్య రాజకీయ పొత్తు కూడాఉంది. ఎంత కాదన్నా, ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌కు, సపోర్ట్ ఇచ్చిన పార్టీగా బిజెపికి హిస్టరీ ఎంతో కొంత ఉండనే ఉంది. పైగా కాంగ్రెస్‌కు, బిజెపికి మంచి కేడర్, అనుభవం ఉన్న నాయకులుఉన్నారు. అవసరమైన లోపాయికారీ ఒప్పందాలు ఉంటూనే ఉంటాయి. సహజమైన అంతర్గత కలహాలు కాంగ్రెస్‌లో షరామామూలే. ఇదీ తెలంగాణ ప్రస్తుత రాజకీయ ముఖచిత్రం. ఈ నేపథ్యంలో బలమైన ఓ ప్రాంతీయ పార్టీని, రెండు జాతీయపార్టీలను కాదని, మరో కొత్త ప్రాంతీయ పార్టీవైపు ప్రజల ఆసక్తి చూపుతారా? అంటే అవునని సమాధానం ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ఇంతవరకు షర్మిల పార్టీ నిర్మాణం అంత ఫలవంతంగా జరగలేదనే చెప్పాలి. పేరున్న నాయకులు



ఎవరూ షర్మిల పార్టీలో లేరు. వైఎస్సార్ మీద గౌరవం, అభిమానం ఉన్నవారు ఎందరో తెలంగాణలో ఉన్నా, వారు షర్మిల పార్టీలో చేరేందుకు ఆసక్తి చూడడం లేదు. పైగా అవగాహన, అనుభవం, ఇమేజ్ ఉన్న ఇందిరా శోభన్ లాంటి ఒకరిద్దరు షర్మిల పార్టీ లోకి వెళ్లినా, కొద్దికాలంలోనే వారూ షర్మిల పార్టీకి రాజీనామా చేసేరు. వైఎస్సార్ సతీమణి విజయమ్మ ఏర్పాటు చేసిన వైఎస్సార్ సంస్మరణ సభకు, స్వయంగా విజయమ్మ ఆహ్వానించినా, కెవిపి రామచంద్రరావు, ఉండవల్లి అరుణకుమార్, రఘువీరా లాంటి నలుగురైదుగురు తప్ప ఇతర పార్టీల్లో ఉన్న పేరున్న వైఎస్సార్ సన్నిహితులు ఎవరూ హాజరు కాకపోవడం విశేషంగా చెప్పాలి. ఇక షర్మిల తెస్తానంటున్న 'రాజన్న రాజ్యం' రాజన్న రాజ్యం అనేది నిజానికి లాభం చేకూర్చే బ్రాండెడ్‌నేమే. అయితే ఆ బ్రాండ్ ఇమేజ్‌ను జగన్మోహన్‌రెడ్డి తెగువతో ఆంధ్రాలో ఉపయోగించేసుకున్నారు. ఆంధ్రాలో తురుపు కార్డు అయిన వైఎస్సార్ కార్డును, షర్మిల ఓ దశాబ్దం తర్వాత, తెలంగాణలో ఉపయోగిస్తానంటే తెలంగాణ సమాజం ఆదరిస్తుందా? వైఎస్సార్ కార్డును జగన్ వాడిన తీరు, సమయం, సందర్భం, టైమింగు ఫేక్టర్ తదనంతర పరిణామాలు జగన్‌కు బాగా కలిసి వచ్చాయి కూడా. పన్నెండు సంవత్సరాల తర్వాత తెలంగాణలో 'రాజన్న రాజ్యం' అంటున్న షర్మిలకు టైమ్, టైమింగ్ ఫేక్టర్‌లు కలిసి వస్తాయా అనేదీ చెప్పలేం. నిజానికి పార్టీ పెట్టేంత వరకు, తెలంగాణ కోసం షర్మిల ప్రత్యేకంగా మాట్లాడింది ఏమీలేదు. ఉన్నట్టుండి ఇప్పుడు రాజన్న రాజ్యాన్ని తలకెత్తుకుంటే ప్రజలు ఆదరిస్తారా?అన్నది మరో సందేహం. పైగా షర్మిలకున్న ఆంధ్రా ముద్ర ఆమెకి అడ్డంకిగా మారుతుందా? తెలంగాణ సమాజం షర్మిలను తెలంగాణ వ్యక్తిగా పరిగణిస్తుందా? ఆదరిస్తుందా? అనేవి మరికొన్ని ప్రశ్నలు. వైఎస్సార్‌ను తెలంగాణ ద్రోహి అని, అవసరమైన ప్రతిసారీ ఉద్దేశపూర్వకంగా కావాలని ఆడిపోసుకునే ఇతర పార్టీలు ఈ అంశాన్ని తెలంగాణ సెంటిమెంట్‌కు ముడిపెట్టి షర్మిలకు వ్యతిరేకంగా వాడుకోవా? తెలంగాణ హక్కులను కాపాడుకోవడానికి, పక్క రాష్ట్రంతో తలపడవలసిన పరిస్థితులు భవిష్యత్తులో తలెత్తవచ్చు. ఆ సందర్భంలో అన్న జగన్ ఆంధ్రాలో అధికారంలో ఉండగా, తెలంగాణలో చెల్లికి అధికారం అప్పగించడానికి, తెలంగాణ సమాజం సిద్ధపడుతుందా? సందేహమే అంటున్నారు పరిశీలకులు. అంతేకాకుండా తెలంగాణలో వేళ్లలోంచి పాతుకుపోయిన కెసిఆర్‌ను పకడ్బందీ వ్యూహాలతో కట్టడి చేసే సత్తాషర్మిలకు ఉందా? షర్మిల అదృశ్య శక్తుల బాణం అనే అనుమానాలు, అపోహలు కొందరికి ఉన్నాయి కూడా. ఇక జన్మతహ వచ్చిన ఆమె మతం అంశాన్ని భర్త బ్రదర్ అనిల్ మత ప్రచారకులు అనే అంశాన్ని, హిందూ అనుకూల శక్తులు వివాదం చేసి, హిందూ అనుకూల ఓట్లను ఆమెకి దూరం చేసే ఆస్కారమూ ఉంది. ఇదిలా ఉండగా మేం అధికారానికివస్తాం. ముఖ్యమంత్రి అవుతాం అని షర్మిల పదేపదే అంటుండటం, పదవీ కాంక్షే షర్మిలకు ముఖ్యమనే తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి వెళ్లే ప్రమాదమూ లేకపోలేదు. పైగా 'రాజన్నరాజ్యం' అనేఏకైక అజెండాతో యావత్తు తెలంగాణ సమాజాన్ని షర్మిల ఆకట్టుకోగలరా? ఇలా ఎన్నోప్రశ్నలు. ఎన్నెన్నో సందేహాలు. మరెన్నో ఛాలెంజ్‌లు. పైగా తెలంగాణలో పార్టీపెట్టే విషయంలో అన్న జగన్‌తో వచ్చిన అభిప్రాయ బేధాలు ఉండనే ఉన్నాయి. వీటన్నింటినీ షర్మిల సరైన ఎత్తుగడలతో ఎదుర్కొని నిలవగలరా? అధిగమించగలరా? అంతటి రాజకీయ నైపుణ్యం, సమ్మోహన శక్తిసామర్థ్యం, ఓర్పు, నేర్పు షర్మిలకు ఉన్నాయా? వైఎస్సార్ టీపీ పార్టీని విజయ తీరాలకు షర్మిల చేర్చగలరా? ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి. ●

# ఎన్నికల నిర్వహణలో అవకతవకలు
# కౌంటింగ్ వేళ శశిధరూర్ సంచలనం

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో పోలైన ఓట్ల లెక్కింపు ఢిల్లీ ఎఐసిసి కార్యాలయంలో చురుగ్గా జరుగుతోంది. ఈ సమయంలో అధ్యక్ష ఎన్నికల అభ్యర్థి శశిధరూర్ సంచలనం రేపారు. ఇప్పటి వరకూ ఎన్నికల్లో అధిష్టానం పక్షపాతం లేకుండా ఇద్దరు అభ్యర్థుల్ని సమానంగానే చూసిందని, ఎన్నికలు సజావుగానే జరిగాయని చెప్పుకుంటూ వస్తున్న థరూర్, అకస్మాత్తుగా సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి శశి థరూర్ ఎన్నికల ఏజెంట్ సల్మాన్ సోజ్ బుధవారం కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ అథారిటీ చైర్మన్ మధుసూధన్ మిస్త్రీకి లేఖ రాశారు. ఇందులో పలు ఆరోపణలు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో అధ్యక్ష ఎన్నికల నిర్వహణలో చాలా తీవ్రమైన అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. యూపిలో పోలైన ఓట్లు చెల్లనివిగా ప్రకటించాలని ఆయన కోరారు. దీంతో ఈ వ్యవహారం కౌంటింగ్ వేళ కలకలం రేపుతోంది. కౌంటింగ్ ప్రారంభమైన వెంటనే థరూర్ టీమ్ ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు చేసింది. తాము నిరంతరం ఎన్నికల అథారిటీ చైర్మన్ మధుసూదన్ మిస్త్రీ ఆఫీసుతో నిరంతరం టచ్‌లో ఉన్నట్లు తెలిపింది. ఎన్నికల్లో పలు సమస్యలపై ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు వెల్లడించింది.



తాజాగా మిస్త్రీకి రాసిన లేఖలో థరూర్ ఎన్నికల బృందం యుపిలో ఎన్నికల నిర్వహణలో చాలా తీవ్రమైన అవకతవకలను మీ దృష్టికి తీసుకురావాలని భావిస్తున్నట్లు తెలిపింది. యుపిలో జరిగిన ఎన్నికల పోలింగ్‌లో విశ్వసనీయత, సమగ్రత లేదని తెలిపింది. అయితే మల్లికార్జున ఖర్గే, ఆయన మద్దతుదారులు యుపిలో ఎన్నికల అక్రమాలకు పాల్పడిన అంశంపై తమ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని కూడా థరూర్ టీమ్ వెల్లడించింది. ఈ విషయం కూడా ఖర్గేకు తెలియదని, తెలిస్తే ఆయన అనుమతించబోరని కూడా థరూర్ బృందం పేర్కొంది. కాంగ్రెస్‌కు చాలా ముఖ్యమైన ఈ అధ్యక్ష ఎన్నికలను కలుషితం చేసేందుకు ఖర్గే ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరని, కానీ ఆయన అనుచరులు మాత్రం ఇలా చేశారని తెలిపింది.

# బాణాసంచాలపై ఢిల్లీలో నిషేధం
## ఉల్లంఘనులకు జరిమానా, జైలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఢిల్లీప్రభుత్వం దీపావళి సందర్భంగా బాణాసంచా పేలుళ్లపై నిషేధంప్రకటించింది. పర్యావరణ శాఖ మంత్రి గోపాల్‌రాయ్ ఇందుకు సంబంధించి వివరాలను వెల్లడిస్తూ ఆరునెలలపాటు జైలు, 200 జరిమానా కూడా ఉల్లంఘనులకు విధిస్తారని తెలిపారు. బాణాసంచాల ఉత్పత్తి, నిల్వ, విక్రయాలు కూడా ఢిల్లీలో శిక్షార్హమైన నేరంగాపరిగణిస్తామన్నారు. ఐదువేల రూపాయలవరకూ జరిమానా విధించే అవకాశాలునానయి, విచారణజరిగితే పేలుడు సామగ్రి చట్టం సెక్షన్ 9బి ప్రకారం మూడేళ్ల జైలుశిక్షకూడా విదిస్తారని అన్నారు. గత సెప్టెంబరులో ఢిల్లీప్రభుత్వం తయారీపై పూర్తి నిషేధం ప్రకటించింది. అన్ని రకాల దీపావళి సామగ్రిపై జనవరి ఒకటవ తేదీ వరకూ పూర్తిస్థాయిలో నిషేధం ప్రకటించింది. దీపావళి పండుగ క్రాకర్లపై ప్రత్యేక బ్యాన్‌ప్రకటించింది. గడచిన రెండేళ్లుగా ఇది కొనసాగుతూనే ఉంది. పటాకులు కాదు దీపాలు వెలిగించండి అన్న నినాదంతోప్రచారం కల్పిస్తున్నట్లు మంత్రి గోపాల్‌రాయ్ వెల్లడించారు. 21వ తేదీనుంచే ఈప్రచారంజరుగుతుందని, ఢిల్లీప్రభుత్వం ఇందుకు సంబంధించి కానట్‌ప్లేస్‌లోని సెంట్రల్ పార్కులో 51వేల దీపాలు వెలిగించనున్నట్లు తెలిపారు. ఐపిసి ప్రకారం అయితే 200 జరిమానా ఆ3రునెల లజైలు ఉంటుందని, పేలుడుసామగ్రి చట్టంప్రకారం అయితే మూడేళ్ల జైలు ఐదువేలవరకూ జరిమానా కూడా ఉంటుందని హెచ్చరించారు. మొత్తం 408 బృందాలు ఇందుకు సబంధించి తనిఖీలు చేస్తాయన్నారు. ఢిల్లీపోలీసులు 210 బృందాలను ఎసిపిల నేతృత్వంలో ఏర్పాటుచేస్తే రెవెన్యూవిభాగం 165 బృందాలను ఏర్పాటుచేసింది. ఢిల్లీ వాతావరణ కాల్యునివారణకమిటీ 33 టీమ్‌లను ఏర్పాటుచేసింది. ఇప్పటివరకూ ఉత్తర్వులు ఉల్లంఘించిన కేసులు 188 వరకూ వచ్చాయని, 2917 కిలోల బాణాసంచా సామగ్రిని స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. అలాగే వేరువేరు సంఘటనల్లో ఢిల్లీపోలీసులు దీపావళి సామగ్రి కింద 1400 కిలోల సామగ్రిని స్వాధీనంచేసుకుని ఐదుగురిని అరెస్టుచేసారు. వాయవ్య పోలీస్, అగ్నేయపోలీస్, దక్షిణ జిల్లాల్లో మరింత పర్యవేక్షణ చేస్తున్నట్లు మంత్రి గోపాల్‌రాయ్ వివరించారు. కన్హయ్యనగర్‌నుంచి కూడా సమాచారం అందడంతో దాడులునిర్వహించారన్నారు. ఈకేసులో మోహిత్ గుప్తా అనే 22 ఏళ్ల యువయుడిని త్రినగర్‌నుంచి అదుపులోకి తీసుకున్నారు.

## దేశ రక్షణలో దీసా స్థావరం కీలకం: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** భారత్-పాక్ సరిహద్దులకు సమీపంలోని దీసా వద్ద త్వరలో ఏర్పాటుకానున్న వాయుసేన స్థావరం దేశ రక్షణలో కీలకంగా మారుతుందని ప్రధాని మోడీ అన్నారు.



ఆయన బుధవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో డిఫెన్స్ ఎక్స్ పో-2022ను ప్రారంభించారు. భారతీయుల వ్యాపార నైపుణ్యాలపై ప్రపంచవానికి ఉన్న నమ్మకాన్ని ఇది బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. భారత్-ఆఫ్రికా దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా మిషన్ డిఫ్‌స్పేస్ అనే కార్యక్రమాన్ని కూడా ఆయన ప్రారంభించారు. అంతరిక్షానికి సంబంధించిన రక్షణ ఏర్పాట్ల కోసం దీనిని మొదలుపెట్టారు. అంతరిక్ష విభాగంలో మన రక్షణ దళాలకు అవసరాలను తీర్చేందుకు సృజనాత్మక పరిష్కారాలు కనుగొనేందుకు దీనిని ఏర్పాటు చేశారు. బుధవారం అక్టోబరు 19 నుంచి గాంధీనగర్లఓ మొదలైన డిఫెన్స్ ఎక్స్‌పో అక్టోబరు 22వ తేదీ వరకు కొనసాగనుంది. దాదాపు రూ.వెయ్యి కోట్ల ఖర్చుతో ఉత్తర గుజరాత్‌లోని బనాసకంఠ జిల్లాలో దీసా వద్ద వాయుసేన నిర్మిస్తున్న స్థావరానికి ప్రధాని వర్చ్యువల్ విధానంలో భూమిపూజ చేశారు. భారత దళాలు సమాంతరంగా గగనత, సముద్ర ఆపరేషన్లు నిర్వహించేందుకు ఈ స్థావరం అవకాశం కల్పిస్తుంది. విదేశీదాడులకు వేగంగా స్పందించడానికి వీలు కలుగుతుంది. ఈ ప్రాజెక్టు 21 నెలలో పూర్తికానుంది. ఈ కార్యక్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా పాల్గొన్నారు.

## ఆక్రమిత ప్రాంతాల్లో రష్యా సైనికచట్టాల అమలు

**మాస్కో, అక్టోబరు 19:** ఉక్రెయిన్‌నుంచి స్వాదీనంచేసుకున్న ప్రాంతాల్లో రష్యా అధ్యక్షుడు సైనిక శాసనాలను అమలుచేస్తున్నట్లుప్రకటించారు. మాస్కో దండయాత్రలో ఇటీవల స్వాధీనంచేసున్న నాలుగు నగరాల్లో సైనిక చర్యలు అమలవుతాయని ఇవన్నీ కూడా రష్యా పరిధిలోనే ఉంటాయని పుతిన్ ప్రకటించారు.



సైనిక చట్టాల ప్రకారం చేపట్టే చర్యలను ఆయన స్పష్టంచేయకపోయినప్పటికీ గురువారంనుంచి ఈ చట్టాలు ఈప్రాంతాల్లో అమలవుతాయన్నారు. దీన్నిబట్టిచూస్తే ఈప్రాంతాల్లో శాంతిభద్రతల నిర్వహణకు అధికారులకు తగు ప్రతిపాదనలు పంపించేందుకు సంబంధిత ఏజెన్సీలకు మూడు రోజులు గడువు ఇచ్చారు. అలాగే ప్రాదేశిక రక్షణ విభాగాలను కూడా ఈ నాలుగు ఆక్రమిత ప్రాంతాల్లోను ఏర్పాటుచేస్తారు. సురక్షిత భవిష్యత్తు, రష్యా సెక్యూరిటీ భద్రతపై విస్తృత కార్యాచరణ అమలుచేస్తున్నామని, మా ప్రజలను రక్షించుకునే కార్యాచరణ మాకు ముఖ్యమని పుతిన్ పేర్కొన్నారు. భద్రతా మండలిసమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సైనిక శిక్షణ కేంద్రాల్లో ఉన్న వారంతా ఇపుడు తమకు రష్యా మద్దతు ఉందన్న భావనతో కొనసాగాలని సూచించారు. రష్యా పార్లమెంటు ఎగువసభ పుతిన్ నిర్ణయాన్ని వెంటనే ఆమోదించింది. డోనెట్స్క్, ఖెర్సన్, లుహాన్స్క్, ఝపోరిఝజియా ప్రాంతాల్లో ఈ సైనిక చట్టాలు అమలవుతాయి. ముసాయిదా చట్టం ప్రకారంచూస్తే ప్రయాణాలు, జనసమూహాలుపై ఆంక్షలు ఎక్కువ ఉంటాయి. శాంతిభద్రతల అధికారులకు సెన్సారింగ్ అధికారాలు ఎక్కువ ఉంటాయి.
పుతిన్ ఇందుకు సంబంధించి రష్యా పరిధిలో ఉన్న ఈ ప్రాంతాలకు ప్రత్యేక అధికారాలు ఇచ్చినట్లు కూడా ఎక్కడా చెప్పలేదు. ఈ ఆంక్షలుసైనికచట్టాలతో రష్యా ప్రజల్లో కూడా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇపుడు ఆక్రమిత ప్రాంతాల్లో విధించే చర్యలు ఇకపై రష్యాలో ఉండవన్న గ్యారంటీలేదని ప్రజల్లో వినిపిస్తోంది.

# నరమాంసం తిని 73 రోజులు బతికిన విమాన ప్రయాణికులు
### 50 ఏళ్లనాటి ఉరుగ్వే విమాన ప్రమాదంలో బతికి బైటపడిన తీరు


**మాంటేవిడో(ఉరుగ్వే), అక్టోబరు 19:** ఆండీస్‌పర్వతశ్రేణుల్లో కూలిపోయిన ఆండీస్ విమాన ప్రమాదంలో బతికి బయటపడిన ప్రయాణీకులు తాము నరమాంసం తిని కాలం వెళ్లబుచ్చామని పేర్కొనడం గగుర్పాటుకు గురిచేసింది. 1972 అక్టోబరు 13న జరిగిన ఈ విమానప్రమాదం జరిగి 50 ఏళ్లపూర్తయిన సందర్భంగా ఆఘటనలో ప్రాణాలతో బయటపడిన 16 మంది ఇటీవల కలుసుకన్నారు. విమానప్రమాదంజరిగిన తర్వాత 72 రోజులపాటు బాధితులుఅక్కడే చిక్కుకుపోయిన వీళ్ల నిజంగామృత్యుంజయులే. తమ ప్రాణాలను నిలుపుకోడానికి నరమాంసం తిన్నామని ఆనాటిఘటనను గుర్తుచేసుకున్నారు.



నరమాంసబక్షణకు తాము విచారించలేదన్నారు. 1972 అక్టోబరు 13న ఉరుగ్వే ఎయిర్‌ఫోర్స్‌కి చెందిన ప్రత్యేక విమానం 571లో రగ్బీ ఆటగాళ్లు, వారి కుటుంబసభ్యులు, స్నేహితులు చిలీకి వెళుతుండగాప్రతికూల వాతావరణం వల్ల ఆండీస్‌పర్వతశ్రేణుల్లో కూలిపోయింది. ఈప్రమాదంజరిగిన వెంటనే 29 మందిప్రనాణాలు కోల్పోయారు. ఘటన రిగిన మూడు వారాల తర్వాత మంచుచరియలు విరిగిపడి గాయాలతో ఊపిరాడక మరో 13 మంది చనిపోయారు. చకానీ మరో 16 మందిమాత్రంమృత్యువుజయించారు. 72 రోజులతర్వాత 1972 డిసెంబరు 23న రక్షణ సిబ్బంది అక్కడకు చేరుకుని ఆ ప్రాంతంనుంచి వీరిని తరలించారు. ఆసమయంలో వీరంతా చనిపోయిన వ్యక్తుల మృతదేహాలనుంచి మాంసం తీసుకుని భుజించినట్లు ఇండిపెడండెంటఫత్రిక కథనం వెలుగులోకి వచ్చింది. నిజానికి నరమాంసాన్ని తినాలనే ఆలోచనే భయంకరమైనదని, అసహ్యకరమైనదని, ప్రమాదంనుంచి బయటపడిన 70 ఏళ్ల రామన్ సబెల్లా అనే బాధితుడు వెల్లడించాడు. నోటిలో పెట్టడం కష్టంగా ఉండేది. కానీ మేం అలవాటుచేసుకున్నామని చెప్పాడు. ఆ విమానంలోప్రయాణించిన రాబర్టో కెనెస్సా అనే వైద్యవిద్యార్థిమనం బతకాలంటేమృతదేహాలను తినాలని సూచించడంతో ఇలాచేసామని చెప్పారు. గాజుముక్కను ఉపయోగించి తమ స్నేహితుల మృతదేహాలను కోసిన మొదటి వ్యక్తి అతడేనని అన్నాడు. ఒకరకంగాచెప్పాలంటే మాస్నేహితులు ప్రపంచంలోని మొదటి అవయవదాతల్లో ఒకరని, వారుచనిపోయి మాకు ఆహారంగా సాయపడ్డారని, మమ్మల్ని సజీవంగా ఉంచారని పేర్కొనడం మరింత వింతగొలిపే అంశం.

## స్వీడన్ కొత్త కేబినెట్‌లో అతి పిన్నవయసు మంత్రి

**స్టాక్‌హోమ్,అక్టోబరు 19:** అతిపిన్నవయసులోనే ఆదేశానికి ఒక యువతి మంత్రి అయింది. స్వీడన్‌లో కొలువు తీరిన కొత్తప్రభుత్వంలో రొమినా పూర్మోఖ్తారీ అనే 26 ఏళ్ల యువతి పర్యావరణశాఖమంత్రిగా నియమితులయ్యారు. కొత్త ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ రోమినాను పర్యావరణశాఖకు మంత్రిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. రోమినా పర్యావరణ కార్యకర్త. అదే ఆమెకు పదవిని తెచ్చిపెట్టింది. ఆమె ఇప్పటి వరకూ లిబరల్‌పార్టీ యువజన విభాగానికి అధిపతిగా ఉన్నారు. రాజకీయాల్లో చాలా చురుకుగా ఉన్నారు. ఇంకో ఆసక్తికరమైన విశేషం ఏమిటంటే ప్రస్తుతప్రధాని క్రిస్టర్సన్‌పై ఎన్నో విమర్శలు చేసారు. సోషల్‌మీడియాలో బహిరంగంగానే విమర్శించేది. అయితే రోమినా పార్టీ క్రిస్టర్సన్ పార్టీతోపొత్తుపెట్టుకున్నప్పటినుంచి రోమినా ఆతనికి మద్దతుదారుగా మారింది. స్టాక్‌హోం శివార్లలో ఇరానియన్ సంతతికిచెందిన కుటుంబంలో పుట్టింది. చిన్నప్పటినుంచే చదువుల్లో ఆటపాటల్లోముందుండేది. పర్యావరణరక్షణ కోసం నడుం బిగించింది. తన పట్టుదలతో పర్యావరణం కోసం లక్షలాదిమంది యువతతో ఉద్యమాన్ని ప్రారంభించింది. పర్యావరణ నష్టాలపై ప్రమాదాలపై పెద్ద ఎత్తున చర్చ రేకెత్తించింది. అనతికాలంలోనే టీనేజ్‌పర్యావరణ వేత్తగా రోమినా గుర్తింపు తెచ్చుకున్నారు. స్వీడన్‌లో సోమవారమే కొత్తపార్టీ ప్రభుత్వం ఏర్పడింది. రైట్‌వింగ్‌పార్టీ, ఇమ్మిగ్రేషన్ వ్యతిరేక పార్టీ డెమొక్రాట్‌లమధ్య ఒప్పందం కుదిరింది.



దాంతో ఈ ఎన్నికల్లో డెమొక్రటిక్‌పార్టీఆఫ్ స్వీడన్‌భారీ విజయం సాధించి రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. క్రిస్టర్‌సన్‌ప్రధానిగా ఎన్నికయ్యారు. వెనువెంటనే మంత్రివర్గం కూడా ఏర్పాటుచేసారు.

### స్వరం మార్చిన బ్రిటన్ హోంశాఖ మంత్రి బ్రేవర్మన్
## భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు బ్రిటన్ ఆత్రుతతో ఉందంటూ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఇటీవల భారత్‌ను కించపరిచేలా మాట్లాడిన బ్రిటన్ హోంశాఖ మంత్రి సుయేలా బ్రేవర్మన్ స్వరం మార్చారు. గతంలో తాను చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చుకొనే యత్నం చేశారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకొనేందుకు బ్రిటన్ ఆతృతతో ఉందని పేర్కొన్నారు. యూకెలోని ఇండియా గ్లోబల్ ఫోరం నిర్వహించిన దీపావళి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను హోంశాఖ మంత్రిగా రెండు దేశాల మధ్య భద్రతా పరమైన సహకారానికి విలువ ఇస్తానని తెలిపారు. ఇరు దేశాల్లో దేశీయంగా ఇది కీలకమైన అంశం. అంతేకాదు అంతర్జాతీయంగా ఇండో పసిఫిక్‌లో చాలా ముఖ్యమైందని వెల్లడించారు. బ్రెగ్జిట్ అంటే వీసాలు, వాణిజ్యం విషయంలో యూరోసెంట్రిక్ ఆలోచనా విధానంలో ఉండటం కాదని పేర్కొన్నారు. తాను బ్రిటిష్ ఇండియన్ వర్గానికి చెందినందుకు గర్వపడుతున్నాని చెప్పారు. భారతీయసంతతి వారు బ్రిటన్‌కు చేసిన కృషిని కొనియాడారు. బ్రిటన్ గ్రామాలు, పట్టణాలు, నగరాలు భారతీయుల వలసలతో సుసంపన్నమయ్యాయని పొగడ్తలతో ముంచెత్తారు. ఆర్థికంగా ఇరుదేశాలు కలిసి పనిచేయాల్సిన ఆవశ్యకత ఉండటంతో వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి ఆతృతతో ఉన్నట్లు చెప్పుకొచ్చారు.



దీపావళి కార్యక్రమంలో బ్రేర్మన్ పూర్తిగా సంప్రదాయ కట్టుబొట్టుతో హాజర య్యారు. భారత్ నా హృదయంలో ఉంది. నా ఆత్మలో ఉంది. నా రక్తంలో ఉంది. నా తండ్రి మూలాలు అక్కడే ఉన్న గోవాలో ఉన్నాయి. నా తల్లి మూలాలు మద్రాస్‌లో ఉన్నాయి అని ఆమె వ్యాఖ్యానించారు.

# అన్నాడిఎంకెలో డిప్యూటీ చిచ్చు



**చెన్నై, అక్టోబరు 19:** తమిళనాడు అసెంబ్లీ వద్ద బుధవారం ఉదయం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతిపక్ష నేత ఎడప్పాడి కె పళనిస్వామి (ఇపిఎస్), అన్నాడిఎంకెలో ఆయన అనుకూల వర్గీయులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వాళ్లను రాజారత్నం మైదానంలో నిర్బంధించారు. నల్ల చొక్కాలతో అసెంబ్లీ ఎదుట నిరహార దీక్షకు ఆయన సిద్ధపడిన క్రమంలోనే ఈ పరిణామం చోటు చేసుకుంది. అన్నాడిఎంకె వర్గపోరులో డిప్యూటీ చిచ్చు రాజుకుంది. అన్నాడిఎంకెలోని ఒక వర్గ నేత అయిన పళనిస్వామి, పార్టీ తరపున డిప్యూటీ నేతగా తాజాగా ఆర్బీ ఉదయకుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ క్రమంలో ఓ పన్నీర్ సెల్వం (ఒపిఎస్)ను డిప్యూటీ లీడర్‌గా తొలగించాలని, అసెంబ్లీలో ఓపిఎస్ సీటును తన పక్క నుంచి వేరే చోటుకి మార్చాలని స్పీకర్‌కు లేఖలు రాశాలు పళనిస్వామి. అయినా చర్యలు లేకపోవడంతో స్పీకర్ చర్యను నిరసిస్తూ పళనిస్వామి నిరహార దీక్షకు దిగారు. దీంతో ఇపిఎస్ వర్గీయుల నినాదాల హోరుతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తతకు తెరలేపింది. ఈ క్రమంలోనే శాంతి భద్రతల పరిరక్షణకు పళనిని, ఆయన వర్గీయులను పోలీసులు అదుపులోకి ప్రత్యేక వాహనంలో తీసుకున్నారు. పళనిస్వామి వర్గంలోని ఉదయ్‌కుమార్‌ను తాజాగా అన్నా డిఎంకె ఉప నేతగా కార్యవర్గం ఎన్నుకుంది. మరోవైపు అసెంబ్లీలో తన పక్కన సీటులో పన్నీర్ సెల్వంను కూర్చోనివొద్దంటూ స్పీకర్‌కు లేఖలు రాశారు పళనిస్వామి. ఈ విషయమై అసెంబ్లీలో వాగ్వాదం చెలరేగగా, మార్షల్స్ సాయంతో ఇపిఎస్‌ను ఆయన ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి స్పీకర్ బయటకు పంపించేశారు. ఇక సీటింగ్ విషయమై తన దృష్టికి ఎవరూ తీసుకురాలేదని, ఆ అంశాన్ని పరిశీలిస్తామని స్పీకర్ చెబుతున్నారు. అయితే పళనిస్వామి మాత్రం అధికార పార్టీ ఆదేశాలతోనే పన్నీర్ సెల్వం వర్గానికి స్పీకర్ అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందని ఆరోపిస్తున్నారు.

# 63.10 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా కేసులు
## 65.74 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, అక్టోబరు 19:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు మళ్లీపెరుగుతూ వస్తున్నాయి. బుధవారం నాటికి 63.10కోట్లమందికిపైగా బాధితులున్నట్లు తేలింది. వారిలో చికిత్స పొందుతూ 65.74 లక్షల మంది చనిపోయారు. మరో 38,563 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.01 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.21కోట్లకు పైగా కేసులు వచ్చాయి. 1931 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 22.44 కోట్లవరకూ ఉంటే మరో 57.03 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.73 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 15.47 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 11.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.11 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.22 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.84 లక్షలమంది చని పోయారు. రికవరీలు 18.61 లక్షలవరకూ ఉంటే మరో 45.73 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.43 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.31 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.26 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 3.59 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడు తున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికిపైగా కరోనాసోకి 2,57,749 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 4,04,963 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,355 మంది చనిపోయారు. రికవరీలు 1.23కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,80,536 మంది వైరస్‌తో సతమతం అవుతున్నారు.

## విమానం బిజినెస్ క్లాస్‌లో పాము

**వాషింగ్టన్, అక్టోబరు 19:** ఇంకొద్దిసేపట్లో విమానం ఎయిర్‌పోర్టులో దిగబోతోంది, ప్రయాణికులను త్వరగా సీట్ బెల్ట్ పెట్టుకోమని సిబ్బంది హెచ్చరిస్తున్నారు. ఓ వైపు ఈ హడావుడి కొనసాగుతుండగా, బిజినెస్ క్లాస్‌లో కలకలం రేగింది. అందులో కూర్చున్న ప్రయాణికులు భయంతో కేకలు వేస్తున్నారు. ఏం జరిగిందని సిబ్బంది వెళ్లి చూడగా, అక్కడ పాము కనిపించిందని చెప్పారు. దీంతో విమానం అంతటా భయాందోళన నెలకొంది. అమెరికాలోని యునైటెడ్ ఎయిర్‌లైన్స్ కంపెనీ విమానంలో చోటు చేసుకుందీ ఘటన. అయితే విమానం ల్యాండ్ అయ్యాక తమ సిబ్బంది వెళ్లి పామును పట్టుకున్నారని, ఆ తర్వాతే ప్రయాణికులను కిందకి దించామని, అందరూ క్షేమంగా ఉన్నారని ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. అనంతరం విమానంలో క్షుణ్ణంగా తనిఖీ చేశామని అధికారులు వెల్లడించారు. యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం ఫ్లోరిడా రాష్ట్రంలోని తంపా నగరం నుంచి న్యూజెర్సీకి బయలుదేరింది. బిజినెస్ క్లాస్‌లో కూర్చున్న ఓ ప్రయాణికుడికి చిన్న పాము కనిపించడంతో భయంతో కేకలు వేశాడు. దీంతో విమానంలో గందరగోళం నెలకొంది. దీనిపై ఎయిర్‌పోర్టు అధికారులకు సమాచారమిచ్చిన పైలట్, విమానాన్ని జాగ్రత్తగా ల్యాండ్ చేశారు. ఇక అప్పటికే ఎయిర్‌పోర్టులో సిద్ధంగా ఉన్న జూ సిబ్బంది విమానంలోకి వెళ్లి పామును పట్టుకున్నారు.

# పరిస్థితులు డిమాండ్‌చేస్తే నితీష్‌కుమార్ బిజెపితో మళ్లీ టైఅప్
## వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ అంచనా



**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌పై సంచలన వ్యాఖ్యలుచేసారు. బిజెపితో నితీష్ ఇప్పటికీ టచ్‌లోనే ఉన్నారని, పరిస్థితులు డిమాండ్‌చేస్తే మళ్లీ బిజెపితో టైఅప్ పెట్టుకోవచ్చని వెల్లడించారు. అయితే కిశోర్ వ్యాఖ్యలను జెడియు మాత్రం ఖండించింది. నేతల్లో సందేహాలు రేకెత్తించేందుకే ప్రశాంత్‌కిశోర్ మైండ్‌గేమ్‌ప్రారంభించారని ఆరోపించారు. బీహార్‌లో కిశోర్ పాదయాత్రనునిర్వహిస్తునన సంగతి తెలిసిందే. క్రియాశీల రాజకీయాల్లో పాల్గొనేందుకు ప్రశాంత్‌కిశోర్ బీహార్‌మొత్తం పాదయాత్ర నిర్వహిస్తున్నారు. నితీష్‌కుమార్ ఇప్పటికీ బిజెపితో సమాచార వ్యవస్థ నడుపుతూనే ఉన్నారని, జెడియు ఎంపి రాజ్యసభ డిప్యూటి ఛైర్‌పర్సన్ హరివంశ్‌తో కీలక టచ్‌లో ఉన్నారని ఆయన అన్నారు. అయితే జెడియు నేతలు మాత్రం నితీష్ ఇకపై ఎన్నటికీ బిజెపితో చేతులు కలపరని స్పష్టంచేసారు. బిజెపికి వ్యతిరేకంగా నితీష్‌కుమార్ ఒక జాతీయ కూటమిని నిర్మిస్తున్నారన్న అపోహల్లో ప్రజలున్నారని అయితే వాస్తవానికి బీహార్‌సిఎం ఇప్పటికీ బిజెపితో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారని అన్నారు. తమ ముఖ్యమంత్రి ఇప్పటికే స్పష్టంగాచెప్పారని, మరోసారి బిజెపితో చేతులు కలిపేదిలేనేలేదని తెగేసి చెప్పారని జెడియు ప్రతినిధి కెసి త్యాగి అన్నారు. నితీస్‌కుమార్‌క్రియాశీలరాజకీయాల్లో 50 ఏళ్లుగా ఉన్నారని, ప్రశాంత్‌కిషోర్ కేవలం ఆరునెలలు క్రితమే రాజకీయాల్లోకి వచ్చారని ఆయన ఇలాంటి తప్పుదోవ పట్టించేప్రకటనలు, వ్యాఖ్యలుచేయడం కేవలం నేతల్లో అపోహలు సృష్టించడానికేనని అన్నారు. అక్టోబరు 2వ తేదీనుంచి కిశోర్ రాష్ట్రంలో పాదయాత్రను ప్రారంభించారు. పశ్చిమచంపారన్‌లో ఉన్న గాంధీ ఆశ్రమ్‌నుంచి ఆయన యాత్రనుప్రారంభించారు. వచ్చే 12 పదిహేనుమాసాల్లో బీహార్‌మొత్తం పాదయాత్రతో చుట్టివస్తానని ఆయన చెప్పారు.

## అధ్యక్షునికి సంపూర్ణసహకారం అందిస్తా: ఖర్గే ప్రత్యర్థి శశిథరూర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లిఖార్జున్‌ఖర్గేను అభినందించిన ప్రత్యర్థి ప్రస్తుత ఎంపి శశిథరూర్ కాంగ్రెస్ ఫార్టీ సంస్థాగత పునరుద్ధరణ నేటినుంచే ప్రారంభం అయిందన ఇభావిస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్త పార్టీ అధ్యక్షుడు అందరికంటే సీనియర్, ఎంతో అనుభవజ్ఞులని, నాయకత్వ లక్షణాలు పుష్కలంగ ఆఉన్నాయని, అపారమైన అనుభవశాలి అని పేర్కొన్నారు. ఖర్గే నాయకత్వంలో మేం అంతా కూడా సమిష్టిగా పనిచేసి పార్టీని కొత్తశిఖరాలకు చేరుస్తామని అన్నారు. సుదీర్ఘకాలంపాటు పార్టీ అధ్యక్షురాలిగాపనిచేసిన సోనియా గాంధీకి కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఖర్గేను అభినందించడంతోపాటు ప్రియాంక గాంధీ, రాహుల్‌గాంధీలకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెల్లడయిన వెంటనే థరూర్ ఖర్గే నివాసానికి వెళ్లి ఆయన్ను అభినందించారు. అంతేకాకుండా పార్టీపరంగా అధ్యక్షునికి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ఎన్నికలప్రచారంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చితనకు తోడుగా నిలిచి ప్రచారంచేసిన తన టీమ్ సభ్యులందరికీ థరూర్‌పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. దుస్సాధ్యమైన అంశాలు ఎదురయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో తనకోసం ప్రచారంలో ముందుండి నడిచారని థరూర్ వారిని అభినందించారు.

## యుపిలో నిర్భయ తరహా ఘటన

**లక్నో, అక్టోబరు 19:** ఉత్తరప్రదేశ్‌లో నిర్భయ తరహా సామూహిక అత్యాచారం జరిగింది. 38యేళ్ల మహిళపై ఘజియాబాద్‌లో సామూహిక అత్యాచారం కలకలం రేపింది. ఈ ఘటనలో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఢిల్లీ మహిళా కమిషన్ ఘజియాబాద్ పోలీసులకు నోటీసులు జారీచేసింది. ఎఫ్‌ఐఆర్ కాపీతో పాటు అరెస్టు చేసిన నిందితుల వివరాలను ఈ నెల 21లోగా సమర్పించాలని ఆదేశించింది. మహిళను కిడ్నాప్ చేసిన నిందితులు రెండు రోజులుగా గ్యాంగ్ రేప్ చేసినట్లు, రక్తపు మడుగులో మహిళ దొరికినట్లు ఢిల్లీ మహిళా కమిషన్ తెలిపింది. ప్రైవేట్ పార్టలలో రాడ్డులతో గాయపర్చారని కమిషన్ పేర్కొంది. పరిచయస్తులే మహిళను రేప్ చేసినట్లు, నిందితులలో ఇద్దరితో మహిళకు భూతగదాలు ఉన్నాయని ఘజియాబాద్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నిపున్ అగర్వాల్ తెలిపారు. ఢిల్లీకి చెందిన బాధితురాలు నంద్ గ్రామ్‌లో ఉంటున్న తన సోదరుని దగ్గరికి వచ్చినట్లు ఆయన తెలిపారు. నంద్ గ్రామ్ ఆశ్రమం వద్ద మహిళ పడి ఉన్నట్లు సమాచారం రావడంతో హాస్పిటల్‌లో చేర్చినట్లు ఎస్పీ తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1940, నలుగురు మృతి
### దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,34,376

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1940 కేసులు నమోదయ్యాయి. నలుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,34,376కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,79,485 మంది కోలుకోగా 25,968మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,923కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,28,258కి చేరగా,79,77,096మంది వరకు కోలుకున్నారు.1,48,374మంది ప్రాణాలు కోల్పోయారు.

# టిఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు



## డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

**హైదరాబాద్ (సికింద్రాబాద్), అక్టోబరు 19 ప్రభాతవార్త:** తన బొందిలో ప్రాణం ఉన్నంత వరకు టీఆర్ఎస్ వీడే ప్రసక్తే లేదని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ తెలిపారు. రెండు, మూడు రోజులుగా పార్టీ విడుతున్నారని, బీజేపీలోకి వెళుతున్నారని జరుగుతున్న ప్రచారానికి తెరదించారు. ఊపిరి ఉన్నంత వరకు కేసీఆర్ కుటుంబంతోనే ఉంటానని స్పష్టం చేశారు. సీతాఫల్‌మండిలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన తెలంగాణ ఉద్యమం నుంచి ఇప్పటి వరకు నికార్సయిన గులాబిదళానికి చెందిన వాడి నేనని, ఇక ముందుకూడా గులాబిదళంతోనే అంటిపెట్టుకొని ఉంటానన్నారు. ప్రజలు నన్ను టీఆర్ఎస్ వ్యక్తిగా గుర్తించే గతంలో జరిగిన మున్సిపల్ ఎని కల్లో ఇద్దరు కార్పొరేటర్‌లలో నేను మొదటి వాడినని, అటు తరువాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్‌లో టీఆర్ఎస్ గెలుపొందిన సీటు తనదేనని, అదికూడా సికింద్రాబాద్ ప్రజలు గెలిపించారని చెప్పారు. ఇంటి గుర్తింపునిచ్చిన తల్లిలాంటి టీఆర్ఎస్ పార్టీని, తనను ఈ స్థానంలో నిలిపిన సికింద్రాబాద్ ప్రజలను వీడి పోలేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంతో తనకు ఎంతో అనుబంధఉందని, మంత్రి కేటీఆర్ తనను చిచా(బాబాయ్) అని పిలుస్తారని పద్మారావు గౌడ్ భావోద్వేగంతో చెప్పారు. పార్టీ పట్ల, నేతల పట్ల తనకు ఎలాంటి అసంతృప్తి లేదని అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. ప్రజలు కూడా ఇలాంటి పుకార్లను నమ్మవద్దని, సికింద్రాబాద్ ప్రజలు తన కుటుంబ సభ్యులని, వారిని వదిలి ఎక్కడికి వెళ్ళేది లేదని తెగేసి చెప్పారు. ఈ సమావేశంలో కార్పొరేటర్‌లు, నేతలు కిషోర్‌గౌడ్, రామేశ్వర్‌గౌడ్, త్రినేత్ర గౌడ్‌లు పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు పెంపు

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణలోని సంక్షేమ విద్యార్థులు ఉపకార వేతనాలకై చేసుకునే దరఖాస్తు గడువు తేదీని పొడిగిస్తూ సాంఘిక సంక్షేమ శాఖ నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి బుధవారం ఉత్తర్వులు విడుదల చేసింది. రాష్ట్రంలోని సాంఘిక, గిరిజన, వెనుకబడిన, మైనార్టీ, వికలాంగ సంక్షేమంతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల కోసం కొత్తగాను, అలాగే రెన్యువల్ చేసుకునేందుకు టిఎస్ ఇ పాస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకునే గడువు ఈ నెల 16వ తేదీతో ముగిసింది. దీన్ని జనవరి 31వ తేదీ వరకూ గడువును పొడిగించింది. ప్రస్తుత 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు అర్హత కలిగిన 5,51,263 మందికిగాను ఇప్పటి వరకూ 13,033మంది, రెన్యువల్ నిమిత్తం 7,16,257మందికిగాను 2,69,783 మంది మాత్రమే నమోదు చేసుకున్నారని, మిగిలిన వారికి కూడా అవకాశం కల్పించేందుకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

# సిఎండికి కెటిపిపి నిర్వాసితుల నుంచి నిరసన సెగ

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ జెన్‌కో, ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావుకు కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్ (కెటిపిపి) చెందిన నిర్వాసితుల నుండి నిరసన సెగ తగిలింది. భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూరులో దుబ్బపల్లి నిర్వాసితులు బుధవారం సిఎండిని అడ్డుకున్నారు. కెటిపిపికి సంబంధించి దుబ్బపల్లి గ్రామాన్ని మరో చోటుకు తరలిస్తామని హామీ ఇచ్చినా దాన్ని ఇప్పటి వరకూ ఎందుకు నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన్ను నిలదీశారు. గత పదేళ్లగా తాము బూడిదలో బతుకులు వెళ్లదీస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా పచ్చగా ఉండే పంటలు నాశనమవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకానొక సమయంలో గ్రామస్తులు వేసిన ప్రశ్నలకు సిఎండి ఉక్కిరిబిక్కిరి అయ్యారు. దీంతో కెటిపిపికి చెందిన అధికారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి వారు చేరుకుని నిరసన వ్యక్తం చేస్తున్న వారికి నచ్చచెప్పి శాంతింప చేశారు. రెండు నెలల్లో గ్రామాన్ని ఖాళీ చేయిస్తామని ప్రభాకర్‌రావు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కాగా గ్రామం తరలింపులో అలసత్వం వహించడం వల్లే పరిస్థితి ఇంత వరకూ వచ్చిందని కెటిపిపి ఈపై సిఎండి ఆగ్రహం వ్యక్తం చేశారు. వీలైనంత త్వరితగతిన దుబ్బపల్లి గ్రామాన్ని ఖాళీ చేయించి మరో చోటుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# ఆర్టీసీ మజ్దూర్ చీలిక వర్గ గుర్తింపుపై హైకోర్టు స్టేటస్ కో

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ఆర్టీసీ)లోని ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ చీలిక వర్గం గుర్తింపు విషయంలో హైకోర్టు స్టేటస్‌కో విధించింది. తెలంగాణ ఆర్టీసీ మజ్దూర్ యూనియన్‌లో థామస్‌రెడ్డి నేతృత్వంలోని చీలిక వర్గాన్ని అధికారిక యూనియన్‌గా ప్రభుత్వం గుర్తింపు నిస్తూ నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణ కార్మికశాఖ ఈ నెల 4వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ తెలంగాణ మజ్దూర్ యూనియన్ నేతలు రామచంద్రారెడ్డి, అశ్వద్ధామరెడ్డి తదితరులు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ బీ విజయసేన్‌రెడ్డి ధర్మాసనం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై స్టేటస్‌కో విధిస్తూ నిర్ణయాన్ని వెలువరించింది. తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతివాదులకు నోటీసులు ఇస్తూ దీనిపై విచారణను హైకోర్టు ధర్మాసనం నవంబరు నెల 1వ తేదీకి వాయిదా వేసింది.

# ఎయిర్‌పోర్టులో మహిళ నుంచి బంగారం స్వాధీనం

**శంషాబాద్ అక్టోబర్19,ప్రభాతవార్త :** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఓ మహిళ వద్ద ఉన్న అరకేజీ బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన బుధవారం జరిగింది. దూబాయ్ నుండి హైదరాబాద్ వచ్చిన ప్రయాణికురాలును కస్టమ్స్ అధికారులు తనిఖీ చేయగా 500గ్రాముల అక్రమ బంగారం లభించింది. దీనితో ఆమెను అదుపులోకి తీసుకొని అధికారులు విచారణ జరుపుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఈ బంగారం విలువ 25 లక్షల 76 వేల రూపాయలు ఉంటుందని అధికారులు తెలిపారు.

# అనుమానాస్పద యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**శంషాబాద్ అక్టోబరు19,ప్రభాతవార్త :** రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ పరిధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ యువకుడిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. బుధవారం ఓ యువకుడు ఎయిర్ పోర్టులో అనుమానాస్పదంగాతిరుగుతున్న విషయాన్ని గమనించి అతడిని ప్రశ్నించారు. భద్రతా సిబ్బందికి సరైన సమాధానం ఇవ్వకుండా పొంతనలేని సమాధానం చెబుతూ ఉండడంతో వారు అతన్ని అదుపులోకి తీసుకొని శంషాబాద్ ఆర్‌జిఐఏ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# మల్లికార్జునఖర్గే విజయంపై రేవంత్ హర్షం

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ఏఐసిసి అధ్యక్ష ఎన్నికల్లో మల్లిఖార్జున ఖర్గే విజయం సాధించడం పట్ల టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేశంలో అంత్యంత ప్రజాస్వామికంగా జిరిగిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో మల్లిఖార్జున ఖర్గే విజయం సాధించారని, ఖర్గే నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందన్నారు. ఖర్గే విజయం సాధించడంపై మాజీ ఎంపి మల్లు రవి సైతం హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క సైతం హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని సాంస్థాగతంగా మరింత శక్తివంతం అవుతుందని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ అన్నారు.

# పసిబిడ్డపై అత్యాచారం క్షమించరాని నేరం

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** నగరంలో ఒక పాఠశాలలో పసిబిడ్డపై అత్యాచారం క్షమించరానినేరం అని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. ఫీజుల వసూళ్లకు జలగల్లా పీక్కుతినే ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలు, పిల్లల భద్రతను మాత్రం గాలికి వదిలేస్తున్నాయన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బంజారాహిల్స్ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** నగరంలో బంజారాహిల్స్ సంఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి అన్నారు. చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. నిందితులను నిర్భయ చట్టం కింద ఖచ్చితంగా శిక్ష వేయాలని, ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా ఈ కేసుని తొందరగా పూర్తిచేయాలన్నారు.

# కెసిఆర్ తర్వాత కెటిఆరే ముఖ్యమంత్రి

## బిజెపి ఎన్ని కుట్రలు చేసినా మునుగోడులో గెలిచేది టిఆరెస్సే

## నేతలందరూ యాత్రలో ఉంటే క్యాడర్ అమ్ముడుపోతుంది: మంత్రి శ్రీనివాస్‌గౌడ్



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ,అక్టోబర్19:** ముఖ్యమంత్రి కెసిఆర్ తర్వాత ఎన్నేళ్లకైనా రాష్ట్రానికి కెటిఆరే సిఎం అవుతారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. టిఆర్ఎస్‌లో కెసిఆర్ తర్వాత సిఎం అయ్యేది కెటిఆరేనని, ఈ విషయాన్ని పార్టీలో ఎవరిని అడిగినా చెబుతారన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత సిఎం కెసిఆర్ బిజెపిని ఎదుర్కొనేందుకు జాతీయ రాజకీయాల్లోకి వెళ్తారని చెప్పారు. కెసిఆర్ అనుకున్న స్థానంలోకి వెళితే ఆ తర్వాత కెటిఆరే సిఎం అవుతారని స్పష్టం చేశారు. టిఆర్ఎస్‌ఎల్పీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే కె.మహేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ వి.గంగాధర్‌గౌడ్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణకు కాబోయే ముఖ్యమంత్రి కేటిఆరే, అయన సిఎం అయ్యేందుకు అన్ని అర్హతలున్నాయని చెప్పారు. వందకు వంద శాతం రాష్ట్రానికి తర్వాత సిఎం కెటిఆరే అని, అదే విషయాన్ని తాను చందూరులో చెప్పానన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి నేతలు మాట్లాడుతున్న తీరు సరిగ్గా లేదని, ప్రజలకు మాయ మాటలు చెబుతూ అబద్ధపు హామీలు ఇస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల కమిషన్, కేంద్రం తమ చేతుల్లో ఉందని బిజెపి నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కారును పోలిన గుర్తులు వద్దంటున్నా... అవే కేటాయించేలా చేసి బిజెపి తొలి కుట్రకు తెరలేపిందన్నారు. మునుగోడులో బిజెపి ఎన్ని కుట్రలు చేసినా... గెలిచేది టిఆర్ఎస్సే అన్నారు. అంబానీ, ఆదానీల డబ్బులతో బిజెపి గెలుద్దామనుకుంటోందని, ఉప ఎన్నిక ఎందుకు తెచ్చారనే దానిపై బిజెపి నేతలు సరైన కారణం చెప్పలేక పోతున్నారన్నారు. మునుగోడు ప్రజలు బీజెపిని ఛీ కొడుతున్నా ఆ పార్టీ నేతలకు బుద్ధి రావడం లేదన్నారు. 8 ఏండ్ల బిజెపి పాలనలో ప్రజలకు తాగునీరు కూడా ఇవ్వలేదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లోనూ బిజెపి అబద్ధపు హామీలు ఇచ్చిందని మండిపడ్డారు. అవే హామీలను ఇప్పుడు మునుగోడులో ఇస్తోందన్నారు. తెలంగాణలో మత కల్లోలాలు రేపేందుకు బిజెపి కుట్ర చేస్తుందని ఆరోపించారు. మత ఘర్షణలతో ఓట్లు దండుకోవడం తప్ప బిజెపికి ఏమీ చేతకాదన్నారు. బిజెపి కేంద్రంలో చేసింది చెప్పుకోవడం చేతకాకనే కెసిఆర్, కెటిఆర్‌ల మీద విమర్శలు చేస్తోందని, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నారన్నారు. కెసిఆర్ నల్లగొండ నుంచి ఫ్లోరోసిస్‌ను తరిమారని, సొరియాసిస్ లాంటి బిజెపిని కూడా సాగనంపుతారన్నారు. ధర్మం టిఆర్ఎస్ వైపు ఉందని, అధర్మం బిజెపి వైపు ఉందని, మునుగోడులో ధర్మమే గెలుస్తుందన్నారు. కాంగ్రెస్‌కు తెలంగాణలో భారత్ జోడో యాత్ర ముఖ్యమా, మునుగోడు ఉప ఎన్నికముఖ్యమా అన్ని ప్రశ్నించారు. అందరూ భారత్ జోడో యాత్రలో ఉంటే మునుగోడులో కాంగ్రెస్‌కు పనిచేసేదెవరు. క్యాడర్ అమ్ముడు పోయే పరిస్థితి వచ్చిందని, ఆ పార్టీ నేతలు ఒక్కసారి ఆలోచించలన్నారు. బిజెపికి సాయం చేయడానికి ఇదో కుట్రనా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ తెలంగాణలో పోటీ చేయొచ్చని, ఎవరు కాదన్నారు. చిరంజీవి గతంలో పోటీ చేయలేదా?అని ప్రశ్నంచారు. టిఆర్ఎస్‌కు లాభమా?నష్టమా?అన్నది ఎన్నికల్లో తేలుతుందన్నారు.

# కుప్పకూలిన అందవెల్లి వంతెన

## ఇబ్బందుల్లో ప్రయాణికులు

**కుమ్రం భీం జిల్లా ప్రతినిధి ,ప్రభాతవార్త :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని అందవెల్లి వంతెన బుధవారం తెల్లవారుజామున కూలిపోయింది. ప్రజలు ఎవరు లేని సమయంలో వంతెన కూలిపోవడంతో ఎంతో ప్రాణ పాయం తప్పిపోయింది. భారీ వర్షాల కారణంగా కుంగిపోయి ఉన్న వంతెనకు ముందస్తుగా అధికారులు వంతెనపై నుండి ప్రజలు ఎవరు వెళ్లకుండా రెండు దిక్కుల గోడకట్టి ప్రయాణాలను నిలిపివేశారు. అప్పటి నుండి ప్రజలు, విద్యార్థులు, రైతులు వారి అవసరాలకు వాగు దాటాలంటే ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. 2003-04 సంవత్సరంలో ఈ వం తెన నిర్మించి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. 20 సంవత్సరాలు కూడా పూర్తి కాకుండానే ఇట్టి వంతెన కూలిపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల వాగును నాటు పడవ సహాయంతో దాటుతున్న క్రమంలో అది బోల్తాపడి విద్యార్థులు, ప్రయాణికులు వరద ప్రవాహం ఎక్కువగా లేకపోడంతో ప్రాణాలతో బయట పడ్డారు. ప్రతీనిత్యం ఈ మార్గం గుండా దహెగాం, భీమిని మండలాల నుండి కాగజ్‌నగర్‌కు ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు ప్రయాణిస్తుంటారు. వంతెన తెగిపోవడంతో కాగజ్‌నగర్‌కు వెళ్లాలంటే వీరికి తిప్పలు తప్పడం లేదు. దహెగాం మండల ప్రజలు కాగజ్‌నగర్‌కు వెళ్లాలంటే పెంచికల్‌పేట్ మీదుగా వెళ్లాల్సి వస్తుంది. వీరికి ఈ ప్రయాణం దూరభారం, ప్రయాసతో కూడుకున్నప్పటికి తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లకతప్పడం లేదు. కూలిపోయిన వంతెనను బుధవారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, ఆర్‌అండ్‌బి అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అధికారులు త్వరగా టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి వంతెన నిర్మించి తమ కష్టాలు తీర్చాలని ఆయా మండలాల ప్రయాణికులు కోరుతున్నారు.



కూలిన వంతెన, పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

## బంజారాహిల్స్‌లో చిన్నారిపై లైంగికదాడి

# నిందితుడిపై అత్యాచారం, పోక్సోచట్టం కింద కేసులు

## స్కూల్ ప్రిన్సిపాల్‌పైనా చర్యలు : ఎసిపి సుదర్శన్

**హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త:** పాఠశాలలో నాలుగేళ్ల చిన్నారిపై లైంగికదాడి కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు బంజారాహిల్స్ ఎసిపి సుదర్శన్ తెలిపారు. బాధిత బాలికను భరోసా కేంద్రానికి తరలించి నిందితుడిపై అత్యాచారం, పోక్సోచట్టం కింద కేసు నమోదు చేశామన్నారు. పాఠశాలలో ఘటన జరగడంతో ప్రిన్సిపల్‌పైనా కేసు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు. ఈమేరకు బుధవారం బంజారాహిల్స్ పిఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసిపి సుదర్శన్ మాట్లాడుతూ పాఠశాలలో నాలుగేళ్ల బాలికపై ఆ పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ డ్రైవర్‌గా పనిచేస్తున్న రజనీకుమార్ అత్యాచారానికి పాల్పడినట్లు ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదు అనంతరం పాఠశాలకు వెళ్ళి నిందితుడు రంజిత్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. నేరం రుజువైతే నిందితుడికి 20ఏళ్ల జైలుశిక్షతోపాటు మరణశిక్ష పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు బంజారాహిల్స్ పిఎస్ అవరణలో బాధిత బాలిక కుటుంబసభ్యులు ఆందోళన చేపట్టారు. నిందితుడిని తమకు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఈఘటనపై పిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డి స్పందించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. **అసలేం జరిగిందంటే:** బంజారాహిల్స్‌లోని ఓ పాఠశాలలో నాలుగేళ్ల చిన్నారి ఎల్‌కెజీ చదువుతుంది. కొన్నాళ్లుగా నిరసంగా ఉంటున్న బాలిక సోమ వారం పాఠశాల నుంచి ఇంటికి వచ్చాక ఏడుస్తుం డటంతో తల్లి బిడ్డను ఎత్తుకుని ఆరా తీసింది. పాఠశాల ప్రిన్సిపాల్ వద్ద పదేళ్లకుపైగా డ్రైవర్‌గా పనిచేస్తున్న వ్యక్తి చిన్నారిపై లైంగిక దాడికి పాల్ప డినట్లు, రెండు నెలలుగా ఇదేతరహాలో ఇబ్బంది పెడుతున్నట్లు తెలుసుకున్నారు. దీంతో మంగళవారం నేరుగా తమ స్నేహి తులు, బంధువులతో కలిసి పాఠశాలకు వెళ్లిన తల్లిదండ్రులు అక్కడే ఉన్న డ్రైవర్‌ను చితకబాదారు. ఒకదశలో పాఠశాల ప్రిన్సిపల్‌పైకి దూసుకెళ్లే ప్రయత్నం చేయగా సిబ్బంది సర్దిచెప్పడంతో శాంతించారు. డిజిటల్ క్లాస్‌రూంలో పిల్లలతో డ్రైవర్ అసభ్యంగా ప్రవర్తిస్తున్నా దృష్టిపెట్టలేదని ప్రిన్సిపాల్‌పై మండి పడ్డారు. సమాచారం అందుకున్న బంజారాహిల్స్ ఎస్సైలు అంబికా, మనోజ్‌కుమార్‌లు అక్కడికి చేరుకుని డ్రైవర్ రజనీకుమార్‌ను అరెస్ట్ చేశారు.



చినారిపై లైంగికదాడికి పాల్పడిన డ్రైవర్ రజనీకుమార్‌ను అరెస్టు చేసిన పోలీసులు

# పెంచిన ఫీజులపై విద్యార్థి, అధ్యాపక సంఘాల ఆగ్రహం

## ఫీజుల జీవోలను వెనక్కి తీసుకోవాలి, లేకపోతే పోరాటం తప్పదని సంఘాల హెచ్చరిక

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ ఇతర వృత్తివిద్య కోర్సుల ఫీజులను పెంచడాన్ని విద్యార్థి, అధ్యాపక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. రాష్ట్రంలోని ఇంజనీరింగ్ బీటెక్, ఎంటెక్‌తోపాటు, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు ఫీజులను పెంచుతూ ప్రభుత్వం బుధవారం మూడు జీవోలను జారీ చేసింది. ఫీజులను పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను వెంటనే వెనక్కి తీసుకోవాలని.. పెంచిన ఫీజులను తగ్గించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐ ఎస్ఎఫ్) విద్యార్థి సంఘాలతోపాటు తెలంగాణ స్కూల్ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్ చేశాయి. జీవోలను వెనక్కి తీసుకోకపోతే పోరాటం తప్పదని సంఘాల నేతలు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ ఫీజులను గత ఫీజుల కంటే భారీ పెంచి విద్యార్థులపై మోయలేని భారం మోపిందని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు విమర్శించారు. కరోనా తరువాత ఇప్పుడు ఫీజులను పెంచడంతో తమ పిల్లలను ఉన్నత విద్యను చదివించలేమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పెంచిన ఫీజుల జీవోలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజుల పెంపు ప్రైవేటు కాలేజీలకు కొమ్ముకాసేదిగా ఉందని మండిపడ్డారు. రాష్ట్రంలోని 159 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో టీఏఎఫ్ఆర్‌సీ సిఫారసులతో ప్రభుత్వం ఫీజులు పెంచడం సరికాదని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. కనీసం ఫీజులను సైతం రూ. 35,000 నుంచి రూ. 45,000లకు పెంచారని.. పెంచిన ఫీజులతో రాష్ట్రంలోని 40 కాలేజీల్లో ఫీజు రూ. లక్ష దాటిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజులను పెంచడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీవోలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా రాష్ట్రంలో కరోనా పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కాలేజీలకు ఖర్చులే లేవని.. కానీ ఇప్పుడు ఇంజనీరింగ్ కాలేజీలకు ఫీజులను ఎలా పెంచుతారని తెలంగాణ స్కూల్ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం జారీ చేసిన ఫీజుల పెంపు జీవోల మూలంగా పేద, మధ్యతరగతి కుటుంబాలపై పెనుభారం పడుతుందన్నారు. కనీస వసతులు లేకుండా.. ఉద్యోగులు, సిబ్బందికి కనీస వేతనాలు చెల్లించని కాలేజీలకు లక్షల రూపాయల ఫీజులను ఎలా నిర్ణయిస్తారన్నారు. వెంటనే పెంచిన ఫీజుల జీవోలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



అభ్యర్థి ఎంపిక పత్రాన్ని విజయ్‌కుమార్‌కు అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

# బిసిటిఏ ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థిగా విజయ్‌కుమార్

## ప్రకటించిన బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు అర్.కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త:** బహుజన్ క్లాస్ టీచర్స్ అసోసియేషన్ (బిసిటిఏ) హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థిగా విశ్రాంత ఆచార్యులు డా.ఎస్ విజయ్‌కుమార్‌ను ఎంపిక చేసినట్లు బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రకటించారు. ఈమేరకు బుధవారం బిసి భవన్‌లో నిర్వహించిన బిసిటిఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో 33జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు మెజార్టీ అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుని ఈనిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. మార్చి 2023లో జరిగే ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో విజయ్‌కుమార్ పోటీ చేయనున్నట్లు పేర్కొన్నారు. విజయ్‌కుమార్ విద్యాధికారిగా, బిఇడి కాలేజీ లెక్చరర్‌గా ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను బలోపేతం చేయడానికి అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈమధ్యకాలంలో 317జీవో ప్రకారం జిల్లాల కేటాయింపులో జరిగిన అవకతవకలు, స్థానికతకోసం ఆమరణదీక్ష చేపట్టి ఉపాధ్యాయుల పక్షాన నిలవడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యారంగానికి మరిన్ని సేవలందించడానికి ఎంఎల్‌సి అభ్యర్థిగా ఎంపిక చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, బిసిటిఏ రాష్ట్ర అధ్యక్షులు కె.కృష్ణుడు, ప్రధాన కార్యదర్శి ఎ.లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడేళ్లలో షీ బృందాల ఘనత అమోఘం

## రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల విస్తరణ

## మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) చీఫ్ స్వాతి లక్రా వెల్లడి

**హైదరాబాద్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో షీ బృందాల పనితీరు ఆమోఘంగా వుందని మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) చీఫ్ స్వాతి లక్రా వెల్లడించారు. ఏడేళ్ల క్రితం చిన్న మొక్కగా ఆవిర్భవించిన షీ బృందాలు నేడు మహా వృక్షమై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు విస్తరించి ఎక్కడికక్కడ మహిళల ను వేధిస్తున్న నేరగాళ్ల భరతం పడుతోందని ఆమె తెలిపారు. ఈ మేరకు బుధవారం డబ్ల్యుఎస్‌డబ్ల్యు చీఫ్ స్వాతి లక్రా మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ షీ బృందాల పనితీరును తమ విభాగం స్వయంగా పర్యవేక్షిస్తుందని, ఈ క్రమంలో మహిళల రక్షణే తమ ప్రధాన ధ్యేయమని వెల్లడించారు. డబ్ల్యుఎస్‌డబ్ల్యు 2018లో ఏర్పాటు కాగా అంతకు ముందే షీ బృందాలు ఏర్పాటయ్యాయని ఆమె తెలిపారు. షీ బృందాలు ఈవ్ టీజింగ్, మహిళలను మరియు పిల్లలను వేధించడం, పని ప్రదేశాలలో మహిళా ఉద్యోగులకు ఎదురవుతున్న వేధింపులకు సంబంధించిన అన్ని కేసులను విచారించి నిందితులను అరెస్టు చేస్తుందని ఆమె తెలిపారు. రాష్ట్రంలో ఇప్పుడు 331 షీ బృందాలు వున్నాయని ఆమె వెల్లడించారు. 2022 సెప్టెంబర్ నెలాఖరు వరకు 100 ద్వారా 21, వాట్సాప్ ద్వారా 2187, హాక్ ఐ ద్వారా 25, ఈ మెయిల్ ద్వారా 35, ట్విటర్ ద్వారా 24 ఫిర్యాదులు అందాయని ఆమె తెలిపారు. ఇదే సమయంలో 925 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా నేరుగా 1830 ఫిర్యాదులు అందాయని, క్యూ ఆర్ కోడ్ ద్వారా 41, హెల్ప్ డెస్క్ ద్వారా 5125 ఫిర్యాదులు అందాయని స్వాతి లక్రా తెలిపారు. మొత్తం ఫిర్యాదుల్లో 39 శాతం వ్యక్తి గతంగా 61 శాతం పరోక్షంగా అందాయని ఆమె తెలిపారు. అన్ని ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని ఆమె వెల్లడించారు. షీ బృందాల పనితీరును నిరంతరం మెరుగు పరిచేందుకు వారికి శిక్షణను ఇవ్వడం జరుగుతుందని, ఇదే సమయంలో ఈవ్ టీజింగ్ కేసుల్లో నిందితులకు ఆన్‌లైన్ ద్వారా కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని, దీనవల్ల చాలా మందిలో మార్పు కనిపిస్తోందని ఆమె పేర్కొన్నారు. డబ్ల్యుఎస్‌డబ్ల్యు ద్వారా బాధితులు నేరుగా ఫిర్యాదుచేసేందుకు షీ బృందాల తరపునవాట్సాప్ నంబర్ 9441669988 ను ప్రారంభించామని, ఇది మంచి ఫలితాలను ఇస్తోందని ఆమె తెలిపారు. మహిళలు, కాలేజీలలో అమ్మాయిల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామని ఆమె తెలిపారు.

# టిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలపై హెచ్‌ఆర్‌సిలో ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్‌గౌడ్ ఫిర్యాదు చేశారు. తమ నియోజకవర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వదిలేసి మునుగోడు నియోజకవర్గంలో తిష్ట వేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజలకు కడుతున్న పన్నులతో జీతాలు తీసుకుంటున్న ప్రజాప్రతినిధులు తమనియోజకవర్గాల్లో సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. ప్రజల హక్కులను కాలరాస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు తమపదవుల్లో కొనసాగేఅర్హతలేదని, వెంటనే వారిని బర్తరఫ్ చేయాలని కోరారు. ఇదేవిషయంపై గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

# 9, 10 తరగతుల విద్యార్థులకు 11 పేపర్లతో ఎస్‌ఏ-1

## రివైజ్డ్ షెడ్యూల్ జారీ చేసిన పాఠశాల విద్య డైరక్టర్

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 9, 10 తరగతుల విద్యార్థులకు నవంబర్ 1 నుంచి జరగాల్సిన సమ్మేటీవ్ అసెస్‌మెంట్(ఎస్ఏ)-1 పరీక్షలను 11 పేపర్లకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన రివైజ్డ్ షెడ్యూల్‌ను బుధవారం పాఠశాల విద్య డైరక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఎస్ఏ-1కు సంబంధించి 6 పేపర్లతోనే పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించారు. అయితే పాఠశాల విద్య డైరక్టర్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం ఎస్ఏ-1 పరీక్షలను 6 పేపర్లకే నిర్వహించాలని సూచించారు. కానీ అప్పటికే చాలా జిల్లాల్లో డీఈవోలు 11 పేపర్లకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను రూపొం దించుకోవడం కొన్ని జిల్లాల్లో ప్రశ్నాపత్రాల ముద్రకు ఆర్డర్ ఇచ్చారు. దీంతో తిరిగి 6 పేపర్లకు పరీక్షలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకోవడానికి సమయం పడుతుంది కాబట్టి ఎస్ఏ-1 పరీక్షలను 11 పేపర్లతో నిర్వహించుకోవడానికి అనుమతి ఇవ్వాలని డీఈవోలు పాఠశాల విద్య డైరక్టర్‌కు విజ్ఞప్తి చేయగా అందుకు పాఠశాల విద్య డైరక్టర్ రివైజ్డ్ షెడ్యూల్‌ను జారీ చేశారు. నవంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే ఎస్ఏ-1 పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి 12.45 గంటల వరకు పేపర్-1ను.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పేపర్-2ను నిర్వహించాలని సూచిస్తూ ఉత్తర్వులిచ్చారు.

# గుజరాత్ కోట్ హౌజింగ్ ఎగ్జిబిషన్‌లో జిహెచ్ఎంసి

## కొల్లూరు, రాంపల్లి డబుల్‌బెడ్ రూం ఇళ్ల నమూనా ప్రదర్శన

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ఇండియన్ అర్బన్ హౌజింగ్ కాంక్లేవ్-22 సందర్భంగా గుజరాత్ రాష్ట్రంలోని రాజ్‌కోట్‌లో ఈనెల 19వ తేది నుంచి 21వ తేది వరకు జిహెచ్ఎంసి హౌజింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్రమోడి బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో చేపట్టిన కొల్లూరు 2వ దశ, రాంపల్లిలో చేపట్టిన 2 బిహెచ్‌కె డిగ్నిటి హౌజింగ్ కాలనీ అక్కడ ప్రదర్శించారు. జిహెచ్ఎంసి పరిధిలో ఒక లక్ష డిగ్నిటీ హౌజింగ్ కాలనీ రాష్ట్ర ప్రభుత్వ ప్రోద్బలంతో నిర్మాణం చేస్తున్నట్లు, తక్కువ స్థలంలో ఎక్కువ గృహ సముదాయాలను చేపట్టడమే కాకుండా కాలనీ వాసులకు మౌలిక సదుపాయాలను కల్పించడం ముఖ్యంగా స్కూల్, అంగన్ వాడీ సెంటర్, పార్కు, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, నిరంతర విద్యుత్, తాగునీటి సరఫరా, ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థ, లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు, మెంటనెన్స్ కోసం రెవెన్యూ జనరేషన్ చేస్తున్నట్లు హౌజింగ్ అధికారులు వివరించారు. కొల్లూరు రెండవ దశ ద్వారా 1354.59 కోట్ల వ్యయంతో 15660 గృహాలు, 117 బ్లాక్‌లలో చేపట్టారు. రాంపూర్‌లో రూ.539.76కోట్ల వ్యయంతో 52 బ్లాకులలో 6240డబుల్ బెడ్ రూం గృహ నిర్మాణాలను చేపట్టినట్లు హౌజింగ్ అధికారులు వివరించారు. ఈ ప్రదర్శనలో ఇఇ పివి రవీందర్, డిప్యూటీ ఇఇలు రఘునందన్, ధర్మారెడ్డి, శ్రీనివాసులు, మౌర్యతేజలు పాల్గొన్నారు.

# మునుగోడులో ప్రచార స్పీడ్ పెంచిన నేతలు

## రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు అక్కడే మకాం

## బిజెపి నుంచి నేరుగా అమిత్‌షాకు రిపోర్టింగ్

## 40 మంది స్టార్ క్యాంపెయినర్ల జాబితా ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్19:** మునుగోడు ఉప ఎన్నిక పోలింగ్ సమీపిస్తుండటంతో ప్రచారం కొత్త పుంతలు తొక్కుతోంది. సభలు,సమావేశాలు,ర్యాలీలు,కరపత్రాల పంపిణీతో పాటు సోషల్ మీడియా ద్వారా ప్రచారం జోరు పెంచారు.ఓటర్ల ఫోన్ నంబర్లు సేకరించి వారికి బల్క్ పోస్టింగ్‌లు చేస్తున్నారు. ప్రచారం వేగం పెంచేశారు. మునుగోడులో విజయం సాధిస్తే,రాబోయే అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావం ఉంటుందని అన్ని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో మునుగోడు సీటును గెలుచుకునేందుకు అన్ని పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

ఇప్పటికే ప్రచారంలో మరింత స్పీడు పెంచాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులు హోరా హోరీగా ప్రచారం చేస్తున్నారు. ఉప ఎన్నికను రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలకు కీలకంగా మారింది. టిఆర్ఎస్ పార్టీ నుంచి అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బిజెపి అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నుంచి పాల్వాయి స్రవంతి, బిఎస్పీ నుంచి అందోజు శంకరాచారి, టిజెఎస్ నుంచి పల్లె వినయ్‌కుమార్ తదితరులు బరిలో ఉన్నారు. మునుగోడులో మొత్తం 47 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నవంబర్ 3న ఉప ఎన్నిక జరుగనుండగా, 6వ తేదీన ఫలితాన్ని వెల్లడిస్తారు.

కాగా, మునుగోడు ఉప ఎన్నికకు 40 మంది స్టార్ క్యాంపెయినటర్లను బిజెపి ప్రకటించింది. ఆ జాబితాలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్,ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి,మాజీ మంత్రులు ఈటల రాజేందర్, డికె అరుణ, బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌లు తరుణ్‌చుగ్,సునీల్ బన్సల్, ఇతర నేతలు అరవింద్ మీనన్, వివేక్ వెంకటస్వామి, ఎంపీ అర్వింద్,ఎమ్మెల్యే రఘునందన్‌రావు, విజయశాంతి, బోడిగే శోభ, సినీనటి జీవిత రాజశేఖర్ తదతరులు ఉన్నారు. మొత్తం 40 మంది స్టార్ క్యాంపెయినర్ల వివరాలతో కూడిన జాబితాను ఎన్నికల కమిషన్‌కు బిజెపి సమర్పించింది. బిజెపి స్టార్ క్యాంపెయినర్లు పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా మునుగోడు ప్రచారంలో పాల్గొననున్నారు.

ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ కూడా 38 మంది నేతల పేర్లతో స్టార్ క్యాంపెయినర్ల జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్కం ఠాగూర్, టిపిసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు. ఇక టిఆర్ఎస్ పార్టీ మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మండలాలు, మున్సిపాలిటీల వారీగా మొత్తం 86 మంది నేతలను ఇన్‌చార్జ్‌లుగా ప్రకటించింది. అయితే రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్‌గౌడ్ ఫిర్యాదు చేశారు. తమ నియోజక వర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను వదిలేసి మునుగోడు నియోజకవర్గంలో తిష్ట వేశారని పిర్యాదులో పేర్కొన్నారు.

తమ నియోజకవర్గాల్లో సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజల హక్కులను కాలరాస్తున్న మంత్రులు,ఎమ్మెల్యేలు తమ పదవుల్లో కొనసాగే అర్హత లేదని, వెంటనే బర్తరఫ్ చేయాలని కోరారు. ఇదే విషయంపై గురువారం గవర్నర్ తమిళిసైను కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

**కమలనాథుల వ్యూహాత్మక అడుగులు**

మునుగోడు నియోజకవర్గంలో కమలనాథుల ప్రచారం పకడ్బందీ ప్రణాళిక మేరకు సాగుతోంది. ప్రతీ 60 మంది ఓటర్లకు ఒక బాధ్యుడు మొదలు మూడు దశల్లో పర్యవేక్షణ సాగుతోంది. ఎన్నికల్లో నిష్ణాతులైన బిజెపి సంస్థాగత వ్యవహారాల్ ఇన్‌చార్జీ సునీల్ బన్సల్‌తో పాటు ఇద్దరు జాతీయ నాయకులు మునుగోడులోనే మకాం వేశారు. బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కోట్లాది రూపాయల సొంత నిధులతో చేపట్టిన సేవా కార్యక్రమాలు,సిఎం కెసిఆర్ కుటుంబ పాల, ప్రాజెక్టల పేరిట ప్రభుత్వ నిధుల దుర్వినియోగం,పువ్వు గుర్తు లక్ష్యంగా బిజెపి నేతల ఇంటింటి ప్రచారం సాగుతోంది. ఒకవైపు ఇంటింటి ప్రచారం మరోవైపు కీలక నేతల రోడ్‌షోలు,జాతీయ నేతలతో భారీ సభకు మునుగోడు ఎన్నికల ప్రణాళిక వేగంగా సాగుతోంది.

నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో పల్లెపల్లెనా బిజెపి ప్రచారం సాగిస్తోంది. నియోజకవర్గంలో 298 బూత్‌లు ఉండగా ఒక్కో బూత్‌కు ఒక ముఖ్య నేతతో పాటు 25 మందితో కమిటీలను వేశారు. బూత్‌లవారీగా పరిశీలిస్తే, ఒక్క బూత్‌కు మాజీ ఎమ్మెల్యేతో పాటు ఎంపీలు రాష్ట్ర,జిల్లాలో ముఖ్య నాయకులకు బాధ్యత ఇచ్చారు. వీరంతా నిత్యం పరిశీలిస్తున్నారు. కాగా, మునుగోడులో రాజకీయ పరిస్థితులపై ఎప్పటికప్పుడు బిజెపి జాతీయ నాయకత్వానికి స్వతంత్ర నివేదికలు వెళ్తున్నాయి. కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షాకు నేరుగా నివేదికలు వెళ్తున్నందున ఆయన బీ అలర్డ్ అంటూ సందేశాలు పంపుతున్నట్లు సమాచారం.

# 'గుర్తు'ల గందరగోళం

కోరింది. మునుగోడు ఉప ఎన్నికలో యుగతులసీ పార్టీకి డ్రాలో వచ్చిన రోడ్ రోలర్ గుర్తును తొలగించారని, ఆ పార్టీ అభ్యర్థి కె.శివకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘంతో టిఆర్ఎస్ కుమ్మక్కయిందని విమర్శించారు. రోడ్ రోలర్ గుర్తును ప్రజల సమక్షంలో ఎన్నికల అధికారులు కేటాయించారని,తన సంతకం కూడా తీసుకున్నారని తెలిపారు. ఎన్నికల అధికారులు టిఆర్ఎస్ పార్టీ ఒత్తిడికి తలొగ్గి,,, అనంతరం బేబీ వాకర్ గుర్తు కేటాయించారని ఆరోపించారు. ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్‌లోని తమకార్యాలయానికి వచ్చి టిఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వచ్చి గుర్తుమార్చుకోవాలని ఒత్తిడి చేశారని, తాను ఒప్పుకోకపోవడంతో వెనుదిరిగి వెళ్లిపోయారని తెలిపారు. రోడ్ రోలర్ గుర్తును తిరిగి తమకు కేటాయించారని డిమాండ్ చేశారు.గురువారం హైకోర్టులో లంచ్ మోషన్ పిటీషన్ వేస్తామని,అవసరమైతే సుప్రీకోర్టుకు కూడా వెళ్తామన్నారు. తమ గుర్తు తమకు రాకపోతే ఎన్నికలు రద్దయ్యేవరకు పోరాటంచేస్తామని శివకుమార్ స్పష్టం చేశారు. మునుగోడు ఉప ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం చేస్తున్న ఏర్పాట్లపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్ అధికారి రూపొందించిన బ్యాలెట్ పేపర్‌పై టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకండా బ్యాలెట్ పేపర్‌ను మార్చాల్సిందేనని ఆయన బుధవారం డిమాండ్ చేశారు. మునుగోడు బ్యాలెట్ పేపర్ నమూనాను రిటర్నింగ్ అధికారి బుధవారం విడుదల చేశారు. బ్యాలెట్ పేపర్‌లో మొదటి స్థానంలో బిఎస్పీ అభ్యర్థిగా బరిలోకి దిగిన అందోజు శంకరాచారి ఉండగా, రెండో స్థానంలో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు. మూడో స్థానంలో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,నాలుగో స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి ఉన్నారు. బ్యాలెట్ పేపర్‌లో ఈ కూర్పుపై రేవంత్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం జాతీయ పార్టీల అభ్యర్థుల పేర్లు ముందు ఉండాలని, ఆ తర్వాతే ప్రాంతీయ పార్టీల అభ్యర్థులు,ఆ తర్వాత స్వతంత్ర అభ్యర్థుల పేర్లు ఉండాలని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఈ లెక్కన బిఎస్పీ అభ్యర్థి తర్వాతి స్థానంలో బిజెపి,ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు ఉండాలని ఆయన వాదించారు. ఓ ప్రాంతీయ పార్టీగా ఉన్న టిఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న కూసుకుంట్ల పేరు నాలుగో స్థానంలో ఉండాలన్నారు. అయితే అందుకు విరుద్ధంగా టిఆర్ఎస్ అభ్యర్థి పేరును రెండో స్థానంలోఎలా పెడతారని రేవంత్ ప్రశ్నించారు.ఇప్పటికైనా నిబంధనలను మరోమారు పరిశీలించి టిఆర్ఎస్‌అభ్యర్థి పేరును నాలుగోస్థానానికి మార్చాలని ఆయన డిమాండ్ చేశారు.


# అధికారం రాగానే ఎపికి ప్రత్యేక హోదా

## జోడో యాత్రలో రాహుల్ హామీ



**కర్నూలు,అక్టోబరు 19,ప్రభాతవార్త బ్యూరో :** కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తా మని రాహుల్‌గాంధీ చెప్పారు. రాహుల్ జోడో యాత్ర కర్నూలు జిల్లాలో కొనసాగింది. ఆదోని నియోజకవర్గంలో రెండవ రోజు రాహుల్ పాదయాత్ర చాగి గ్రామం నుండి ప్రారంభమై ఆదోని చేరుకున్న రాహుల్ ఆదోనిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో విలేకర్లతో మాట్లాడారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టినవెంటనే రాష్ట్ర పునర్విభజన చట్టాలను అమలు చేస్తామని చెప్పారు. మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్ర పునర్విభజన చట్టాలను అమలు చేయకుండ మోసం చేసిందని,ఏపికి ప్రత్యేక హోదా పదేళ్ల ఇస్తామని పార్లమెంట్ సాక్షిగా చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే హోదా ఇవ్వకుండ దాటేసిందని రాహుల్ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపికి ప్రత్యేక హోదాను ఇస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని చెప్పారు.

అలాగే తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నలుగుతున్న గోదావరి జలాల పంపకాల విషయంలో ఇరు రాష్ట్రాలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. దేశంలో ఒకే జిఎస్టీని అమలు చేస్తామని, జిఎస్టీ వల్ల దేశంలో జీన్స్ ఉత్పత్తికి పేరుగాంచిన బళ్లారి జీన్స్ పరిశ్రమ మూతపడింద న్నారు. ఇక మూడు రాజధానులపై మాట్లాడిన రాహుల్, రాజధాని రైతులు జోడోయాత్రలో నన్ను కలిశారని, రాజధాని కోసం వాళ్ల భూములు ఇచ్చినట్లు చెప్పారని, అమరావతి రాజధానికే కాంగ్రెస్ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలపై మాట్లాడిన రాహుల్, దేశంలో ఒక్క కాంగ్రెస్ పార్టీలోనే ప్రజాస్వామ్యం ఉందని, ప్రజాస్వామ్యం బద్ధంగా ఎన్నికలు నిర్వహించి పార్టీ ప్రెసిడెంట్‌ను ఎన్నుకున్నామని చెప్పారు.



పల్నాడుజిల్లా నాదెండ్ల మండలంలో బుధవారం పర్యటిస్తూ ఓ కల్వర్టు దాటుతున్న టిడిపి అధినేత చంద్రబాబు

# ఎపిలో పలువురు ఐఎఎస్‌లు బదలీ

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐఎఎస్‌లు బదిలీ అయ్యారు.ప్రస్తుతం ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం తరపున పనిచేస్తున్న ప్రవీణ్ ప్రకాష్ మళ్ళీ రాష్ట్రంలో విధుల నిర్వహణకు వచ్చారు.ఢిల్లీలోని ఏపీ భవన్ రెసిడెంట్ కమీషనర్‌గా ప్రవీణ్ ప్రకాష్ పనిచేస్తున్నారు.ఇప్పుడు ఆయన రోడ్డు, రవాణా, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమితులయ్యారు.పౌరసరఫరాల వీసీ అండ్ ఎండీగా వీర పాండ్యన్‌ను ప్రభుత్వం నియమించింది.ఆయన స్థానంలో ఏపీ భవన్ రెసిడెంట్ కమీషనర్‌గా ఆదిత్యనాథ్‌దాస్ బాధ్యతలు చేపట్టారు.

# ఎపి సిఎస్ సమీర్‌శర్మకు అస్వస్థత

## ఇన్‌ఛార్జి సిఎస్‌గా విజయానంద్

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) డాక్టర్ సమీర్ శర్మ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హృద్రోగ సమస్యతో ఆయన అనారోగ్యానికి గురయ్యారు. దాంతో ఆయన హైదారాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. చికిత్స నిర్వహించిన అనంతరం సీఎస్ సమీర శర్మ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. డిశ్చార్జ్ అయిన తరువాత సమీర్‌శర్మ విధుల్లో చేరతారని ప్రభుత్వ వర్గాలు తెలిపారు.ఆయన ఆరోగ్యం పట్ల సిఎం జగన్ ఆరా తీసినట్లు సమాచారం. సిఎస్ సమీర్‌శర్మ వైద్యచికిత్స నిమిత్తం ఆస్పత్రిలో ఉండటంతో ఆయన స్థానంలో ఇన్‌చార్జీగా ఇందనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను ప్రభుత్వం నియమించింది.పూర్తి అదనపు బాధ్యతలపై విజయానంద్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

## వచ్చే ఎన్నికల్లో ఎపి మంత్రులు కొట్టు, కారుమూరి గెలిస్తే

# రాజకీయాల నుంచి తప్పకుంటా

## జడ్పీ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు సవాల్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్మన్ ముళ్ళపూడి

**తాడేపల్లిగూడెం,అక్టోబరు 19, ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు కొట్టు సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వం రావులు వచ్చే ఎన్నికల్లో గెలిస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని తెలుగుదేశం పార్టీ నాయకుడు, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ ముళ్ళ పూడి బాపిరాజు సవాల్ విసిరారు. తాడేపల్లిగూడెం నుంచి ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి కొట్టు సత్యనారాయణ, తణుకు నుంచి ఎమ్మెల్యేగా ఉన్న మరో మంత్రి కారుమూరి నాగేశ్వరరావులు వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోను గెలిచే అవకాశాలే లేవన్నారు. అంతే కాకుండా 25 వేలకు పైగా ఓట్లు తేడాతో ఈ ఇద్దరు మంత్రులు ఓడిపోతారని బాపిరాజు జోస్యం చెప్పారు. లేనిపక్షంలో తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి వైదొలగుతానని టిడిపికి చెందిన మాజీ జడ్పీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు ప్రకటించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి తో కలిసి బాపిరాజు బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 4వ తేదీన అమరావతి రైతులు మహా పాదయాత్ర తాడేపల్లిగూడెం వచ్చిన సందర్భంలో తాను అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తనపై వైకాపా అధికార దుర్వినియోగానికి పాల్పడి తప్పుడు కేసులు బనాయించిందన్నారు. తానేమీ ఎవరినీ అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్‌తో దుర్భాషలాడ లేద న్నారు. జిల్లాలో ఏలూరు, దెందులూరు, గోపాల పురం నియోజకవర్గాలలో అమరావతి రైతుల మహా పాదయాత్ర ఎంతో శాంతియుతంగా జరిగిందని, ఆ నియోజకవర్గాలలో వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు ఎటువంటి వ్యతిరేక బ్యానర్లు ప్రదర్శిం చలేదన్నారు. తాడేపల్లిగూడెం వచ్చేసరికి ఇక్కడ ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహిస్తున్న ఉప ముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణ మాత్రం ముఖ్యమంత్రి జగన్ మెప్పు కోసం రైతుల మహా పాదయాత్రకు వ్యతిరేకంగా బ్యానర్లు కట్టి, నల్ల బెలూన్లు ఎగరవేయించి నిరసన వ్యక్తం చేయడంతో తాము మాట్లాడవలసి వచ్చిందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా నంద మూరు గ్రామంలో వరద బాధితుల పునరావాస కేంద్రంలో బాధితులకు సేవలందించే విషయం లోను కొట్టు సత్యనారాయణ అక్కడకు వెళ్లి సేవలం దిస్తున్న టిడిపి కార్యకర్తల పై దుర్భాషలాడి దురుసుగా ప్రవర్తించడంతో అప్పటి కలెక్టర్ స్వయంగా వచ్చి కేసు నమోదు చేయాలని ఆదేశిం చడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశా రన్నారు. ఆ సమయంలో జడ్పీ ఛైర్మన్ గా ఉన్న తాను అప్పటి పోలీసు అధికారులతో మాట్లాడి కేసు లేకుండా చేశానన్నారు. తాము ఎప్పుడు కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదన్నారు. కాని ఇప్పుడు వైఎస్సార్సీ ప్రభుత్వంలో మాత్రం తమపై తప్పుడు కేసులు బనాయించి వేధిస్తున్నా రన్నారు. ఎలాంటి కేసులకు భయపడేది లేదని, మరింత పోరాట పటిమను ప్రదర్శిస్తామన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ గతంలో కొట్టు సత్యనారాయణ పై కేసులు ఉపసంహరించుకుని తాము ఎంతో విజ్ఞతను ప్రదర్శించామని, మరి ఇప్పుడు బాపిరాజు పై పెట్టిన కేసులు విషయంలో విజ్ఞత ప్రదర్శిస్తారో లేక మూర్ఖత్వాన్ని చాటుకుంటారో వారి విచక్షణకే వదిలేస్తున్నామన్నారు. రాజకీయాల్లో ప్రత్యర్థులమే కాని, శత్రువులంకాదని ఈ విషయాన్ని గ్రహిస్తే బాగుంటుందన్నారు. అలా కాకుండా ప్రత్యర్థులను శత్రువులుగా భావిస్తే వారిపతనం ప్రారంభమయినట్లేనన్నారు.

# ఎపి సిఎం జగన్ పాలనలో దగాపడ్డ రైతు

## పవన్‌కల్యాణ్‌కు విశాఖ వెళ్లే హక్కు లేదా?

## ప్రభుత్వ అక్రమ కేసులకు భయపడేది లేదు

## పల్నాడు జిల్లా పర్యటనలో చంద్రబాబు

**నాదెండ్ల (పల్నాడుజిల్లా),అక్టోబరు19,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతిపక్షాలు, విమర్శించేవారిపై కేసులు పెట్టే శ్రద్ధరాష్ట్రంలో అన్ని విధాలా నష్టపోయిన రైతులను ఆదుకోవటంలో లేదని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు.

బుధవారం చిలకలూరిపేట నియోజకవర్గంలోని నాదెండ్ల మండలంలో ఇటీవలకురుస్తున్న భారీవర్షాలకు దెబ్బతిన్న పత్తిపంటను, మిరపపంటను పరిశీలిం చారు. ఈ సందర్భంగా తిమ్మాపురం జాతీయ రహదారివద్ద చంద్రబాబునాయుడికి మాజీమంత్రి ప్రత్తిపాటి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు క్రేన్ సహాయంతో భారీ గజమాలను వేసారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన పార్టీ మహిళలు చంద్రబాబుకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అక్కడనుంచి నాదెండ్ల గ్రామానికి వేలాదిమంది పార్టీనాయకులు, కార్య కర్తలు, అభిమానులతో భారీ ప్రదర్శనగా వెళ్లారు. నాదెండ్ల గ్రామంలో పాల్గొన్న రైతులు, మహిళలు, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి చంద్రబాబు ప్రసం గిస్తూ భారీ వర్షాలకు రైతులు వేసిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వాటిని ఇప్పుడే పరిశీలించి వచ్చానని, ఆ రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చే వరకు వారి తరుపున తెలుగు దేశం పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తుందని చంద్రబాబు తెలిపారు.

**జగన్‌పాలనలో దగాపడ్డ రైతు**

రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక రైతులు దగాపడ్డారని, వారికి కనీసం పండించిన పంటలకు గిట్టుబాటు ధరకూడా లభించడంలేదన్నారు. గతంలో కూడా నష్టపోయిన రైతులకు నష్టపరి హారం సరిగా చెల్లించలేదన్నారు. దీనిపై ఆనాడు అసెంబ్లీలో పోరాటంచేసి పోడియం వద్ద బైఠాయిస్తే ఆ రోజు సాయంత్రానికి బీమా ప్రీమియం చెల్లిస్తూ జిఒ జారీ చేశారని గుర్తుచేశారు. ఎన్నికల ముందు రైతుకు చెల్లిస్తున్న రైతు భరోసా క్రింద రూ15వేలు ఇస్తానని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చాక రూ6వేలు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ పోనూ రూ7వేలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో ఇప్పుడు అలాంటివి ఏమి ఇవ్వకపోగా కనీసం రైతు సోదరులకు పంట నష్టపరిహారంకూడా చెల్లించటంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. స్థానిక మంత్రి గాలిలో తిరుగుతున్నారని, నేలపై నడవటం లేదని, చిలకలూరిపేట అభివృద్ధిని గాలికి వదిలేసి జగన్‌మోహన్‌రెడ్డి భజనలో మునిగి తేలుతున్నారని విమర్శించారు.

**పవన్‌కల్యాణ్‌కు విశాఖ వెళ్లే హక్కు లేదా?**

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ విశాఖపట్టణం వెళ్లిన సందర్భంగా ఆయన్ని సమావేశం నిర్వహించుకో కుండా బలవంతంగా విజయవాడ పంపించార న్నారు. పవన్‌కళ్యాణ్‌కు విశాఖ వెళ్లే హక్కులేదా? అని ప్రశ్నించారు. ఆయన విశాఖలో జరిగే సమావేశంలో ప్రసంగిస్తే వైఎస్సార్సీ వారి భూ కబ్జాలన్ని బయటపెడతాడని భయపడిన ప్రభుత్వం ఆయన పెట్టే సమావేశం జరగకుండా చేశారని తెలిపారు.

అంతేకాక జనసేన కార్యకర్తలపై వైఎస్సార్సీ వారే దాడిచేసి తిరిగి వారిపైనే అన్యా యంగా కేసులు పెట్టారని చంద్రబాబు తెలిపారు. ఈ విధంగా ప్రతిపక్షాలన్నింటిని అణిచివేయాలని జగన్ ప్రభుత్వం చూస్తోందని, దీనిని తీవ్రంగా ఖండిస్తూ, పోరాటంచేయటం కోసమే మంగళవారం పవన్ కళ్యాణ్‌ను పరామర్శించి సంఘీబావం తెలిపినట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటానికి జనసేన తోపాటు మిగిలిన అన్ని పార్టీలతో కలసి సంయుక్తంగా పోరాటం చేసి ప్రజల పక్షాన నిలబడతామన్నారు. టిడిపి కార్యాలయంపై సంవత్సరం క్రితం వైఎస్సార్సీ గూండాలు దాడిచేసి కార్యాలయాన్ని ధ్వంసం చేస్తే దానిపై ఇంతవరకూ చర్యలు తీసుకోలేదన్నారు. ముఖ్యమంత్రి సొంత బాబాయి వివేకానందరెడ్డి హత్య జరిగితే అప్పుడు దానిని నారాసుర రక్తచరిత్ర అని తనకు సంబం దించిన పేపర్లలో అభూత కల్పనలు చేశారన్నారు. నేడు వివేకానందరెడ్డి కూతురు, జగన్‌సోదరి సునీతా రెడ్డి కోర్టులో తన తండ్రిని అధికార పార్టీకి చెందిన వారే హత్యచేశారని కేసు వేశారన్నారు. దీనిపై సిబిఐ విచారణ జరుగుతున్న సంగతి ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. ఆ కేసును కూడా ముందుకు వెళ్లనీయకుండా ప్రభుత్వం సంబంధిత అధికారులనుబెదిరిస్తున్నారని చంద్రబాబు అన్నారు. దీంతో సునీతారెడ్డి ఆకేసును పక్క రాష్ట్రానికి మార్చ వలసినదిగా సుప్రిం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా దానినిమార్చటానికి అనుమతి లభించిందని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

**ప్రభుత్వ అక్రమ కేసులకు భయపడేది లేదు**

ప్రభుత్వం పెడుతున్న అక్రమకేసులకు భయపడేదే లేదని చంద్రబాబు అన్నారు. నాడు తిరుపతిలో 21 క్లైమోరా మైన్స్ పేల్చితేనే తాను భయపడలేదని, ఇలాంటి కేసులకు తాను భయపడతానా? అని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వంపై న్యాయం కోసం పోరాటం చేస్తున్న సునీతారెడ్డిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. వైఎస్సార్సీ యంపి రఘురామకృష్ణరాజును కూడా కేసులు పెట్టి సిఐడి చేత జైలులో చంపించే ప్రయత్నం ప్రభుత్వం చేసిందన్నారు. దీనికోసం తాను రాష్ట్రపతికి ఫిర్యాదు చేయటంతో ఆయనను వదిలిపెట్టారన్నారు. రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థా నంలో నిలిపేవరకూ తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందన్నారు. మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తాము అధికారంలోకి వచ్చాక ఎవరైతే ఇప్పుడు అరాచకాలు సృష్టించి పార్టీ కార్యకర్తలను ఇబ్బందులు పెడు తున్నారో వారిని ఎవరిని వదలిపెట్టే ప్రసక్తేలేదని తెలిపారు.

# తగ్గిన సన్నాల సాగు

## సన్నాలకు ప్రోత్సాహం కరవు

## అధిక ధరల్లో వరి వంగడాలు

## విత్తనాలకు రాయితీ నిల్

## దొడ్డుకన్నా సన్నాలకు రెట్టింపు పెట్టుబడి

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఈ వానాకాలం సీజనులో తెలంగాణలో సన్న రకం వరి వంగడాల సాగు తగ్గింది. సన్నాల వరి సాగు పెంచాలని సర్కార్ చెబుతున్నప్పటికీ రైతులు మాత్రం వాటి సాగుకు తగ్గిస్తున్నారు. సన్న వరి వంగడాల సాగుకు వ్యవసాయ శాఖ ప్రోత్సానికి ఇవ్వకపోవడం, అమ్మకంలో ఇబ్బందులు తలెత్తడం, పెట్టుబడులు ఎక్కువగా పెట్టాల్సి రావడం, పంటలకు తెగుళ్లు ఎక్కువగా సోకడం వంటి వాటితో దీని పట్ల రైతులు అంతగా ఆసక్తి చూపడం లేదు. సన్నాలకు బదులుగా ఎక్కువ మంది రైతులు దొడ్డు రకాలనే సాగు చేస్తున్నారు. దేశ, విదేశాల్లో అత్యధికంగా సన్న రకం వరినే వినియోగిస్తుండడంతో వీటికి పెద్ద ఎత్తున డిమాండ్ ఉంది. అయితే తెలంగాణలో మాత్రం సన్న రకాల వరి వంగడాల సాగు రైతాంగానికి భారంగా తయారై క్రమంగా దీని నుండి తప్పుకుంటున్నారు. గత రెండు సీజన్లతో పోలిస్తే ఈసారి సన్న వరి వంగడాల సాగు భారీగా తగ్గినట్లు వ్యవసాయ శాఖ అధికారులే చెబుతున్నారు. ప్రధానంగా సన్న రకాలకు విత్తన రాయితీని రద్దు చేయడం, అధిక ధరలకు ప్రైవేటు సంస్థలు అమ్మడం, మద్దతు ధరలకు కొనుగోలు చేయకపోవడం, సన్న రకాలకు బోనస్ ఇస్తామని గతంలో హామీ ఇచ్చినా వాటిని అమలు చేయకపోవడం వంటి వాటితో రైతులు ప్రస్తుత వానాకాలం సీజనులో సన్న రకాల ఆసక్తి చూపడం లేదు. అంతేకాకుండా గత రెండేళ్ల క్రితం వానాకాలం సీజనులో సన్న రకం వరి ధాన్యాం కొనుగోలు చేయడంలో పౌరసరఫరాలు, మార్కెటింగ్ అధికారులు రైతాంగాన్ని ముప్పు తిప్పలు పెట్టడంతో వాటితో విసుగెత్తిన రైతులు తదుపరి వానాకాలం సీజనులో సన్నాలు సాగు చేసేందుకు ముందుకు రాలేదు. ఈ విధంగానే ప్రస్తుత వానాకాలం సీజనులో రైతులు దొడ్డు రకం వరినే సాగు చేశారు. కాగా తెలంగాణలో సన్న రకాల వరి సాగు పట్ల వ్యవసాయ శాఖ తీవ్ర నిర్లక్ష్యం చూపుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో వ్యవసాయ శాఖ రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు క్వింటాకు 1,000 రూపాయల మేర సబ్సిడీగా భరించగా, ప్రస్తుతం దాన్ని పూర్తిగా రద్దు చేసింది. దీంతో సన్న రకాల విత్తనాలను ప్రైవేటు సంస్థలు ఇష్టా రాజ్యాంగా ధరలను వసూలు చేస్తున్నాయి. వీటిని నియంత్రించాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. వరిలో సన్న రకాల సాగు తెరముందుకు రావడంతో కిలోకు 25 నుండి 30 రూపాయలకు లభించే విత్తనం ధరను 60 రూపాయలకు పైగా వరకూ పెంచేశారు. 25 కిలోల బస్తా ఒక రైతు కొనుగోలు చేయాలంటే కనీసం 1,500 రూపాయల వరకూ చెల్లించాల్సి వస్తోందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అవసరాన్ని బట్టి సన్న రకాల వరి వంగడాల ధరలను వసూలు చేస్తుండటంతో రైతులకు అది భారంగా తయారైంది. ఇక దొడ్డు రకం వరిని సాగు చేస్తే ఎకరానికి 20 వేల రూపాయలు వరకూ పెట్టుబడి అవుతుండగా, సన్నరకాలకు ఎకారానికి దాదాపు 40 వేల రూపాయల వరకూ ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. అలాగే దొడ్డు రకాలతో పోలిస్తే సన్నరకాలకు పంట కాలం ఎక్కువ. దొడ్డు రకాలు 3 నుండి 4 నెలల్లో కోతకు వస్తే, సన్న రకాలు 5 నెలలు గడిస్తే కాని చేతికి రావు. కాగా అధిక వర్షాలకు సన్న రకాలను చీడపీడలు ఎక్కువగా ఆశిస్తున్నాయి. వరి పొట్ట దశ నుంచే కంకి నల్లి లాంటి తెగుళ్లు, దోమపోటు వంటివి సోకడంతో కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి లాంటి జిల్లాల్లో ఒక్కో ఎకరానికి పురుగు మందులపైనే 10 వేల రూపాయల వరకూ అదనంగా ఖర్చు చేస్తున్నారు. ప్రస్తుత వానాకాలం సీజనులో అన్ని పంటల కంటే 154 శాతంతో వరి అగ్రస్థానంలో నిలిచింది. వరి సాధారణ విస్తీర్ణం 42.04 లక్షల ఎకరాలకు గాను 64.55 లక్షల ఎకరాల్లో నాట్లు పడ్డాయి. ఇది గత ఏడాదికి కంటే 2.41 లక్షల ఎకరాలు ఎక్కువ. ఇందులో దాదాపు 30 లక్షల ఎకరాల్లో సన్నాలు వేయగా మిగిలిన 34.55 లక్షల ఎకరాల్లో దొడ్డు రకాలను సాగు చేసినట్లు అంచనా. సన్న రకాలకు రాయితీలు, సబ్సిడీలు కల్పించి వాటిని సాగు చేస్తున్న రైతులకు ప్రోత్సహం కల్పించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అందరికీ నచ్చే పవర్‌ఫుల్ ఎంటర్‌టైనర్


## -'ప్రిన్స్' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో యూనిట్

ప్రముఖ హీరో శివకార్తకేయన్ హీరోగా అనుదీప్ కెవి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ప్రిన్స్'. తెలుగు, తమిళ, భాషల్లో ఏకకాలంలో తెరకెక్కిన చిత్రమిది.. ఈచిత్రంలో మారియా ర్యాబోషప్క హీరోయిన్‌గా నటిస్తోంది.. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో సునీల్‌నారంగ్, డి.సురేష్‌బాబు, పుస్కూర్ రామ్మోహన్‌రావు కలిసి శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి , సురేష్ ప్రొడక్షన్స్, శాంతి టాకీస్ బ్యానర్లపై నిర్మించారు. అక్టోబర్ 21న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. పాన్‌ఇండియా స్టార్ హీరో విజయ్ దేవరకొండ, స్టార్ డైరెక్టర్ హరీశ్‌శంకర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. శివకార్తికేయన్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని గొప్పగా నిర్మించి దీపావళికి విడుదల చేస్తున్నామని తెలిపారు.. ప్రేక్షకులకు మంచి వినోదం అందిస్తుందని అన్నారు.. నిర్మాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. దర్శకుడు తన స్టయిల్‌లో ప్రిన్స్ అందిరికీ నచ్చేలా తీర్చిదిద్దారని అన్నారు.. బ్రిటీష్ అమ్మాయితో ప్రేమలో పడటం ఈసినిమా లైన్ అన్నారు. దీన్ని అనుదీప్ హిలేరియస్‌గా ప్రజెంట్ చేశారని అన్నారు.. అక్టోబర్ 21న థియేటర్లలో నవ్వులు కురిపించబోతోందని పేర్కొన్నారు.. ప్రేక్షకులను ఈచిత్రం ఎంటర్‌టైన్ చేస్తుందన్నారు. మంచి టీంతో కలిసి పనిచేయటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, ఈ వేడుకలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రంలో ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు.. శివకార్తికేయన్ జర్నీ తనకు చాలా బాగా నచ్చిందన్నారు.. కార్యక్రమంలో ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి వీడియో సందేశం పంపారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు హరీష్‌శంకర్, అనుదీప్, మారియా ర్యాబోషప్క, తమన్, మనోజ్ పరమహంస, ప్రేమ్‌జీ, సత్యరాజ్, రామ జోగయ్యశాస్త్రి, జాన్వి తదితరులు మాట్లాడారు.




# బర్త్‌డేకు డబుల్ ట్రీట్!

పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్ తాజాగా మూడు సినిమాలు చేస్తున్నారు. వీటిలో ముందుగా మైథలాజికల్ మూవీ 'ఆదిపురుష్' వచ్చేఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. దర్శకుడు ప్రశాంత్ నీల్



తెరకెక్కిస్తున్న 'సలార్' మూవీ సెప్టెంబర్ 28న విడుదల కాబోతోంది. మరొక సైన్స్‌ఫిక్షన్ జానర్ మూవీ ప్రాజెక్ట్ కె 2024 ప్రథమార్థంలో విడుదల అవుతుంది.. కాగా ప్రస్తుతం మూడు చిత్రాల షూటింగ్‌లతో ఆయన బిజీగా ఉన్నారు.. ఈనెల 23న ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా ఆయన చేస్తున్న ప్రాజెక్టుల నుంచి సర్‌ప్రైజ్‌లు ఉంటాయని అభిమానులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

# కర్నూలు కొండారెడ్డి బురుజు వేదికగా టైటిల్ లాంచ్

'నటసింహ' నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ మలినేని గోపీ చంద్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'ఎన్‌బికె 107' టైటిల్ లాంచ్ ఈనెల 21న జరగనున్న సంగతి తెలిసిందే.. ఈ వేడుక వేదికగా కర్నూలు కొండారెడ్డి బురుజును ఎంపిక చేశారు.. బాలీవుడ్‌లో తొలి సారిగా కొండా రెడ్డి బురుజు వేదికగా జరుపు కుంటున్న చిత్రం కావటం విశేషం... అక్టోబర్ 21న రాత్రి 8.15 గంటలకు టైటిల్ లాంచ్ ముహూర్తంగా ఖరారు చేశారు.. కాగా ఈచిత్రం శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇంకా దునియా విజయ్, వరలక్ష్మి శరత్‌కుమార్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు. బాలకృష్ణ, గోపీచంద్ మలినేని చిత్రాలకు బ్లాక్‌బస్టర్ ఆల్బమ్స్‌ను అందించిన థమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. స్టార్ రైటర్ సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందిస్తున్నారు.






# 'సర్దార్..అన్ని రుచులున్న విందు భోజనం



హీరో కార్తి, అభిమన్యుడు చిత్రం ఫేం దర్శకుడు పిఎస్ మిత్రన్ కాంబినేషన్‌లో ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మించిన చిత్రం సర్దార్.. ఎస్.లక్ష్మణ్‌కుమార్ నిర్మించారు. స్పై యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందుతోంది. ఈచిత్రంలో రాశీఖన్నా, రజిషా విజయన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. దీపావళి కానుకగా అక్టోబర్ 21న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రాన్ని తెలుగులో కింగ్ నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు. ఈనేపథ్యంలో దర్శకుడు పిఎస్ మిత్రన్ మీడియాతో మాట్లాడారు. నా తొలి చిత్రం అభిమన్యుడు. డబ్బింగ్ చేస్తున్నపుడే సర్దార్ ఐడియా వచ్చింది.. నా రచయితల్లో ఒకరితో ఆలోచన పంచుకుని దాన్ని డెవలప్ చేశాం.. నిర్మాత లక్ష్మణ్‌గారికి ఈ కథ చెప్పాను.. ఆయన కార్తిగారిని కలవమన్నారు. కార్తిగారికి సర్దార్ ఐడియా బాగా నచ్చింది.. మరో ఆలోచన లేకుండా ఈసినిమా తప్పకుండా చేస్తున్నామని అన్నారు.వర్తమాన కాలంతోపాటు 1980లో నడిచే కథ ఇది.. ఇండియన్ ఇంటలి జెన్స్ ఒక స్పై ని తయారు చేయాలని ప్రయత్నిం చింది.. అయితే సైన్యంలో పని చేసే వ్యక్తిని గూడ చారిగా మార్చటం అంత సులువు కాదు. గూడచారికి నటించటం రావాలి.. మారువేషాలు వేయటం తెలి యాలి.. దీనికి బదులు ఒక రంగస్థల నటుడిని గూఢ చారిగా మార్చారు. ఇది యదార్థంగా జరిగింది.. ఈ సంఘటన సర్దార్ కథకు ఒక స్ఫూర్తి. అలాగని ఇది పూర్తిగా యదార్ధ కథ కాదు.. కొన్ని యదార్ధ సంఘటనల స్ఫూర్తితో చేసిన కథ ఇది.. ఇందులో కార్తి పాత్ర చాలా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది.. ఇందులో రెండు విభిన్న పాత్రల్లో తండ్రి కొడుకులుగా కన్పింస్తారు. ఒకరి పాత్రకు మరొకరి పాత్రకు పైవిధ్యంగా ఉంటుంది. గూఢచారి పాత్ర ఎలాంటి గుర్తింపును కోరుకోదు. తన ఉనికి గురించి బయట ప్రపంచానికి తెలియదు.. మరో పాత్ర ప్రతి చిన్న దానికి పబ్లిసిటీని కోరుకుంటుంది.. ఈ పాత్రలు రెండూ తెరపై చూడటానికి చాలా ఆసక్తికరంగా ఉంటాయి.. నేను ఇప్పటి వరకు పనిచేసిన నటుల్లో కార్తి ది బెస్ట్ . తన పాత్ర పట్ల చాలా అంకిత భావంతో పనిచేస్తారు. సినిమాకు ఉపయోగపడే చాలా ఆలోచనలను పంచుకుంటారు. ఆయన తాజా చిత్రం పిఎస్1 ఘన విజయం సాధించింది.. సర్దార్ ఈ విజయాన్ని కొనసాగిస్తుందని నమ్ముతున్నాను.. సర్దార్ చిత్రం అన్ని రుచులు గల ఫుల్ మీల్స్ లాంటి సినిమా.. లవ్, కామెడీ, యాక్షన్ బలమైన ఎమోషన్, సోషల్ కాన్సెప్ట్ ఉన్న సినిమా ఇది.. అన్నివర్గాల ప్రేక్షకులను అలరిస్తుంది.. రాశీఖన్నా, రజిషా విజయన్ పాత్రలు కథలో చాలా కీలకంగా ఉంటా యి. వారి పాత్రలను అద్భుతంగా చేశారు.. అలాగే ఈచిత్రంలో లైలా పాత్ర కూడ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. దీపావళికి వస్తున్న అన్ని సినిమాలు బ్లాక్‌బస్టర్స్ కావాలని కోరుకుంటున్నాను.. అన్నపూర్ణ స్టూడి యోస్ నా ఫేవరేట్ ప్రొడక్షన్ హౌస్.. నాగార్జునగారి అతిథ్యం అద్భుతంగా ఉంటుంది.. ఆయకు కార్తికి మంచి అనుబంధం ఉంది.. వారిద్దరూ కలిసి ఊపిరి లాంటి సినిమా చేశారు.. అన్నపూర్ణ స్టూడియోస్ సర్దార్‌ను తెలుగులో విడుదల చేయటం గొప్పగా, ఆనందంగా ఉంది.. కొత్తగా చేయబోతున్న ప్రాజెక్టుల విషయానికొస్తే. అఖిల్‌తో ఒక సినిమా చేసే ఆలోచన ఎప్పటి నుంచో ఉంది.. అయితే ప్రస్తుతం నా దృష్టి అంతా సర్దార్ విడుదలపైనే ఉంది.



లేటెస్ట్ ఫొటోషూట్ రాశీ సింగ్

# 'తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు'



హోంబలే ఫిలింస్ పతాకంపై విజయ్ కిరగందూర్ నిర్మించిన తాజా చిత్రం 'కాంతార'. రిషబ్ శెట్టి హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించారు. ఈచిత్రం కన్నడ వెర్షన్‌లో సెప్టెంబర్ 30న విడుదలై సంచలనం సృష్టించింది. తాజాగా తెలుగు, మలయాళ, హిందీ భాషల్లో ఈనెల 15న విడుదలైంది.. భారీ కలెక్షన్లు రాబడుతోంది.. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ గీతా ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తెలుగులోరిలీజ్ చేశారు. ఈసందర్భంగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది. అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ఆదరించిన తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు అని అన్నారు. త్వరలో రిషబ్‌శెట్టి మా బ్యానర్‌లో సినిమా చేయటానికి ఒప్పుకున్నందుకు చాలా ఆనందంగా ఉందనాన్రు. కార్యక్రమంలో చిత్ర హీరో, దర్శకుడు రిషబ్‌శెట్టి, రామారావు, ప్రమోద్‌శెట్టి, హీరోయిన్ సప్తమి గౌడ, లిరిక్ రైటర్ రాంబాబు గోశాల తదితరులు మాట్లాడారు.

# జపాన్ ఫుడ్‌తో చెర్రీ దంపతులు ఎంజాయ్



మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, ఆయన సతీమణి ప్రస్తుతం జపాన్ టూర్‌లో ఉన్న సంగతి విదితమే..ఇదిలా ఉండగా రామ్‌చరణ్, ఎన్టీఆర్ కలిసి నటించిన భారీ పాన్‌ఇండియా మూవీ ఆర్‌ఆర్‌ఆర్ విడుదలై ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే.. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా రూ.1150 కోట్ల కలెక్షన్లు రాబట్టుకుందని మేకర్స్ వెల్లడించారు కూడ.. కాగా ఈచిత్రంపై హాలీవుడ్‌కు చెందిన అనేకమంది సాంకేతిక నిపుణులు, నటులు పొగడ్తలతో ముంచెత్తారు. దర్శకుడు రాజమౌళి ప్రతిభకు గ్లోబల్‌గా భారీ రీచ్ వచ్చింది. కాగా అక్టోబర్ 21న ఆర్‌ఆర్‌ఆర్ మూవీ జపాన్‌లో విడుదల కానుంది.. ప్రమోషన్స్ నిమిత్తం రామ్‌చరణ్ ఆయన సతీమణి ఉపాసన, ఎన్టీఆర్, రాజమౌళి జపాన్‌కు చేరుకున్నారు. భార్య ఉపాసనతో రామ్‌చరణ్ అక్కడి స్థానిక స్నేహితులతో కలిసి హోటల్‌లో ఫుడ్ తింటూ హ్యాపీ గా ఎంజాయ్ చేశారు.

# అందరినీ మెప్పించేలా 'ఓరి దేవుడా'



విశ్వక్‌సేన్, మిథిలా పాల్కర్, ఆశాభట్ హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓరి దేవుడా'.. పివిపి బ్యానర్‌పై ఈచిత్రాన్ని ప్రసాద్ వి.పొట్లూరి నిర్మించారు. అశ్వమారి ముత్తు దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రముఖ హీరో వెంకటేష్ ఈచిత్రంలో దేవుడు పాత్రలో అలరించనున్నారు. ఈసినిమాను దీపావళికానుకగా ఈనెల 21న విడుదలచేస్తున్నారు.. ఈ నేపథ్యంలో నాయికలు మిథిలా పాల్కర్, ఆశాభట్ తాజాగా మీడియాతో మాట్లాడారు. ఈసినిమాలో పాత్రలు ఎలా ఉంటాయో తెలిపారు. మాటల్లో కంటే వెండితెరపై చూస్తూనే థ్రిల్లింగ్‌గా ఉంటుందన్నారు. ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే చక్కటి రొమాంటిక్ కామెడీ మూవీ అన్నారు. విశ్వక్‌సేన్ అద్భుతంగా నటించాడని, మంచి కోస్టార్ అని అన్నారు. ఆయనతో నటించటం చాలా కంఫర్టబుల్‌గా ఉందని తెలిపారు.. ఇక దేవుడు పాత్రలో వెంకటేష్‌గారు నటించారని, కథకు, ఆయనకున్న సంబంధం ఏంటనేది చాలా ఆసక్తికరంగా ఉంటుందన్నారు. చిన్ననాటి స్నేహితురాలే భార్యగా వస్తే ఓయువకుడి జీవితంలో ఏం జరిగింది అనే విషయాన్ని దర్శకుడు అశ్వత్ అత్యద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించారిన అన్నారు. అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పించేలా ఈచిత్రం ఉంటుందని అన్నారు.



# హైదరాబాద్ బిర్యానీ రుచి చూశా...

టాలీవుడ్ హీరో విష్ణు మంచు, సన్నీలి యోన్, పాయల్ రాజ్‌పుత్ హీరోహీరో యిన్లుగా నటిస్తున్న తాజా చిత్రం 'జిన్నా'.. డైనమిక్ డైరెక్టర్ ఈషాన్ సూర్య దర్శకత్వం వహిస్తున్నారు.. అవా ఎంటర్ టైన్‌మెంట్, 24 ఫిల్మ్‌ఫ్యాక్టరీ బ్యానర్లపై ఈచిత్రం కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..ప్రముఖ రచయిత కోన వెంకట్ కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం సమకూరుస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ , హిందీ భాషల్లో ఈచిత్రం ఈనెల 21న గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా స్టార్‌హీరోయిన్ సన్నీ లియోన్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే..

తెలుగులోపూర్తిస్థాయిలో నటిస్తున్న నా తొలిచిత్రమిది... లాక్‌డౌన్‌లో నాకీ కథ చెప్పారు.. మోహన్‌బాబుగారి ప్రొడక్షన్ హౌస్‌లో మంచు విష్ణుతో తొలిసారిగా నటిస్తున్న సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ ఇది.. ఇలాంటి కథలు అంటే నాకు చాలా ఇష్టం.. అందుకే ఈ కథ నచ్చి సినిమా చేస్తున్నాను.. ఇందులో రేణుక అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నాను.. డెఫ్ అండ్ డమ్ పాత్రలో చాలా ఛాలెంజింగ్‌గా అన్పిస్తుంది.. ఈసినిమాలో మంచి స్టార్ క్యాస్ట్‌తో పాటు చాలా డిఫరెంట్ క్యారెక్టర్లు ఉంటాయి.. మేం కొన్నిఫన్నీ , ఫ్రాంక్ వీడియోస్ చేశాం.. అవని సన్నీ రీల్స్, విష్ణు, ఆయన టీంతో నేను విడుదల చేసిన రీల్స్‌కు సోషల్‌మీడియాలో మంచి స్పందన వచ్చింది.. విష్ణు చాలా ఎనర్జిటిక్ పర్సన్. తనతో వర్క్‌చేయటం చాలా కంఫర్ట్‌గా ఉంది. పాయల్ రాజ్‌పుత్‌తో యాక్ట్ చేయటం చాలా సంతోషంగా ఉంది. హైదరాబాద్ బిర్యానీ రుచి చూశాను.. చాలా బాగుంది.. ఇక్కడి ప్రేక్షకులు చక్కటి అభిమానం చూపుతారు.. అలాగే నాకు హైదరాబాద్, కొచ్చి, చెన్నై ఇలా దక్షిణాది ఫిల్మ్ ఇండస్ట్రీతో చాలా క్లోజ్‌నెస్ ఉంది.. ఇక్కడ నాకు విష్ణు ఫ్యామిలీ చక్కటి హాస్పిటాలిటీ కల్పించింది.. దర్శకుడు సూర్య చక్కటి ట్రాన్స్‌లేట్ చేసుకుని తనకు ఏది కావాలో అది నా నుంచిచక్కటి నటనను రాబట్టుకున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ సినిమాలు చేసినా, ప్రతి టీం డిఫరెంట్ వేలో వర్క్‌చేస్తారు.. ప్రస్తుతం నా వద్ద నాలుగు ప్రాజెక్టులు సిద్ధంగా ఉన్నాయి.. అవన్నీకూడ ఒకదానికొకటి డిఫరెంట్‌గా ఉండే ప్రాజెక్టులు. చాలా క్యూరియాసిటీ ఉంది. అలాగే డి గ్లామర్ రోల్‌లో అనురాగ్ కశ్యప్‌తో హిందీలో ప్రస్తుతం ఒక సినిమా చేస్తున్నాను.. మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న 'జిన్నా' ప్రేక్షకులందరికీ కచ్చితంగా నచ్చుతుందని భావిస్తున్నాను.

vaartha.com

# ఓటిటి రిలీజ్ డేట్

బాలీవుడ్ స్టార్ జోడీ రణబీర్ కపూర్, ఆలియా భట్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం బ్రహ్మాస్త్ర.. ఆయాన్ ముఖర్జీ తెరకెక్కించారు.. భారీ విజువల్ వండర్‌గా ఈచిత్రం ఇండియన్



సినిమా నుంచి ఒక బెస్ట్ విజువల్స్ కలిగిన సినిమాగా పాన్‌ఇండియా స్థాయిలో రిలీజై భారీ వసూళ్లు రాబట్టిన విషయం తెలిసిందే. ఇపుడు ఓటిటిలో రాబోతోంది.. ఈచిత్రాన్ని ప్రముఖ ఓటిటి హాట్‌స్టార్ భారీఎత్తున కొను గోలు చేసిన సంగతి విదితమే.. ఈచిత్రం నవంబర్ 4నుంచి స్ట్రీమింగ్‌కు రాబోతున్నట్టు సమాచారం. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# స్కూల్లో మైదాబాల్ అనేవారు..



ఐశ్వర్యమీనన్.. సిద్ధార్థ్ అమలాపాల్ జోడీగా నటించిన 'లవ్ ఫెయిల్యూర్' చిత్రంలో నటిగా కెరీర్‌ను స్టార్ట్ చేసింది.. ఆ తర్వాత తమిళ మూవీ 'ఆపిల్ పెన్నె'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది.. ఆపై వీర, తమిళ పదం2 చిత్రాల్లో నటించిన మంచి గుర్తింపు పొం దింది. ప్రస్తుతం నిఖిల్‌తో కలిసి 'స్పై' చిత్రంలో నటిస్తోంది. ఈచిత్రంల యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రం స్పై మూవీ ఆమె నటిస్తున్న తొలి తెలుగు సినిమా కావటం విశేషం.. కాగా అయిదు భాషల్లో ఈచిత్రం రూపొందనుంటం మరో విశేషం. ఈచిత్రంతో తెలుగులో చాలా హోప్స్ పెట్టుకుందని తెలిసింది.. ఇదిలా ఉంటే అమ్మడు వెబ్‌సిరీస్‌ల్లో కూడ అరంగేట్రం చేసింది. అరుణ్ విజయ్ వాణీ భోజన్‌తో కలిసి తమిళ్ రాక్స్ అనే వెబ్ సిరీస్‌లో నటించి మంచి పేరు తెచ్చు కుంది. మరోవైపు సోషల్ మీడియాలో అమ్మడు కాస్త రచ్చచేస్తూనే ఉంటోంది.. తాజాగా సోషల్‌మీడియా వేదికగా బాక్సింగ్‌న గ్లౌవ్స్‌ను ధరించి వర్కవుట్లు చేస్తున్న ఫొటోలను అభిమానులతో పంచుకుంది.. అంతేకాదు వీటికి ఆసక్తికరమైన వ్యాఖ్యలుకూడ జతచేసింది. వ్యక్తిగత విషయాలను ప్రస్తావించింది.. చిన్నపుడు లావుగా ఉండటం వల్ల స్కూల్‌లో అందరూ మైదాబాల్ అని పిలిచేవారని అది తనను చాలా బాధించిందని పేర్కొంది. దీంతో ఫిట్నెస్‌పై ప్రత్యే శ్రద్ధపెట్టానని పేర్కొంది. ప్రస్తుతం తాజా ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# అంతరించి పోతున్న కళకు ప్రాణం పోయడానికి..

శిల్పులు అనగానే మగవాళ్లే గుర్తొస్తారు కదా! కోల్‌కతా కుమర్‌తలికి వెళ్లండి.. మాలా పేరూ ప్రముఖంగా చెబుతారు. దశాబ్దాల క్రితమే శిల్పిగా గుర్తింపు పొందిన ఆమె సేవలు దేశీ మ్యూజియాలు దాటి విదేశాలకూ విస్తరించాయి. అంతేనా.. అంతరించి పోతున్న కళకు ప్రాణం పోయడానికి పాఠశాలనీ ప్రారంభించింది. అరుదైన రంగంలోకి అడుగు పెట్టి, ఈ స్థాయికి ఆమె ఎలా చేరుకుంది? మాలా పల్ నాన్నకి విగ్రహ తయారీ దుకాణం ఉండేది. ఆయన్ని చూసి ఆమె దీనిపై ఆసక్తి పెంచుకుంది. కానీ వాళ్లనాన్న ఆ కర్మాగారంలోకి తనను అడుగూ పెట్టనిచ్చేవాడు కాదు. 'అమ్మా ఇల్లు భర్త, పిల్లలను చూసుకోవాలి. ఇలాంటి పనులు వాళ్లకి తగవు' అనేది ఆయన అభిప్రాయం. మాలాకేమో చేయాలన్న ఆసక్తి. ఆయన చూడకుండా మట్టితో బొమ్మలు చేసేది. అది చూసిన తన అన్న నేర్పించడం మొదలుపెట్టాడు. వీళ్లది కోల్‌కతా. అనారోగ్య కారణాలతో వీళ్ల నాన్న చనిపోయాడు. అప్పటికి ఆమెకు 13ఏళ్లే! కుటుంబంతోపాటు విగ్రహ తయారీ బాధ్యతా వాళ్లన్నయ్య మీద పడింది. తనకు సాయంగా ఉంటుందని మాలాకీ పూర్తిస్థాయిలో నేర్పించడం మొదలు పెట్టాడు. ఒసారి అతను ఏదో పనిమీద బయటికి వెళ్లి వాతావరణం బాగాలేక తిరిగి రాలేక పోయాడు. ఒక విగ్రహం చేసివ్వాలి.. ఆ బాధ్యత మాలా తీసుకొని పూర్తిచేసివ్వడమే కాదు. ప్రశంసలూ అందుకుంది.. పోటీల్లో పాల్గొని జిల్లా. రాష్ట్ర స్థాయి బహుమతులతోపాటు ఢిల్లీలోని క్రాఫ్ట్స్ మ్యూజియంతో పనిచేసే అవకాశాలన్నీ దక్కించుకుంది. అలా 'శిల్పి'గా గుర్తింపు దక్కింది దీంతోపాటే ఆర్డర్లు పెరిగాయి. అయితే పెళయ్యాక అత్తింటివాళ్లు ఇవన్నీ వదిలేసి ఇంటి బాధ్యతలు చూసుకోమని ఒత్తిడి చేసేవాళ్లు. కానీ భర్త ఆమెకు అండగా నిలిచారు. ఈమె విగ్రహాలు యూరప్, ఆస్ట్రేలియా, కెనడా తదితర దేశాలకూ ఎగుమతి అవుతున్నాయి. ఏళ్ల గడిచేకొద్దీ దీనిపై ఆసక్తి చూపుతున్నవారి సంఖ్య తగ్గడం మాల గమనించింది. కొన్నేళ్లకు ఈ కళే అంతరించి పోతుందన్న భయం వేసిందామెకు. దీంతో 'పాఠశాల'ను ప్రారంభించింది. 'నా విద్యార్థుల్లో ఏడేళ్ల వయసు వాళ్లూ ఉన్నారు. కళలపై ఆసక్తి ఉన్నవారే కాదు. జాగ్రఫీ, వ్యవసాయ విద్యార్థులూ దీనిపై ఆసక్తి చూపుతున్నారు. నా ఉద్దేశం మాత్రం ఈ సంప్రదాయ కళ అంతరించి పోకూడదనే! విగ్రహాలే కాదు. ఆభరణాలు, కొన్ని కళాకృతులనూ నేర్పిస్తున్నా. వీటికి విదేశాల్లో గిరాకీ. వాటి ద్వారా ఉపాధిని పొందుతారు' అనే 52 ఏళ్ల మాలా ఆరేళ్లుగా శిక్షణిస్తోంది. బ్యాచ్‌కి 34 మంది విద్యార్థులను తసుకుంటోంది. వీళ్లలో కొందరు విగ్రహ తయారీని వృత్తిగా తీసుకున్నా తన కల నెరవేరినట్టే అని చెబుతోంది. ❑

### చెలి చిట్కా

మీ డ్రెసింగ్ టేబుల్ సొరుగులో చిన్న



అయస్కాంతం పడేయండి. పిన్నీసుల కోసం వెతుక్కోవాల్సిన అవసరం ఉండదు. ❑

# పండగ రోజుల్లో ప్రత్యేకంగా..

నూతన వస్త్రాలు, ఆభరణాలతోపాటు మేకప్ వేస్తే చాలు.. పండగ కళ వచ్చేసింది అనుకోకూడదు. శిరోజాలు కూడా పట్టులా మెరవాలి. అనుకున్న రీతిలో తీర్చిదిద్దడానికి వీలుగా ఉండాలి. దీనికోసం ఈ పండగల రోజుల్లో శిరోజాల ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన పోషకాలపై నిపుణుల సూచనలివి.



శిరోజాలు రాలడం, చుండ్రు, దురద వంటి సమస్యలు జుట్టును పేలవంగా కనిపించేలా చేస్తాయి. కుదుళ్ల అనారోగ్యానికి ఒమేగా-3 ఫాటీ యాసిడ్స్ తక్కువగా అందమే దీనికి కారణం. మాడు పొడారి, శిరోజాలకు రక్తప్రసరణ జరగదు. దీంతో జుట్టు కళావిహీనంగా మారుతుంది. మాడుపై చర్మకణాల ఉత్పత్తి, హార్మోన్ల సమన్వయం, ఆహారం ద్వారా పలురకాల విటమిన్లు రక్తంద్వారా శిరోజాలకు అందడంలో జింక్ దోహదపడుతుంది. జుట్టు ఎదుగుదలకు తోడ్పడే జింక్ లోపం శిరోజాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది.

అలాగే సి విటమిన్ ఉంటేనే శరీరం ఇనుమును తీసుకోగలుగుతుంది. నారింజ, నిమ్మ, బత్తాయి వంటి పండ్లను ఎక్కువగా తీసుకుంటూ శిరోజాలకు కావాల్సిన ఇనుమును అందేలా చూడాలి. కొల్లాజిన్ ఉత్పత్తికి సి విటమిన్ తోడ్పడటమే కాదు కావాల్సి పోషకాలను అందేలా చేసి జుట్టు పెరగడానికి సాయపడుతుంది. చిలకడదుంప, నారింజ వర్ణంలో ఉండే క్యారెట్, గుమ్మడికాయ, వీటిలోని యాంటీ ఆక్సిడెంట్స్ ఆహారంలోని జుట్టుకు కావాల్సిన ఏ విటమిన్ అందేలా చేస్తాయి. మాడుపై గ్రంధులకు అవసరమయ్యే సీబం ఉత్పత్తిలోనూ తోడ్పడి పొడారే సమస్య లేకుండా కాపాడతాయి.

శిరోజా ఆరోగ్యంలో ప్రధానపాత్రవహించే ప్రొటీన్లు మంచి కొవ్వు, విటమిన్లు వంటివి ఆల్మండ్ బటర్‌లో పుష్కలంగా ఉంటాయి. బాదంలోని విటమిన్ ఈ వల్ల నిగనిగలాడే ఒత్తైన జుట్టు సొంతమవుతుంది. టేబుల్‌స్పూన్ ఆల్మండ్ బటర్‌లో ఉండే 3.87 మిల్లీగ్రాముల ఈ విటమిన్ శిరోజాలను పరిరక్షిస్తుంది. ప్రతిరోజూ ఆహారంలో బటర్ ఉండేలా చూసుకోవాలి. ఎండుఫలాలు, బాదం, అక్రోట్, జీడిపప్పువంటివాటిలో ఇనుము, సల్ఫర్, జింక్ బయోటిన్‌సహా విటమిన్ ఈ ఉంటుంది. ఇవన్నీ మాడుపై రక్తప్రసరణను మెరుగుపరిచి జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటన్నింటితోపాటు పెరుగుద్వారా ప్రొటీన్లు, విటమిన్ బి5 అందుతుంది. మాడుపై రక్తప్రసరణను మెరుగుపరిచి, జుట్టు పెరగడానికి దోహదపడేలా చేస్తాయివి. జుట్టు ఎదుగుదలకు తోడ్పడే జింక్ లోపం శిరోజాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ❑

# డ్రై ఫ్రైట్ హల్వా



**కావలసినవి :** ఖర్జూర (విత్తనాలు లేనివి)- ఒక కప్పు, డ్రై అంజీర్- ఒక కప్పు, పిస్తా- పావు కప్పు, జీడిపప్పు-పావు కప్పు, బాదం-పావు కప్పు, వాల్‌నట్స్- పావు కప్పు, పాలు- ఒక టేబుల్‌స్పూన్, నెయ్యి-రెండు టేబుల్‌స్పూన్లు

**తయారీ విధానం :** ముందుగా ఖర్జూర, అంజీర్, పిస్తా, జీడిపప్పు, బాదం, వాల్‌నట్స్ పలుకులను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. తరువాత వాటిన్నింటినీ తీసుకుని మిక్సీలో వేసి ఒక టేబుల్‌స్పూన్ పాలు, ఒక టేబుల్‌స్పూన్ నెయ్యి వేసి మెత్తటి పేస్టులా పట్టుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి మిగిలిన నెయ్యి వేసి మిక్సీలో పట్టుకున్న పేస్టును వేసి వేయించాలి. నాలుగైదు నిమిషాలు వేయించిన తరువాత స్టవ్‌పై నుంచి దింపుకొని సర్వ్ చేసుకోవాలి. ❑

# దీపాల్నీ అలంకరించేద్దాం !

దీపావళి పండుగ వస్తోంది. లక్ష్మీదేవి పూజాలు చేస్తారు. దేవుడి గదీలో అందంగా అలకంరించడం మామూలే! ఈసారి దీపపు కుందుల విషయంలోనూ సృజనాత్మకతకు పనిచెప్పేయండి. కొబ్బరి, మామిడి, తమపాకులు, ఊలు ముగ్గులతో ఇలా అలంకరించి చూడండి. పూజాప్రదేశం మరింత ఆకర్షణీయంగా కనిపిస్తుంది.


















# చిట్టి మనసుల్లో కలతలొద్దంటే..

ఒకే కుటుంబంలో ఇద్దరు పిల్లలు ఉంటే ఒకరి బొమ్మలు మరొరితో పంచుకోకపోవడం, ఇద్దరూ ఎదుటివారిపై అసూయతో నిత్యం గొడవపడటం, నువ్వెందుకు వచ్చావ్.. అనే స్థాయికి చేరింది వారి ప్రవర్తన. దీన్ని మొగ్గలోనే తుంచాలంటున్నారు నిపుణులు. వారిమధ్య బాల్యం నుంచే ప్రేమానుబంధాల్ని పెంచాలంటున్నారు.

మొదటి బిడ్డను తల్లిదండ్రులు అపురూపంగా చూసుకుంటూ అడిగిందల్లా అందించి ప్రేమను పంచుతారు. అమ్మానాన్న ప్రేమ మొత్తం తనదే అనే భావనలో వారు పెరుగుతారు. అకస్మాత్తుగా తనకు, తల్లిదండ్రులకు మధ్య వచ్చిన మరొకరిని ప్రేమించలేరు. అలాకాకుండా రెండోసారి గర్భందాల్చినప్పుడు మొదటి సంతానాన్ని తల్లి మానసికంగా ముందుగానే సిద్ధం చేయాలి. త్వరలో తమ్ముడు లేదా చెల్లి పుడతారనీ, ప్రేమగా చూసుకోవాలనీ చెప్పాలి. తమ కుటుంబంలోకి రాబోతున్న పాపాయిని అందరం ప్రేమించాలనే అవగాహన కలిగించాలి. అయితే అప్పుడే పుట్టిన పాపాయిని తల్లి అపురూపంగా చూసుకోవడం, తనదనుకున్న



ఆ ఒడిలో మరొకరుండటం మొదటి బిడ్డ తేలికగా తీసుకోవడం కష్టం. తన మనసునిండా అసూయ, కోపం, బాధ నిండుతాయి. ఒంటరితనానికి గురవుతారు. ఆ సమయంలోనే జాగ్రత్తగా ఆ పసి మనసుని సమన్వయం చేయాలి. బుజ్జాయిని జాగ్రత్తగా చూసుకోవాలనే అవగాహన కలిగించాలి. పంచుకోవడం.. తల్లిదండ్రులు ఇద్దరినీ సమానంగా చూడాలి. అలాకాకుండా చిన్నవాళ్లను దగ్గరకు తీసుకొని పెద్దపిల్లలపై కోపాన్ని ప్రదర్శించకూడదు. ఇలా చేస్తే వారి మనసులో ఎదుటివారిపై ద్వేషం పెరిగే ప్రమాదం ఉంది. తమ బొమ్మలు, వస్తువులు, కథల పుస్తకాలను వారితో పంచుకోవడానికి ఇష్టపడరు. రెండో సంతానం పుట్టడం వల్లే తనకు చెందాల్సినవన్నీ అవతల వారికీ చేరుతున్నాయనే ఆలోచన పెద్దవాళ్లలో మొదలవుతుంది. తల్లిదండ్రులు ఇద్దరినీ దగ్గరకు తీసుకోవడం, సమానంగా బొమ్మలు కొనివ్వడం, ప్రేమగా కథలు చెప్పడం, ఒకరితో మరొకరిని పోల్చకుండా మాట్లాడటం వంటివన్నీ తోబుట్టువుల మధ్య ప్రేమను చిగురించేలా చేస్తాయి. ❑

# మీ భర్త మనసు గెలవండి!

### వ్యధ

నా భర్త ఆకారణంగా నాపై కోపం పెంచుకన్నారు. నన్ను మా పుట్టింటికి వెళ్ళగొట్టారు. విడాకులు కావాలంటూ కోర్టులో కేసువేశారు. అతని మొండితనానికి తల్లితండ్రులు తోడయ్యారు. సంసారం సవ్వంగా చేయమనడమే వారి తప్పయినట్లు ఆరోపణలు చేస్తున్నారు. వారు చేస్తున్న తప్పులను ఎత్తి చూపింనందుకు నన్ను గయ్యాళి అంటూ నిందలుమోపారు. ఏడాది బిడ్డతో సహ పుట్టింటిలో వనవాసం చేస్తున్నాను. అయితే అదృష్టవశాత్తూ నాలుగు నెలల క్రితం మంచి ఉద్యోగం వచ్చింది. నెలకు 50 వేల జీతవస్తోంది. అమ్మా, నాన్నలకు భారం కాకుండా జీవితం గడుపుతున్నాను అయితే భర్త వదిలేసిన మహిళగా సమాజం చులకనగా చూస్తున్నాది. బంధువులు స్నేహితులు ఎక్కువ మంది నాదే తప్పు అన్నట్టు మాట్లాడుతున్నారు. నన్ను ఎవరు ఎన్ని అన్నా పట్టించుకోను అయితే నా కూతురు తండ్రిలేని బిడ్డగా ఉండటాన్ని తట్టుకోలేకపోతున్నాను. ప్రేమను పంచిన భార్య, ప్రేమకు ప్రతిరూపమైన బిడ్డను పట్టించుకోని నా భర్తను ఏమనాలో తెలియడంలేదు. నాకు ఒక బిడ్డ పుట్టక పోయిఉంటే విడాకులు ఇచ్చేదాన్ని అయితే బిడ్డకోసం భర్త, అత్తమామలను ప్రాధేయపడవలసి వస్తున్నది. నేను ఎం.టెక్ చదివాను. మా తల్లిదండ్రులు చిన్న కొట్టుపెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. చాల కష్టపడి నన్ను తమ్ముడిని బాగా చదివించారు. తమ్ముడు బి.టెక్ పాసై ఉద్యోగం చేస్తున్నాడు. నా వయస్సు 28 ఏళ్ళు రెండేళ్లక్రితం పెళ్ళయింది. మా వారిది కూడా మధ్యతరగతి కుటుంబమే. అతను కూడా ఎంటెక్ చదివి చెన్నైలో ఉద్యోగం చేస్తున్నారు. అన్ని విధాలా సరిపోయిన సంబంధం కావడంతో పెళ్లి చేసుకున్నాము. అయితే అతనిలో కొన్ని లోపాలు ఉన్నాయి. ఎప్పుడు డబ్బు సంపాదన తప్ప సరదాలు, సంతోషాలకు విలువ ఇవ్వరు. భర్త ఉన్నారన్న మాటే కాని, సినిమాలు, షికార్లు వెళ్లడం కుదరదు. పెళ్లయిన కొత్తలో దీనిపైనే మా ఇద్దరి మధ్య వాదనలు జరిగేవి. అందుకు ఆయన వనసు బాధపడేది. ఒకటి రెండు రోజులు మాట్లాడటం మానేసేవారు. ఆయన దృష్టిలో భార్య అంటే శారీరక సుఖం అందించే ఒక వ్యక్తి మాత్రమే. మాటల్లో అప్పుడప్పుడు అదే మాట అనేవారు. మా మాటలు విన్న సమయంలో మా అత్త కలుగజేసుకుని నన్నే మందలించేది. మొగుడు అంటే పెళ్ళా చుట్టూ తిరిగే మరబొమ్మకాదని చెప్పేది. మొగున్ని కొంగుకుకట్టుకుని తిరుగడం వీలుకాదని, మొగుడు చెప్పినట్టు మాత్రమే పెళ్ళాం నడుచుకోవాలని నన్ను హెచ్చరించేది. యేడాది క్రితం ఇలాగే మాటలు పెరుగడంతో, అమ్మ మాట విని నా భర్త నన్ను బలవంతంగా పుట్టింటిలో దిగబెట్టి వెళ్లిపోయారు. ఈ విషయం ఎవరికైనా చెపితే ఇంత చిన్న విషయానికే అలా చేస్తారా అంటూ ఆశ్చర్యపోతారు. మేము మధ్యవర్తుల ద్వారా కలవాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోవడంతో కాపురానికి తీసుకెళ్లమని నోటీసు పంపాను. దానికి తీవ్రంగా స్పందించిన నా భర్త విడాకులు నోటీసు పంపి ఆపై కోర్టులో కేసువేశారు. నేను చంటిబిడ్డను తీసుకెళ్ళి కోర్టుకు తిరగలేకపోతున్నాను. ఉద్యోగం చేస్తునందున సెలవులు దొరకడం కష్టంగా ఉంది. తిరగకపోతే విడాకులు మంజూరవుతుందేమో నన్న భయం వెంటాడుతున్నది. ఈ సమస్యల వల్ల ఒత్తిడి పెరిగింది. నిద్ర ఆకలి మందగించావి. ఏడాదిలో 10 కిలోల బరువుతగ్గాను. ఈ మధ్య ఆత్మహత్యా భావాలు వస్తున్నాయి. అయితే ఆడబిడ్డ దిక్కులేనిది అవుతుందన్న భయంతో ఆత్మహత్య చేసుకోలేదు. ఈ నేపధ్యంలో నా భర్తకు దగ్గరయ్యే మార్గం చెప్పండి.

**- నిర్మల, ఒంగోలు.**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

అమ్మా, మీ సమస్య అర్థమయ్యింది. ఒక్కోసారి చిన్న సమస్యలే పెద్ద నష్టం కలిగిస్తుంటాయి. మీరు ఇచ్చిన సమాచారం విశ్లేషిస్తే అనవసర వాదనలే మీకు సమస్యగా పరిణమించా యని భావించవలసి వస్తున్నది. భర్తతో సరదాగా గడపాలని, సినిమాలు షికార్లు వెళ్లాలని ప్రతి భార్య కోరుకుంటుంది. అలాగే మీరు కోరుకోవడం ఎంతమాత్రం తప్పుకాదు. అయితే ఎదుటి వ్యక్తికి ఆకట్టుకోవడం లేదా ఒప్పించడంలో భావ





వ్యక్తీకరణ ప్రముఖపాత్ర పోషిస్తుంది. దంపతులు మాట్లాడుకునే సమయంలో వాదనలు, ప్రతివాదనలు తలెత్తకుండా జాగ్రత్త పడాలి. మాటామాటా పెరగకుండా చూడాలి. అనునయంతో చెప్పడం, వివరించడం, చర్చించడం చేయాలి. ఎట్టి పరిస్థితులలోను తప్పులు వెదకడం నిందించడం చేయకూడదు. అలాగే ఒకరి పట్ల ఒకరు సహానుభూతితో వ్యవహరించాలి. అంటే ఒకరి స్థానంలో ఒకరు ఉన్నట్టు భావించి అర్థం చేసుకోవాలి. ఆ స్థితిలో నేను ఉంటే ఎలా ఉండేదని ఆలోచించడం అన్నమాట. కాగా భార్యా భర్తలు మాటల్లో గెలవడం మాని మనసు గెలవడానికి ప్రయత్నించాలి. చాల మంది దంపతులు మాటలతో ప్రారంభించి వాదనలా వినిపించి, కోపం, ఆవేశం తెచ్చుకుంటుంటారు. అందుకే ఇంటిని కోర్టులాగా మార్చకూడదని అనుభవజ్ఞులు అంటుంటారు. మీరు అనుభవంలేక మీ భావాలను కొంత కటువుగా వ్యక్తీకరించి ఉంటారు. ఇక నుంచి వాదనలు, ఆరోపణలు గూర్చికాకుండా పరిష్కారమార్గాలు ఆలోచించండి. కోర్టులో ఉన్న మీడియేషన్ కేంద్రంలో కౌన్సెలింగ్ తీసుకోండి. మీ భర్త కోరినంత మాత్రాన సహేతుకమైన కారణాలు లేకుండా కోర్టు విడాకులు మంజూరు చేయదు. కాగా మీరు బాగా ఒత్తిడికి గురవుతున్నందున సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ తీసుకోండి. ❑

# పండగే పండగ .

### ఆధ్యాత్మికం

**సాయిబాబాను దర్శించటమే అదృష్టం.** అటువంటి సాయిబాబా ఎవరింటికైనా వెళ్ళటం జరిగితే వారి ఆనందం పట్టలేనిది. సాయిబాబా మీ ఇంటికి వస్తాను అని వ్రాయిస్తాడు బి.వి.దేవ్‌కు దేవ్ ఎంతో పొంగిపోయాడు. తీరాచూస్తే ఆయన నిజరూపంలో రాలేదు. అలాగే ఉంటాయి. సాయి పలకులు. మరోసారి సాయిబాబా ఇలాగే హేమాడ్ పంత్‌కు స్వప్నంలో చెప్పాడు. 'మీ ఇంటికి భోజనానికి వస్తా'నని. సాయి తత్వాన్ని తెలిసిన హేమాడ్ పంత్ అర్థం చేసుకున్నాడు. సాయినాథుడు నిజ రూపంలో రాదని, ఏదో రూపంలో వస్తాడని. అలాగే సాయినాథుడు 'ఫొటో' రూపంలో వచ్చాడు. ఆనాటి సాయి రాకకు గుర్తింపుగా నేటికిని హేమాడ్ పంత్ గృహంలో పండుగ జరుపుతారు.కాకా సాహెబ్ దీక్షిత్ ముంబాయిలో ఉంటాడు. ఇంకా బాలక్‌రాం, ముక్తారాంలు షిరిడీలోనే ఉంటున్నారు. సదాశివ దూంఢీరాజ్ హార్దాలో ఉండే బాబా భక్తుడు. కాకా సాహెబ్ దీక్షిత్ హార్దాలో ఉండే సదాశివకు బాలక్‌రాం, ముక్తారాంలు ఫిబ్రవరి 8న ఆ ఉత్తరం చేరింది. ఆ రోజు సోమవారమే కాకుండా దాసనవమి కూడా. ఆ సాయంకాలం సదాశివ రైల్వే స్టేషన్‌కు వెళ్లాడు. రైలు బాలక్‌రాం, ముక్తారాంలు సాయి చిత్రపటాన్ని పెట్టుకుని కూర్చోవటం చూసాడు. వెంటనే పెట్టెలోకి వెళ్లి భక్తి, శ్రద్ధలతో బాబా చరణాలపై శిరస్సు నుంచి నమస్కరించాడు. సాయి నిజరూపంలో వచ్చినా చేసేది అంతే గదా! ఆ తరువాత ఆతనే బాలక్‌రాం,







ముక్తారాంలకు నమస్కరించాడు. ఆ సియా చిత్రాన్ని తీసుకుని ప్లాట్‌ఫాం పైకి రాగానే ఆ చిత్రాన్ని చూడటానికి చాలా రద్దీ అయింది. తరువాత ఆ ఫొటోను సదాశివ గృహానికి టాంగాలో తెచ్చారు. ఆ రోజు దాసనవమి. అందువలని ఆ రోజు విశేషంగా సాయి రాకతో పండుగ వాతావరణం ఆ ఇంట్లో అనటం కంటే ఆ గ్రామంలో ఏర్పడింది. ఒక పెద్ద ఆసనంపై శాలువాను పరచి దానిపై సాయినాథుని ఆశీసుడిని చేశారు. సాయిబాబా చరణ పాదుకలకు అభిషేకం చేశారు. సాయి పూజ, ఆరతులు, మంత్ర పుష్కములతో జయజయ నినాదములతో ఆ ఊరు ఊరంతా మరుమోగింది. అందరూ బాబా ప్రసాదాలను స్వీకరించి సంతుష్టులయ్యారు. సాయి తన ఆశీస్సులను ఫొటో రూపంలోంచే అందరికి అందాంచారు.

**- యం.పి.సాయినాథ్**




# పాక్ X భారత్ మ్యాచ్‌కు వరుణగండం

## ఇప్పటికే కివీస్ వర్సెస్ భారత్ మ్యాచ్‌రద్దు

**బ్రిస్బేన్:** వర్షం కారణంగా భారత్‌న్యూజిలాండ్ వార్మప్‌మ్యాచ్ రద్దయింది. గబ్బా భారీ వర్షం కారణంగా మ్యాచ్‌ను రద్దుచేసినట్లు ప్రకటించారు. ఇరుజట్లు ఇప్పటికే ఒక్కోవార్మప్‌మ్యాచ్ ఆడాయి. ఆస్ట్రేలియాతోజరిగిన వార్మప్‌మ్యాచ్‌లోభారత్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లోమొదట బ్యాటింగ్‌చేసిన భారత్ ఏడు వికెట్లుకోల్పోయి 186 పరుగులుచేసింది. అంతకుముందు ఇదే మైదానంలో పాకిస్థాన్ ఆఫ్ఘన్ జట్లమధ్య ప్రాక్టీస్‌మ్యాచ్‌కూడా రద్దయింది. ఆఫ్ఘన్ ఇన్నింగ్స్ పూర్తికాగా పాక్ లక్ష్యఛేదనచేస్తున్న క్రమంలో వర్షం ఆటంకం కలిగించింది. ఇప్పటికీ వర్షం తగ్గకపోవడంతో టీమిండియా కివీస్‌వార్మప్‌మ్యాచ్‌ను రద్దుచేస్తున్నటుఅంపైర్లు ప్రకటించారు. ఇక మెల్‌బోర్న్ వేదికగాజరిగే ఈ మ్యాచ్‌కు వరుణగండం ఉంది. ఆరోజు భారీగా వర్షం పడే సూచనలున్నాయని ఆస్ట్రేలియా వాతావరణశాఖ వెల్లడించింది. 23వ తేదీన 80శాతం వర్షంకురిసే అవకాశం ఉందని, ఇదే జరిగితే మ్యాచ్‌రద్దయినపక్షంలో అభిమానులకు తీవ్రనిరాశ తప్పదు. 23వ తేదీనాటి మ్యాచ్‌కోసం టికెట్లు భారీ ఎత్తున అమ్ముడుపోయాయి. అదనపు టికెట్లను కూడా విక్రయించారు. ఈతరునంలో వరుణుడు ఆగ్రహిస్తే మ్యాచ్‌మొత్తం రద్దయ్యే ప్రమాదం లేకపోలేదు.

# రోవ్‌మెన్‌షాట్‌కు స్టేడియం బయటపడిన బంతి!

**హోబర్ట్:** వెస్టిండీస్ పవర్ హిట్టర్ రోవ్‌మెన్‌పావెల్ కొట్టిన బంతి స్టేడియం వెలుపలికి వెళ్లిపడింది. టి20 వరల్డ్‌కప్ 2022లోభాగంగా జింబాబ్వేతో జరిగినమ్యాచ్‌లో రోవ్‌మెన్ పావెల్ 21 బంతుల్లో 28 పరుగులుచేసాడు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన టీమ్ ఏడు వికెట్లనష్టానికి 153 పరుగులుచేసింది. తర్వాత లక్ష్యఛేదనలో జింబాబ్వే టీమ్ 18.2 ఓవర్లలో 122 పరుగులకే ఆలౌట్ అయింది. మ్యాచ్ చివరిలో ఆఖరి ఓవర్‌వేసిన జింబాబ్వే బౌలర్ ముజరబాని మూడో బంతిని రోవ్‌మెన్‌పావెల్ శరీరాన్ని టార్గెట్‌గాచేసుకుని షార్ట్‌బాల్‌గా సంధించాడు. కానీ గంటకు 137 కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చిన బంతిని రోవ్‌మెన్‌పావెల్ చిన్నపాటి పాదాలకదలికతో బలంగా ఫుల్‌చేసాడు. సాట్ ఆతడు ఆశించినట్లుకనెక్ట్ అవడంతో బంతి 104 మీటర్ల దూరం వెళ్లి స్టేడియం బయటపడింది. పావెల్ షాట్ ఆడిన తీరుకు బౌలర్‌ముజరబాని నాలుక కరుచుకున్నాడు. అనవసరంగా బాల్ అలా వేసానా అనే హావభావాలు చూపించాడు. అలాగే నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో ఉన్న అకేల హోసెన్ ఆషాట్‌ని నమ్మలేనట్లు అలాచూస్తూ నోరెళ్లబెట్టేశాడు. కానీ ఆ తర్వాత బంతికే పావెల్ మరో సిక్స్ కొట్టబోయి ఔట్ అయ్యాడు.




# టి20 ప్రపంచకప్‌లో శ్రీలంకకు వరుస షాక్‌లు

**గీలార్డ్:** టి20 ప్రపంచకప్‌కి నేరుగా అర్హత సాధించలేకపోయిన శ్రీలంక టీమ్ క్వాలిఫయింగ్‌రౌండ్ మ్యాచ్‌లు ఆడటంద్వారా సూపర్12 దశకు చేరుకునే ప్రయత్నాలుచేస్తుంది. కీలకమ్యాచ్‌ముంగిట జట్టుకు వరుసగా రెండుషాక్‌లు తగిలాయి. ఇప్పటికే గ్రూప్‌ఎలో నమీబియాచేతిలో 55 పరుగుల తేడాతో ఓడిన శ్రీలంక టీమ్‌యుఎఇపై 79 పరుగుల తేడాతో గెలిచి రేసులోకి వచ్చింది. కానీ సూపర్12కి అర్హత సాధించాలంటే నెదర్లాండ్స్‌తోజరిగే మ్యాచ్‌లో తప్పక గెలవాలి. కానీ కీలకమైన నెదర్లాండ్స్‌తోమ్యాచ్‌కు శ్రీలంక టీమ్‌కి గాయాలతో దుష్మంత్‌చమీరా, దనుష్క గుణతిలక దూరం అయ్యారు. గాయాల తీవ్రత కారణంగా ఇద్దరూ టి20 ప్రపంచకప్‌కు దూరమైనట్లు శ్రీలంకక్రికెట్‌బోర్డు ప్రకటించింది. యుఎఇ 15పరుగులిచ్చిన పేసర్ చమీరా మూడు కీలక వికెట్లు తీసాడు. అయితే ఆతను గాయం కారణంగా తన స్పెల్‌ని కూడా ఫినిష్‌చేయలేకపోయాడు.

దాంతో గాయపడిన చమీరాస్థానంలో కసున్‌రజితని జట్టులోకి శ్రీలంక తీసుకుంది. ఎడమచేతి వాటం బ్యాటర్ గుణతిలక గాయంతో యుఎఇతో మ్యాచ్‌లో ఆడలేకపోయాడు. ఆతని తొడ కండరాలకు గాయం కాగా గాయంతీవ్రత దృష్ట్యా ఆతడిని జట్టునుంచి తప్పించారు. దాంతోగుణతిలక స్థానంలో టీమ్‌లోని అసేన్‌బాంద్రావచ్చాడు. ఇటీవల ముగిసినఆసియాకప్ 2022లో శ్రీలంక విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే.




# ఓటమినుంచి విజయంవైపు ఐర్లాండ్

## స్కాట్లాండ్‌పై ఆరువికెట్ల తేడాతో గెలుపు

**హోబర్ట్:** ఆసీస్‌గడ్డపై జరుగుతున్న టి20 ప్రపంచకప్‌లో ఓటమినుంచి విజయంవైపు ఎలా వెళ్లాలో ఐర్లాండ్‌క్రికెటర్లుచూపించారు. టి20 ప్రపంచకప్‌లో సూపర్12కు అర్హత సాధించాలంటే తప్పక గెలిచే మ్యాచ్‌లో ఐర్లాండ్ అద్భుతమే చేసింది. స్కాట్లాండ్‌తోజరిగినమ్యాచ్‌లో ఐర్లాండ్ ఆరువికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లనష్టానికి 176 పరుగులుచేసింది. ఓపెనర్ మైకేల్‌జోన్స్ 86 అర్థశతకం సాధించగా బెరింగ్టన్ 37, క్రాస్ 28 పర్వాలేదనిపించారు. అనంతరం లక్ష్యఛేదనలో కేవలం నాలుగు వికెట్లుమాత్రమే కోల్పోయి 19 ఓవర్లలోనే 180 పరుగులుచేసి విజయం సాధించింది. దీనితో ఐర్లాండ్ సూపర్12 ఆశలను సజీవంగా ఉంచుకుంది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్‌కు శుభారంభం దక్కలేదు. 29 పరుగులకే ఓపెనర్లు వెనక్కిపోయారు. పది ఓవర్లకు కేవలం 65 పరుగులే కొట్టి నాలుగు వికెట్లు నష్టపోయింది. ఈక్రమంలో ఐర్లాండ్ అభిమానులు ఓటమి ఖాయమని భావించారు. చఅయితే కర్టిస్ క్యాంఫెర్ 72 అద్భుత అర్థసెంచరీతోపాటు జార్జ్ డాక్‌రెల్ 39 పరుగులతో ఐర్లాండ్‌ను విజయం వరించేలాచేసింది. ఇద్దరూకలిసి ఐదో వికెట్‌కు అజేయంగా 119 పరుగులు జోడించారు. చివరి 38 బంతుల్లో 95 పరుగులుచేసేక్రమంలో ఐర్లాండ్ బ్యాటర్లు దూకుడుగా బ్యాటింగ్‌చేసారు. దీనితో లక్ష్యాన్ని మరో ఓవర్ మిగిలి ఉండగానే ఛేదించారు. స్కాట్లాండ్ బౌలర్లలో మార్క్‌వాట్, బ్రాడ్‌వీల్, షరీఫ్, లీస్క్ తలో వికెట్‌తీసారు.

# ఎట్టకేలకు బోణీకొట్టిన వెస్టిండీస్

## జింబాబ్వేపై 31 పరుగుల తేడాతో గెలుపు



**హోబర్ట్:** ఆసీస్‌గడ్డపై జరుగుతున్న టి20 ప్రపంచకప్‌లో వెస్టిండీస్‌టీమ్ ఎట్టకేలకుబోణీచేసింది. రెండుసార్లు టి20 ప్రపంచకప్ గెలిచిన వెస్టిండీస్‌టీమ్ ఈ ఏడాది నరుగా వరల్డ్‌కప్‌కు అర్హత సాధించలేకపోయింది. దాంతో క్వాలిఫయింగ్‌రౌండ్‌ద్వారా ఆ జట్టు సూపర్12కి అర్హత సాధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో స్కాట్లాండ్‌తోసోమవారం జరిగినమ్యాచ్‌లో వెస్టిండీస్ అనూహ్యరీతిలో 42పరుగులతేడాతో ఓడిపోయింది. దాంతో ఈరోజు జింబాబ్వేతో జరిగిన చావోరేవో మ్యాచ్‌లో గొప్పగా పోరాడిన వెస్టిండీస్ టీమ్ 31 పరుగులతేడాతోగెలిచి టోర్నీలో ఆశల్ని సజీవంగా ఉంచుకుంది. ఈరోజు మ్యాచ్‌లో ఓడితే వెస్టిండీస్ ఇంటికి పోవాల్సి వచ్చేది. హోబర్ట్ వేదికగా జరిగినమ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన వెస్టిండీస్‌టీమ్ ఏడు వికెట్లు నష్టానికి 153 పరుగులేచేయగలిగింది. ఆ టీమ్‌లో చార్లెస్ 45 పరుగులుచేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రోవ్‌మెన్‌పావెల్ 28 పరుగులుచేసాడు. అకేల హోసెన్ 23 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. చివరిలో తన బ్యాట్‌ను ఝుళిపించాడు. జింబాబ్వే బౌలర్లలో రజా మూడు వికెట్లుతీసాడు. ఇక 154 పరుగుల లక్ష్యంతో జింబాబ్వే ఆరంభంనుంచే తడబడింది. ఓపెనర్ వాస్లీ 27, లూక్ లాంగ్వే 29మాత్రమే చెప్పుకోదగ్గ స్కోరుచేసారు. కానీ టీమ్‌లోని బ్యాటర్లుక్రీజులోకి వచ్చినప్పటినుంచి భారీ షాట్లు ఆడటంపై దృష్టిసారించడంతో వెస్టిండీస్ బౌలర్లుకూడా కాస్త కంగారుపడ్డారు. కానీ ఫాస్ట్ బౌలర్ అల్జారీ జోసెఫ్ వేసిన నాలుగు ఓవర్లలో 16 పరుగులే ఇచ్చి నాలుగు వికెట్లుతీసాడు. దీనితో జింబాబ్వే టీమ్ 18.2 ఓవర్లలో 122 పరుగులకే ఆలౌట్ అయింది. వెస్టిండీస్ తన చివరి మ్యాచ్‌ని ఐర్లాండ్‌తో ఆడుతుంది.

# ఫిట్‌నెస్‌సాధనలో స్టార్ ఆల్‌రౌండర్




**న్యూఢిల్లీ:** ఆసియా కప్‌సందర్భంగా గాయపడి టి20 ప్రపంచకప్ ఛాన్స్ చేజార్చుకున్న టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా సర్జరీ అనంతరం పూర్తిగా కోలుకున్నట్లు కనిపిస్తున్నాడు. జడ్డూ తన ట్విట్టర్‌పోస్టుచూస్తే అర్థం అవుతోంది. జిమ్‌లో అటూ ఇటూ పరుగెడుతున్న దృశ్యాలకు సంబంధించిన విడియోను ట్విట్టర్‌లో షేర్‌చేసాడు. ఈ విడియోలో ఆతడు పూర్తిగా కోలుకున్నట్లు కనిపిస్తున్నప్పటికీ ఫిట్‌నెస్ సాధించగలడా అవదా అనేది తెలియాల్సి ఉంది.

జడేజా ఫిట్‌నెస్‌సాధించినా ఇప్పట్లో టీమిండియాతో కలవడం సాధ్యంకాదు. టి20 ప్రపంచకప్‌కోసం టీమిండియా ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. గాయంకారణంగా జడేజా జట్టుకు దూరం కావడంతో ఆతనిస్థానంలో అక్షర్‌పటేల్ జట్టులతోకి వచ్చాడు. స్పిన్‌బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా అక్షర్‌ప్రస్తుతం రాణిస్తున్నాడు. ఆసియా కప్‌తర్వాత స్వదేశంలోజరిగిన సిరీస్‌ల్లో అక్షర్ ఆల్‌రౌండర్‌ప్రదర్శనతోపర్వాలేదనిపించాడు. ఇదిలా ఉంటే టి20 ప్రపంచకప్ ఆడేందుకు ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న టీమిండియా అక్టోబరు 23న దాయాది పాకిస్థాన్‌తో తమ తొలిమ్యాచ్‌ఆడనున్నది.

# వాణిజ్యం

# డిఫెన్స్ రంగంలోనూ అదానీ గ్రూప్ పెట్టుబడులు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఇన్నాళ్లు దేశంలోని అనేక వ్యాపారాల్లో అగ్రగామిగా దూసుకుపోతున్న గౌతమ్ అదానీ, డిఫెన్స్ రంగంలోనూ పట్టు సాధించేందుకు ప్రయత్నాలను అదానీ గ్రూప్ చేస్తోంది. అలా ఈ రంగంలో మరో కంపెనీని హస్తగతం చేసుకునేందుకు డీల్ కుదుర్చుకుంటోంది. గత కొంత కాలంగా రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం విదేశాల నుంచి దిగుమతులను కూడా చాలా వరకు తగ్గించింది. రక్షణ సామాగ్రిని దేశీయ కంపెనీల నుంచే సమీకరించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో 2017లో రక్షణ రంగంలోకి వచ్చిన అదానీ గ్రూప్, అవకాశాలను అందిపుచ్చుకోవడం కోసం పావులు కదుపుతోంది. రక్షణ కంపెనీల పోర్ట్‌ఫోలియోను రూపొందిస్తోంది. అలా గడచిన ఐదేళ్ల కాలంలో ఆల్ఫా డిజైన్స్ కంపెనీని సొంతం చేసుకుంది. తాజాగా ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ అండ్ ఆపరేషన్స్ సర్వీసెస్ ప్రొవైడర్ ఎయిర్ వర్క్స కంపెనీని రూ.400 కోట్లు వెచ్చించి సొంతం చేసుకుంటోంది. దీని ద్వారా అదానీ గ్రూప్ ఎంఆర్‌ఒ సర్వీసెస్‌లోకి ప్రవేశిస్తోంది. ఈ ప్రవేశం ఎయిర్‌బస్, బోయింగ్, సాఫ్రాన్ ఎస్ఎ వంటి గ్లోబల్ కంపెనీలతో సంబంధాలను పెంచుకోవడంలో సహాయపడుతుందని అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్



అన్నారు. ఎయిర్ వర్క్స కంపెనీ 70యేళ్ల నుంచి ఈ వ్యాపారంలో ఉంది. రాను న్న ఐదు సంవత్సరాల్లో ఎంఆర్‌ఒ వ్యాపారం 5 బిలియన్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు రాజవంశీ తెలిపారు. అదానీ డిఫెన్స్ కేవలం లైన్ అండ్ బేస్ మెయింటె నెన్స్‌పై దృష్టిపెట్టడమే కాకుండా కాంపోనెంట్, ఇంజిన్ ఎంఆర్‌ఒలోకి విస్తరించాలని చూస్తోంది. నాలుగో వ్యూహాత్మక ఫోకస్ ఏరియాలో భాగంగా అదానీ డిఫెన్స్ ఉత్తరప్రదేశ్ డిఫెన్స్ కారిడార్‌లో పెట్టుబడులు పెడుతోంది. కంపెనీ కాన్పూర్‌లోని 500 ఎకరాల్లోఅతిపెద్ద రక్షణసామగ్రి సముదాయాన్ని ఏర్పాటు చేయనుంది. అదానీ గ్రూప్ రాబోయే ఐదేళ్లలో తన రక్షణ పోర్ట్‌ఫోలియో కోసం 10 వేలమంది ఉద్యోగులను నియమించుకోనుంది.

# బ్రాడ్ బ్యాండ్ స్పీడ్‌లో తగ్గిన భారత్ స్థానం

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** మొబైల్ నెట్‌వర్క్ స్పీడ్‌లోనే కాదు, ఫిక్స్‌డ్ బ్రాడ్ బ్యాండ్ వేగంలోనూ భారత్ ర్యాంకు పడిపోయింది. ఆగస్టు నెలతో పోలిస్తే సెప్టెంబర్‌లో డౌన్‌లోడ్ వేగం కాస్తంత పెరిగినా కానీ, ర్యాంకు తగ్గింది. సెప్టెంబర్ నెలకు సంబంధించి 'ఊక్లా స్పీడ్ టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్' గణాంకాలు విడుదలయ్యాయి. భారత్ స్థానం 118 నుంచి 117కు తగ్గింది. ఆగస్టులో మొబైల్ బ్రాడ్ బ్యాండ్ లోడ్ స్పీడ్ 13.52 ఎంబిపిఎస్‌గా ఉంటే, సెప్టెంబర్‌లో ఇది 13.87



ఎంబిపిఎస్‌కు పెరిగింది. ఫిక్స్‌డ్ బ్రాడ్ బ్యాండ్ స్పీడ్‌లోనూ భారత్ 79వ ర్యాంకు నుంచి 78వ ర్యాంకుకు పరిమితమైంది. ఆగస్టులో బ్రాడ్ బ్యాండ్ డౌన్ లోడ్ వేగం 48.29 ఎంబిపిఎస్ ఉంటే, సెప్టెంబర్‌లో 48.59 ఎంబిపిఎస్‌కు పెరిగింది. రిలయన్స్ జియో 5జి నెట్‌వర్క్ ఢిల్లీలో 600 ఎంబిపిఎస్ డౌన్ లోడ్ వేగాన్ని చూపించింది. ఎయిర్ టెల్ నెట్‌వర్క్‌లో 200 ఎంబిపిఎస్ డౌన్ లోడ్ వేగం నమోదైంది. 158.63 ఎంబిపిఎస్ మొబైల్ నెట్ వర్క్ డౌన్ లోడ్ వేగంతో ఊక్లా స్పీడ్ టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్‌లో, చైనాలోని షాంఘై పట్టణం అగ్రస్థానంలో ఉంది. ఫిక్స్‌డ్ బ్యాండ్‌లో 236.86 ఎంబిపిఎస్ వేగంతో బీజింగ్ మొదటిస్థానంలో నిలిచింది. అంతర్జాతీయంగా చూస్తే సగటు మొబైల్ డౌన్ లోడ్ వేగం 33.17 ఎంబిపిఎస్, అప్ లోడ్ వేగం 9.03 ఎంబిపిఎస్‌గా ఉన్నాయి. ఫిక్స్‌డ్ బ్రాడ్ బ్యాండ్ డౌన్ లోడ్ 71.41 ఎంబిపిఎస్, అప్ లోడ్ వేగం 30.65 ఎంబిపిఎస్‌గా ఉన్నాయి.

# పండుగ వేళ టెక్కీలకు గుడ్‌న్యూస్

**ముంబై, అక్టోబరు 19:** పండుగ వేళ ఐటి దిగ్గజ కంపెనీలు తమ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ అందించాయి. అయితే ఇప్పటివరకు దేశీయ కంపెనీలైన టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్ మాత్రమే తమ ఉద్యోగులకు జీతాల పెంపు విషయంలో ప్రకటనలు చేశాయి. అయితే తాజాగా ఇప్పుడు కాగ్నిజెంట్ కూడా ప్రకటించింది. ఈ సారి యావరేజ్‌గా 10శాతం వరకు జీతాలను పెంచాలని కంపెనీ యోచిస్తున్నట్లు అంతర్గతంగా విషయంపై అవగాహన ఉన్నవారు వెల్లడించారు. పెంపు ఎంత ఉంటుందనే విషయాలు మెయిల్ ద్వారా తెలియచేస్తామని కంపెనీ ఇప్పటికే ఉద్యోగులకు సమాచారం ఇచ్చింది. మార్జిన్లు తీవ్రంగా దెబ్బతిన్న వేళ, దిగ్గజ ఐటి కంపెనీలు కొత్త మార్కెట్లలోకి ఎంటర్ అవ్వాలని చూస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా, ఐరోపా దేశాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉన్నందున కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే దేశీయ సాఫ్ట్‌వేర్ దిగ్గజం ఇన్ఫోసిస్ భారతదేశంలో జరుగుతున్న డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టులపై పనిచేస్తోందని సిఇఒ సలీల్ పరేఖ్ చెప్పారు. ఇతర దేశీయ కంపెనీలు కూడా మరిన్ని దేశాలకు పనిచేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇదే సమయంలో టెక్ మహీంద్రా ఒక గుడ్ న్యూస్ చెప్పింది. రానున్న ఐదు సంవత్సరాల్లో మూడువేల మంది ఉద్యోగులను నియమించుకోనున్నట్లు వెల్లడించింది.



గుజరాత్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఐటి పాలసీలో భాగంగా ఈ నియామకాలు ఉంటాయని వెల్లడించింది.


# నిరాశపరచిన నెట్‌వర్క్ 18 మీడియా ఫలితాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** రెండో త్రైమాసికంలో ఎంటర్‌టైన్‌మెంట్ రంగ కంపెనీ నెట్‌వర్క్ 18 మీడియా అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లాభాలను వీడి నష్టాల్లోకి ప్రవేశించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్ రెండవ త్రైమాసికంలో దాదాపు రూ.29 కోట్ల నికర నష్టం ప్రకటించింది. గతేడాది ఇదే కాలంలో రూ.199 కోట్ల నికర లాభం ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం 12శాతం బలపడి రూ.1,549 కోట్లకు చేరింది. గత రెండవ త్రైమాసికంలో రూ.1,387 కోట్ల టర్నోవర్ నమోదైంది. అయితే వ్యయాలు కూడా 34 శాతం పెరిగి 1,592 కోట్ల రూపాయలకు చేరింది.




# ఇన్వెస్టర్లకు సోనాటా సాఫ్ట్‌వేర్ మధ్యంతర డివిడెండ్

**ముంబై, అక్టోబరు 19:** అనేక కంపెనీలు తమకు వచ్చిన లాభాల్లో కొంత భాగాన్ని తమ పెట్టుబడిదారులకు డివిడెండ్ రూపంలో ఇస్తున్నాయి. తాజాగా సోనాటా సాఫ్ట్‌వేర్ తన ఇన్వెస్టర్లకు డివిడెండ్ ఇస్తున్నట్లు ప్రకటించింది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఈ టెక్ కంపెనీ 700శాతం మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. అంటే ఒక్కో షేరుకు రూ.7 డివిడెండ్ అందిస్తోంది. రెండవ త్రైమాసికంలో కంపెనీ రూ.112.71 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ఇది గడచిన యేడాదితో పోలిస్తే 23.63శాతం అధికం. డివిడెండ్ పొందటానికి రికార్డు తేదీగా నవంబర్ 1, 2022ని కంపెనీ బోర్డు నిర్ణయించింది. అంటే ఆ తేదీ నాటికి కంపెనీ షేర్లను హోల్డ్ చేస్తున్న ఇన్వెస్టర్లకు కంపెనీ నవంబర్ 14 లేదా ఆ తర్వాత డబ్బును చెల్లిస్తుంది.




చాలా తక్కువ కంపెనీలు మాత్రమే క్రమం తప్పకుండా డివిడెండ్ చెల్లిస్తుంటాయి. సోనాటా సాఫ్ట్‌వేర్ కంపెనీ 2000 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు 46 సార్లు డివిడెండ్ ప్రకటించింది.

# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, అక్టోబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. దీంతో వరుసగా నాలుగు రోజులు లాభాల్లో ముగిసినట్లయింది. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలకు మధ్యాహ్నం కొంత అమ్మకాలు ఒత్తిడి తగిలింది. అయినప్పటికీ, లాభాలను మాత్రం పోగొట్టుకోలేదు. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు సూచీలకు మద్దతుగా నిలిచాయి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు దిగిరావడం కూడా సెంటిమెంటును పెంచింది. అయితే రూపాయి విలువ మరోసారి క్షీణించింది. ఉదయం సెన్సెక్స్



59,196.96 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 146.59 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 25.30 పాయింట్లు పెరిగి 17,512.25 పాయింట్ల వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, కోటక్ మహీంద్రా బ్యాంకు, టైటాన్ కంపెనీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, బజాజ్‌ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, మారుతి సుజుకి, హిందుస్థాన్ యూనిలీవర్, టిసిఎస్, ఎల్‌అండ్‌టి, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# ఉద్యోగుల వేతనాలు పెంచిన స్పైస్‌జెట్




**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** దేశీయ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ తన పైలట్ల జీతాలను పెంచుతున్నట్లు ప్రకటించింది. దీపావళి కానుకగా స్పైస్‌జెట్ కెప్టెన్‌లకు 80 గంటల విమాన ప్రయాణానికి నెలవారీ జీతం రూ.7లక్షలకు పెంచుతున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇది కరోనాకు ముందు జీతంతో పోలిస్తే ఎక్కువే. పెంచిన వేతనం నవంబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని స్పైస్‌జెట్ వెల్లడించింది. నెలవారీ ప్రాతిపదికన పైలట్‌ల వేతనాలను సవరిస్తూ వస్తున్నామని, ఇంతకు ముందు అక్టోబర్‌లో పైలట్లతో పాటు ఫస్ట్ ఆఫీసర్ల జీతం 22 శాతం పెంచినట్లు పేర్కొంది. కేంద్రం ప్రభుత్వం అందించే ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ (ఇసిఎల్‌జిఎస్) పథకం కింద స్పైస్‌జెట్ మొదటి విడత రుణ చెల్లింపును అందుకున్నట్లు అక్టోబర్‌లో జీతం పెంచింది. నివేదికల ప్రకారం, సంస్థ ఇసిఎల్‌జిఎస్ కింద అదనంగా రూ.వెయ్యి కోట్లు అందుకునేందుకు సిద్ధంగా ఉంది. ఇక అంతకుముందు ఆగస్టుతో పోలిస్తే సెప్టెంబరులో ట్రైనర్లకు 10శాతం, కెప్టెన్, ఫస్ట్ ఆఫీసర్లకు 8శాతం వరకు జీతాలను పెంచింది. నవంబర్ నుంచి పెంచబోయే జీతాలకు సంబంధించి ట్రైనర్లు, సీనియర్ ఫస్ట్ ఆఫీసర్‌లకు కూడా తగిన విధంగా వేతనాల పెంపు ఉంటుందని విమానయాన సంస్థ తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.